అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :231 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 25 - ఫిబ్రవరి - 2026

## పులివెందులలో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన జగన్



భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యల స్వీకరణ

నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొననున్న మాజీ సీఎం

ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

అమరావతి : వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజకవర్గమైన పులివెందులలో రెండు రోజుల పర్యటన ప్రారంభించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలు తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. ఇందులో భాగంగా ఆయన ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారు. (మంగళవారం) పులివెందుల చేరుకున్న జగన్‌కు పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన భాకరాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించి మిగతా..2లో

## ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్



'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో దేశవ్యాప్త సైబర్ ముఠా అరెస్ట్

16 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు.. 104 మంది అరెస్ట్

నిందితులకు సహకరించిన బంధన్ బ్యాంక్ అధికారి కూడా అరెస్ట్

దేశవ్యాప్తంగా 1,055 కేసుల్లో ₹127 కోట్ల మోసాలు చేసినట్లు గుర్తింపు

₹36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు స్వాధీనం

హైదరాబాద్ : హైదరాబాద్ పోలీసులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. 'ఆపరేషన్ ఆక్టోపస్' పేరుతో చేపట్టిన భారీ ఆపరేషన్‌లో, దేశంలోని 16 రాష్ట్రాల్లో విస్తరించిన అతిపెద్ద సైబర్ నేరాల ముఠా గుట్టురట్టు చేశారు. పెట్టుబడులు, ట్రేడింగ్, 'డిజిటల్ అరెస్ట్' వంటి మోసాలతో అమాయక ప్రజల నుంచి కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్న మిగతా..2లో

### మేం తట్టి లేపితేనే రివ్యూలా?'..
## రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు



- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది.వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

### దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి

డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి

మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు

డీజీపీ శివధర్ రెడ్డితో లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు



హైదరాబాద్: : తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. లొంగిపోయిన నలుగురు మావోయిస్టులకు డీజీపీ రివార్డు చెక్కులను అందించారు. జగిత్యాల జైత్రయాత్రతో దేవ్ జీ : దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి, మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు. సెంట్రల్ మిలిటరీ కమిషన్ : మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మిగతా..2లో

### జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వాస్తవాలన్నీ ప్రజల
## ముందుంచుతాం

హైదరాబాద్ పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ మొక్కులు చెల్లించుకున్నారు.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయాన్ని సందర్శించారాయన.



హైదరాబాద్: భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతోనే కరీంనగర్‌లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. పాతబస్తీలోని భాగ్యలక్ష్మీ ఆలయం వద్ద మొక్కులు తీర్చుకునేందుకే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి ఆలయానికి వచ్చినట్లు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భాగ్యలక్ష్మీ ఆలయం ఎంతో పవర్‌ఫుల్ అని, భవిష్యత్తులో బీజేపీ అధికారంలోకి వస్తే పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో ఈ ఆలయాన్నీ గోల్డెన్ టెంపుల్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పాతబస్తీ హిందువులకు భాగ్యలక్ష్మీ అమ్మవారు రక్షణగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ప్రజా సంగ్రామ యాత్రను భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆశీస్సులతో ప్రారంభించామని, కేసీఆర్ ప్రభుత్వ అడ్డంకులను ఎదుర్కొని 1640 కిలోమీటర్ల పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామని బండి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లో హిందూ సమాజానికి మిగతా..2లో

### కేరళ పేరును 'కేరళం'గా మారుస్తూ
## కేంద్ర కేబినెట్ నిర్ణయం



కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు కేరళ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

ఢిల్లీ : కేరళ రాష్ట్రం పేరును 'కేరళమ్ 'గా మార్చాలన్న ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి మండలి మంగళవారం ఆమోదం తెలిపింది. నూతన పీఎంఓ కాంప్లెక్స్ 'సేవా తీర్థ్ 'లో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. 'కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన తరువాత, భారత రాష్ట్రపతి 'కేరళ పేరు మార్పు బిల్లు, 2026'ను కేరళ రాష్ట్ర శాసనసభకు పంపిస్తారు.

### లైంగిక వేధింపుల కేసులో కోర్టు సంచలన తీర్పు
## జ్యోతిష్యుడికి 200 ఏళ్ల జైలు శిక్ష

- తమిళనాడులో పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు సంచలన తీర్పు
- బాలికలపై లైగింక వేధింపులకు పాల్పడ్డ జ్యోతిష్యుడికి 200ఏళ్ల జైలు శిక్ష



ఢిలి : లైంగిక వేధింపుల కేసులో ఓ జ్యోతిష్యుడికి పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టు 200 ఏళ్ల జైలు శిక్ష విధించింది. అలాగే, బాధితులకు రూ.2లక్షల పరిహారం చెల్లించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే, 2021 నవంబర్ లో శివగంగ జిల్లా మానగిరి ప్రాంతానికి చెందిన రామకృష్ణన్ (52) అనే జ్యోతిష్యుడిని ఒక మహిళ ఆశ్రయించింది. తన కూమార్తెలకు చదువులో పురోగతి లేదంటూ రామకృష్ణన్ ను సంప్రదించింది. ఈ క్రమంలో తన వెంట ఇద్దరు కుమార్తెలను తీసుకుని రామకృష్ణన్‌ను వద్దకు వెళ్లింది. ఈ సమస్యకు ఏదైనా పరిష్కారం చూపాలంటూ జ్యోతిష్కుడిని తల్లి కోరింది. ఈ నేపథ్యంలో ఇద్దరు బాలికలకు తన ఇంటికి తీసుకురావాలని సూచించాడు జ్యోతిష్కుడు. ఇది నమ్మిన సదరు మహిళ తన ఇద్దరు కుమార్తెలను పూజారి ఇంటికి తీసుకెళ్లింది.

### బాలికలను గదిలోకి తీసుకెళ్లి!

ఆ సమయంలో తల్లిని వేరే గదిలో ఉండమని చెప్పిన జ్యోతిష్కుడు, ఇద్దరు బాలికలను మిగతా..2లో

### రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా
## అమెరికాతో ట్రేడ్ డీల్

- యుద్ధ నిర్ణయం రాజకీయమే కానీ సైనికులది కాదని వ్యాఖ్య
- ఇండో, యూఎస్ ట్రేడ్ ఒప్పందం రైతులకు వ్యతిరేకమని ఆరోపణ
- పార్లమెంట్‌ను పక్కన పెట్టి ట్రంప్‌తో మోదీ డీల్ చేశారంటూ విమర్శ
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదని ఆవేదన



ఢిల్లీ : యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.

### ప్రధాని స్పందించలేదు: రాహుల్

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన మిగతా..2లో

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు



- తిరుమల లడ్డూ నెయ్యి కల్తీకి గత టీటీడీ పాలకమండలే పూర్తి బాధ్యత వహించాలన్న పవన్
- నెయ్యిలో పాలు లేవని, రసాయనాలతో తయారు చేశారని సిట్ నివేదిక తేల్చిందని వెల్లడి
- తమకు నచ్చిన సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చేందుకు టెండర్ నిబంధనలు మార్చారని ఆరోపణ
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు అందరూ ఏకతాటిపై ఖండించాలని పిలుపు

అమరావతి : తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు.

### ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు
# రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్
- గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ
- ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం
- రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం
- సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత



హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని, తెలంగాణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండేళ్ల కాలంలోనే ఢిల్లీకి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి వద్ద వెయ్యి కోట్లు సిద్ధంగా ఉన్నాయంటే, రాష్ట్ర ప్రజల సొమ్మును ఇంకెన్ని వేల కోట్లు మింగేశారో అర్థం చేసుకోవాలని అన్నారు. "ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా? లేక నీ అబ్బ సొమ్మా ఎక్కడి నుంచి తెచ్చావు" అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి కేటీఆర్ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజల కష్టార్జితాన్ని దోచుకుని గాంధీ కుటుంబానికి కప్పం కడతారా అంటూ మండిపడ్డారు. రైతు సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అగాధంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ హయాంలో డిసెంబర్‌లోనే రైతుల ఖాతాల్లో చేరే రైతుబంధు నిధులు, మార్చి నెల వచ్చినా ఇప్పటికీ అందించలేకపోయారని ఎద్దేవా చేశారు. మిగతా..2లో

### ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం
### మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు

- భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామంటున్న కలెక్టర్
- రానున్న భక్తులపై భారీ అంచనాలు



అమరావతి : దేశంలోని ప్రధాన శక్తి ఆలయాల్లో ఒకటైన విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 6 నుంచి మూడు రోజులపాటు కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, విజయవాడ పోలీసు కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ, ఈవో శీనానాయక్ సంబంధిత అధికారులు, పండితులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కుంభాభిషేక మహోత్సవంపై భారీ అంచనాలు మిగతా..2లో

## మొదటి పేజీ తరువాయి

### ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు?: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

రైతుబంధు ఇచ్చే తెలివి, రుణమాఫీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేవని దుయ్యబట్టారు. కనీసం రైతులు పండించిన జొన్న, పత్తి పంటలను కూడా కొనుగోలు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చరిత్ర రేవంత్ రెడ్డిదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి ఇంత బాహాటంగా అవినీతికి పాల్పడుతుంటే ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏం చేస్తున్నాయని ఆయన నిలదీశారు.

### పులివెందులలో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన జగన్

వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాత్రికి ఆయన అక్కడే బస చేయనున్నారు. పర్యటనలో భాగంగా రేపు (బుధవారం) ఉదయం 9:30 గంటలకు జగన్ వేంపల్లి మండలం నందిపల్లి గ్రామానికి వెళ్తారు. అక్కడ నూతనంగా నిర్మించిన నందీశ్వర ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం పులివెందులకు తిరిగి వచ్చి, మధ్యాహ్నం మరోసారి క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకోవడానికే ఈ పర్యటన చేపట్టారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

### డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు. రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం : మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు. జైలు నుంచి తప్పించుకుని : 1988లో ఆదిలాబాద్ జైలు నుంచి మల్లా రాజిరెడ్డి తప్పించుకున్నారని అక్కడ మంగీ సారథ్యంలో ఈయన పనిచేసినట్లు డీజీపీ తెలిపారు. గడ్చిరోలిలో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన రాజిరెడ్డి 1987లో దండకారణ్య కమిటీ తొలి కార్యదర్శిగా ఎదిగి 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. 2001లో సౌత్, వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా రాజిరెడ్డిని నియమించారని, 2007లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా, 2007లో కేరళలో అరెస్టై, 2009లో విడదల్యాయక మళ్లీ అజ్ఞాతవాసం బాట పట్టినట్లు వివరించారు. 2010-16 మధ్య సీవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, 2017లో ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి, 2022 నుంచి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారని వెల్లడించారు. "మేం ప్రజల సమస్యలపై వారి తరఫున కలిసి పనిచేస్తాం. పార్లమెంటరీ వ్యవస్థలోకి వెళ్లాలనేది మా ఉద్దేశం కాదు. ప్రజల సమస్యలపై జరిగే పోరాటాలను సంఘటితం చేయడం కోసం చట్ట పరిధిలో పనిచేయాలని లోతుగా ఆలోచించాం. అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలబడతామని హామీ ఇస్తున్నాం. మావోయిజం మాత్రం ఎప్పటికీ ముగిసిపోదు. ప్రపంచవ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" -మల్లా రాజిరెడ్డి తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90 లక్షల నగదు బహుమతిని చెక్కుల రూపంలో చెల్లిస్తారు. అలాగే తెలంగాణ పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తామని డీజీపీ తెలిపారు.

### జీహెచ్ఎంసీ ఎన్నికల్లో వాస్తవాలన్నీ ప్రజల ముందుంచుతాం

ఏ ఆపద వచ్చినా అడ్డుకునేందుకు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేసిన బండి సంజయ్.. ఆలయాలపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయం, బంజారాహిల్స్ పెద్దమ్మ ఆలయం, శంషాబాద్ ఆలయాలపై దాడులు జరిగాయన్నారు. బాన్సువాడలో హిందువులపై రాళ్లదాడి జరిగినా బాధ్యులపై చర్యలు తీసుకోవడం లేదని, అమాయకులను అరెస్ట్ చేయడం సరికాదని కేంద్ర మంత్రి మండిపడ్డారు. పోలీసులు అక్రమ అరెస్టులను ఆపాలని హెచ్చరించారు. అవసరమైతే తానే బాన్సువాడకు వెళ్లి హిందువులకు రక్షణగా నిలుస్తానన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కేంద్ర నిధులతోనే జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఉద్యోగులకు బకాయిలు, మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

### మేం తట్టి లేపితేనే రివ్యూలా?'.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. "మేము క్షేత్రస్థాయికి వచ్చి తట్టి లేపితేనే ముఖ్యమంత్రి నిద్ర లేస్తున్నారని... మేము ప్రాజెక్టులను విజిట్ చేసిన వెంటనే ఆయన రివ్యూలు నిర్వహిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును హరీశ్ రావు ఎండగట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, ఒక్క ఎకరా భూమిని కూడా సేకరించలేదని, కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. దేవాదుల తమకు మొదటి ప్రాధాన్యత అని చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేదని, కేవలం డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. పేదల ఆరోగ్యం కోసం కేసీఆర్ 'హెల్త్ సిటీ' నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' కలలు కంటున్నారని హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను అటకెక్కించారని ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, ఏడాదిన్నరగా గుండె ఆపరేషన్లు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము ఏర్పాటు చేసిన మూడు ఆక్సిజన్ ప్లాంట్లలో ప్రస్తుతం ఒక్కటి కూడా పనిచేయకపోవడం ఈ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పాలనలో విఫలమైన ప్రభుత్వంపై ఇకనుంచి రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. "రెండేళ్లు ఓపిక పట్టాం.. ఇక గల్లా పట్టి అడుగుతాం" అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీలో కెమెరాలు తిప్పకుండా, మైకులు కట్ చేయకుండా తమతో చర్చించే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు. అభివృద్ధి పనుల్లో ఇదే నిర్లక్ష్యం కొనసాగితే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన దీక్షలకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

### కేరళ పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్- 3 ప్రకారం, కేరళ రాష్ట్రం తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఈ ప్రక్రియను చేపడతారు. కేరళ శాసనసభ అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి సిఫారసుతో పార్లమెంట్ లో కేరళ పేరు మార్పు బిల్లు- 2026ను ప్రవేశపెడుతుంది' అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవానికి కేరళ పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ 2024 జూన్ 24న కేరళ శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. "మలయాళం భాషలో రాష్ట్రం పేరు 'కేరళం'. 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డాయి. కేరళ పిరవి దినం కూడా నవంబర్ 1నే జరుగుతుంది. వాస్తవానికి స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే మలయాళం మాట్లాడే వారందరికీ కలిపి 'ఐక్య కేరళం' కావాలనే డిమాండ్ బలంగా ఉండేది. అయితే రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్ లో మాత్రం 'కేరళ' అని నమోదు చేశారు. అందుకే ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం" అని 2024లో చేసిన ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్రాల పేర్లు ఇలా మార్చవచ్చా?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, ఇప్పటికే ఉన్న రాష్ట్రాల పేర్లను మార్చే అధికారం పార్లమెంట్ కు ఉంటుంది. అయితే ఇలాంటి బిల్లును రాష్ట్రపతి సిఫారసు లేకుండా పార్లమెంట్ లో ప్రవేశపెట్టడానికి వీల్లేదు. అంతేకాదు సంబంధిత రాష్ట్ర శాసనసభకు ఆ బిల్లును పంపి నిర్ణీత సమయంలోగా అభిప్రాయాలను కోరాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే కేరళ రాష్ట్రం పేరు మార్పు అంశాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిశీలించింది.

### ఆపరేషన్ ఆక్టోపస్... డీటెయిల్స్ వెల్లడించిన సజ్జనార్

ఈ నెట్‌వర్క్‌కు చెందిన 104 మందిని అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్ వివరాలను హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఇటీవలి కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరిగిపోయాయి. అమాయకులను నమ్మించి, భయపెట్టి, వారి బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్న ఘటనలు ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలో డీసీపీ (సైబర్‌క్రైమ్స్) వి. అరవింద్ బాబు నేతృత్వంలో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు (జఖూూ) ఈ మోసాలపై లోతైన దర్యాప్తు చేపట్టారు. నేరగాళ్లు బాధితుల నుంచి దోచుకున్న సొమ్మును మళ్లించడానికి ఉపయోగిస్తున్న 151 బ్యాంకు ఖాతాలను గుర్తించారు. ఈ ఖాతాల ఆధారంగా దేశవ్యాప్తంగా విస్తరించిన ముఠా వివరాలను ఛేదించారు. ఈ భారీ నెట్‌వర్క్‌ను కూకటివేళ్లతో పెకిలించేందుకు 32 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల నేతృత్వంలోని ఈ బృందాలు 10 రోజుల పాటు మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, ఉత్తర ప్రదేశ్, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఏకకాలంలో మెరుపుదాడులు నిర్వహించాయి. ఈ దాడుల్లో మొత్తం 104 మందిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో 86 మంది 'మ్యూల్ అకౌంట్ హోల్డర్లు' ఉన్నారు. వీరు తమ బ్యాంకు ఖాతాలను కమీషన్ కోసం సైబర్ నేరగాళ్లకు అప్పగించారు. మరో 17 మంది ఈ ఖాతాలను సేకరించి ముఠా సూత్రధారులకు అందించే ఏజెంట్లుగా పనిచేస్తున్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ ముఠాతో కుమ్మక్కై నకిలీ ఖాతాలు తెరిచేందుకు సహకరించిన బంధన్ బ్యాంకుకు చెందిన ఓ రిలేషన్‌షిప్ మేనేజర్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన ఈ నిందితులకు దేశవ్యాప్తంగా నమోదైన 1,055 సైబర్ ఫ్రాడ్ కేసులతో సంబంధం ఉన్నట్లు తేలిందని, ఈ మోసాల మొత్తం విలువ సుమారు రూ.127 కోట్లు ఉంటుందని కమిషనర్ తెలిపారు. నిందితుల నుంచి రూ.36 లక్షల నగదు, 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్ కార్డులు,

# వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో చేశారు

## మొదటి పేజీ తరువాయి

ల్యాబ్‌లకు కన్నుకప్పి టెండర్లు దక్కించుకున్నారని వెల్లడించారు. 23.01.2026న సీబీఐ ఛార్జిషీట్ వేసిందని తెలిపారు. ఇంక కల్తీ నెయ్యి తయారీకి చాలా రసాయనాలు వాడారని అన్నారు. మోనో గ్లిసరైడ్స్, లాక్టిక్ యాసిడ్ యానిమల్ వెజిటబుల్ ఫ్యాట్ నుంచి వస్తుందని, రంగు కోసం బీటా కెరాటిన్, వాసన కోసం ఎపిటిక్ యాసిడ్ ఈస్టర్, నెయ్యిలా కనిపించడానికి సింథటిక్ ఫ్లేవర్, నురుగు రావడానికి లబ్సా యాసిడ్ డిజర్జెంట్‌లో వాడతారని సీఎం వివరించారు.

### కుంభకోణం జరిగిందిలా..!

రాజకీయ వివాదం ఉండకూడదని సిట్ ఏర్పాటు: రాజకీయ వివాదం ఉండకూడదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిట్ ఏర్పాటు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. సీబీఐ ఆధ్వర్యంలో విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు సూచించిందని అలానే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సీబీఐ రిపోర్టు పంపించిందని వెల్లడించారు. అందుకే ఏకసభ్య కమిటీ వేయాలని నిర్ణయించామని అన్నారు. లడ్డూ వ్యవహారంలో కాకుండా అనేక విషయాల్లో తప్పులు చేశారని ఒక పద్ధతి ప్రకారం లాలూచీ పడిన లూటీ అని స్పష్టంగా తేలిందని చెప్పారు. కల్తీ నెయ్యి అని నిర్ధారణ అయినా రిపోర్టును తొక్కిపెట్టారని వెల్లడించారు. లడ్డూలో జంతుకొవ్వు కలిసిందని తాను సొంతంగా ఏమీ చెప్పలేదు ఎన్‌డీడీబీ ఇచ్చిన రిపోర్టునే చెప్పానని ఆ భగవంతుడే నాతో చెప్పించాడని సీఎం చంద్రబాబు అన్నారు.

### కల్తీ నెయ్యి తయారీ ఇలా..



వారికి అనుగుణంగా నిబంధనలన్నీ సడలించారని రోజుకు 4 లక్షల లీటర్ల పాలు కొనుగోలు చేయాలన్న నిబంధన తొలగించారని సీఎం చంద్రబాబు అన్నారు. నెయ్యి ఉత్పత్తిలో అనుభవాన్ని మూడేళ్ల నుంచి ఏడాదికి కుదించారని అలానే రోజుకు 12 టన్నులుగా ఉండాల్సిన వెన్న తయారీ 8 టన్నులకు తగ్గించారని తెలిపారు. డెయిరీల వార్షిక టర్నోవర్ రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు పరిమితం చేశారని వెల్లడించారు. సాంకేతిక అధ్యయనం, ఫీల్డ్ విజిట్లకు పూర్తిగా మినహాయింపు ఇచ్చి ఫుడ్ సేఫ్టీ నిబంధనలను నీరుగార్చారని మండిపడ్డారు.

### కల్తీ నెయ్యికి ఆధారాలు..

వారికి తెలియకుండా జరుగుతాయా: పోమిల్ జైన్, విపిన్ జైన్, భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ ప్రధాన సూత్రధారులని సీఎం వివరించారు. నెయ్యి సరఫరా చేసిన షెల్ కంపెనీలు ఏఆర్ డెయిరీ ఫుడ్స్, శ్రీవైష్ణవి డెయిరీ, మాల్ గంగా మిల్క్ డెయిరీ అని భోలే బాబా డెయిరీకి షెల్ కంపెనీలు సహకరించాయని తెలిపారు. లంచం డబ్బుతో చిన్నప్పన్న దొరికిపోయారని ఈ కల్తీ నెయ్యి సరఫరాదారులకు చిన్నప్పన్న సహకారం అందించారని చెప్పారు. తప్పుడు రిటర్నులతో బురిడీ కొట్టించి ల్యాబ్ నివేదిక ఫోర్జరీ చేశారని వివరించారు. ఇన్ని జరిగితే టీటీడీ బోర్డు ఈవో, ఛైర్మన్‌కు తెలియకుండా జరుగుతాయా అని ప్రశ్నించారు. ప్రసాదం తీసుకున్న ప్రతి ఒక్కరూ నాణ్యత తగ్గిందని చెప్పారని సీఎం తెలిపారు.

# ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం - మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు

## మొదటి పేజీ తరువాయి

ఇంద్రకీలాద్రిపై ఈ కుంభాభిషేక మహోత్సవాలు మూడు రోజులపాటు జరగనున్నాయి. ఈ వేడుకలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు పాల్గొంటారని, భారీగా ప్రజలు తరలివస్తారనే అంచనాలు ఉండడంతో అధికారులు, పండితులు తీసుకోవాల్సిన చర్యలపై చర్చలు చేశారు. ఆగమశాస్త్రం ప్రకారం ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి ద్వాదశ వర్ష నియమం ప్రకారం ఆలయంలోని దైవిక శక్తిని పునరుద్ధరించడానికి కుంభాభిషేకం నిర్వహించడం శాస్త్రోక్తమని పండితులు పేర్కొన్నారు.

ఇంద్రకీలాద్రిపై కుంభాభిషేక మహోత్సవం

- మార్చి 6 నుంచి మూడు రోజులపాటు వేడుకలు

కైంకర్యాలు ఎలా జరగనున్నాయంటే : దేవాలయ కలశం ముఖభాగంలో కుంభానికి దేశంలోని పుణ్య నదులు, తీర్థాలు, సప్త సముద్రాల జలాలను ఉంచుతారు. యాగశాలలో వాటిని మంత్రాలతో పూజించి, అభిషేకం చేస్తారు. ఆ తర్వాత కంచికామకోటి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా మార్చి 6 నుంచి కుంభాభిషేక మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం అవుతాయి.

### కుంభాభిషేక మహోత్సవాల షెడ్యూల్ :

మార్చి 6న యాగశాల ప్రవేశం, గణపతి పూజ, దీక్షాధారణ, అఖండదీపారాదన, అంకుకార్పణ, అగ్రిప్రతిష్టాపన వంటివి ఉంటాయి.



మార్చి7న వివిధ పవిత్ర నదీ, సముద్ర జలాలతో అష్టోత్తర కలశస్థాపన పూజ వంటివి నిర్వహిస్తారు. మార్చి 8 విశ్వావసు నామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి రోజున ఉదయం 9.34 గంటలకు కనకదుర్గమ్మ అమ్మవారి ప్రధాన ఆలయ ప్రాంగణంలో కుంభాభిషేకం జరుగుతుందని అధికారులు వెల్లడించారు. మార్చి 6, 7, 8 తేదీల్లో అమ్మవారికి ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరిగే పూర్ణ కుంభాభిషేక మహోత్సవాలు జరుగుతాయి. ఇందులో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, లోకేశ్, మంత్రులు పాల్గొంటారు. లక్షలాది భక్తులు వస్తారు. కంచికామకోటి పీఠాధిపతి స్వామి విజయేంద్ర సరస్వతి చేతుల మీదుగా 6వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. అందరూ పూర్తి భక్తి శ్రద్ధలతో విజయవంతం చేయగలరు. ఇందుకు కావలసిన ఏర్పాట్లు అన్ని చేయనున్నాం. క్రతువు ద్వారా ఆలయ విమాన గోపురాలను సంప్రోక్షణ చేయడం. దీనివల్ల ఆలయ తేజస్సు మరింత పెరుగుతుంది. ఆలయంలోని పండితులు ఈ క్రతువును నిర్వర్తిస్తారు. దీనివల్ల ఆలయం మళ్లీ పునర్జీవనం అయ్యి, శక్తిమంతగా తయారవుతుంది. - కేశినేని శివనాథ్, ఎంపీ

### అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం :

కుంభాభిషేకానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తామని కలెక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. ఎంత భక్తి భావంతో భక్తులు వస్తారో, అంతే పవిత్రంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. పిల్లలు, వృద్ధులకు కావలసిన సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. దసరా పండుగ సమయంలో రోజుకు లక్ష మంది వచ్చినప్పుడు ఎలాగైతే అన్ని సదుపాయాలు కల్పించామో, ఇప్పుడు కూడా రోజుకు మూడు లక్షల మంది వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం చూసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఈసారి కూడా కుంభాభిషేకాన్ని విజయవంతంగా జరిగేలా చేస్తామని అన్నారు. భక్తుల సంఖ్యపై అంచానా వేయాలి : ఆలయాన్ని సందర్శించే భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుందని పోలీసు కమిషనర్ ఎస్ వీ రాజశేఖర బాబు అన్నారు. గత సంవత్సరం మూల నక్షత్రం రోజున లక్షా ముప్పై వేల మంది అమ్మవారిని దర్శించుకుంటే, ఈ ఏడాది రెండు లక్షల మంది వచ్చారని చెప్పారు. మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం ఉండడం, ఆలయాన్ని దర్శించుకుంటే మంచి జరుగుతుందనే ఆలోచనతో భక్తులు అధికంగా వస్తున్నారనన్నారు. అందువలన కుంభాభిషేకానికి కూడా ఎలా వస్తారో అంచనా వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

## మొదటి పేజీ తరువాయి

రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు.

వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా అమెరికాతో ఒప్పందం!

ఇక ఇండో యూఎస్ ట్రేడ్ ఒప్పందంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

### స్టీన్ ఫైళ్ల వెనుక అనుమానాలు

"నాలుగు నెలలు ఏమీ జరగలేదు. ఒక్కసారిగా ప్రధాని కాల్ చేసి రైతులను అమ్మేశారు. గార్మెంట్ రంగాన్ని కూడా నష్టపరిచారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారు" అంటూ విమర్శించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి సవాల్ విసిరారు. అమెరికాలో ఎప్ స్టీన్ కేసుకు సంబంధించిన లక్షల ఫైళ్లు ఉన్నాయని, అవి వెలుగులోకి రాకపోవడం వెనుక కూడా అనేక అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అదానీ పేరే వినిపిస్తోందని, ఆ సంస్థ కేవలం కంపెనీ కాదని, బీజేపీ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా మారిందని ఆరోపించారు. "అమెరికా సుప్రీంకోర్టు నిర్ణయం తర్వాత ఇతర దేశాలు యూఎస్ తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. కానీ ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఈ వేదిక నుంచి నేను మోదీని సవాలు చేస్తున్నా. అమెరికా సుప్రీంకోర్టు ఈ ఒప్పందంపై తీర్పు ఇచ్చిన తర్వాత, అమెరికాతో ఒప్పందాన్ని రద్దు చేయండి. ట్రంప్ ఒత్తిడి కారణంగా ఆయన ఒప్పందాన్ని రద్దు చేయలేరు. భారత్ లో అత్యధిక జనాభా, అత్యధిక డేటా ఉంది. కానీ ప్రధాని మోదీ మన డేటా మొత్తాన్ని అమెరికాకు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి లేకపోతే, ఆయన ఇలా చేసి ఉండేవారు కాదు. తన ఇమేజ్‌ను, రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఆయన భారతదేశాన్ని అమ్మేశారు" అని రాహుల్ ఆరోపించారు.

### ప్రజలతో కలిసి పోరాటం

పార్లమెంటరీ వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలిసారి లోక్‌సభ ప్రతిపక్ష నేతకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. లోక్‌సభ లో ప్రసంగం ప్రారంభించగానే అడ్డుకున్నారని, తన మాట వినిపించనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలు, జాతీయ భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ అంశాల్లో కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. దేశ ప్రయోజనాల కంటే వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలు ముందుకు రావొద్దని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# లైంగిక వేధింపుల కేసులో కోర్టు సంచలన తీర్పు- జ్యోతిష్యుడికి 200 ఏళ్ల జైలు శిక్ష

## మొదటి పేజీ తరువాయి

మరో గదికి తీసుకెళ్లాడు. అనంతరం, బాలికలిద్దరిపై లైంగిక దాడికి పాల్పడ్డాడని సదరు మహిళా ఆరోపించారు. అంతేకాకుండా, ఈ విషయాన్ని బయటపెడితే తల్లిదండ్రులకు కీడు జరుగుతుందని ఆ బాలికలను బెదిరించాడు జ్యోతిష్కుడు. ఈ విషయం ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించాడు. దీంతో తల్లిదండ్రులకు ఏమీ కాకూడదని భావించిన ఆ బాలికలు జరిగిన విషయం గురించి ఎవరికీ చెప్పలేదు.

### అసలు విషయం ఇలా వెలుగులోకి!

ఈ ఘటన జరిగి దాదాపు రెండు సంవత్సరాలు గడిచింది. ఈ సంఘటన జరిగిన సమయంలో ఆ ఇద్దరు బాలికల్లోని ఒకరి వయసు 18కాగా, ఇంకొకరి వయసు 14. గతకొంతకాలంగా బాలికలిద్దరికి అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో వారిని పరీక్షించిన వైద్యులు బాలికలకు లైంగికంగా సంక్రమించే వ్యాధి ఉందని చెప్పారు. ఇది విన్న వారి తల్లిదండ్రులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. పిల్లలిద్దరిని విచారించగా జ్యోతిష్కుడు చేసిన నిర్వాకం బయటపడింది. దీంతో బాలికల తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పూజారిపై తిరుపత్తూరు ఉమెన్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

### తీర్పు వెలువరించిన జడ్జి

ఈ కేసు సంబంధించిన విచారణ మంగళవారం రోజు శివగంగ జిల్లా పోక్సో ఫాస్ట్ ట్రాక్ కోర్టులో జరిగింది. జ్యోతిష్కుడు రామకృష్ణన్‌కు మొత్తం 200 సంవత్సరాల జైలు శిక్ష, రూ.2 లక్షల జరిమానా విధిస్తున్నట్లు జడ్జి గోకుల్ మురుగన్ తీర్పు వెల్లడించారు. అదేవిధంగా, బాధితులకు ఒక్కొక్కరికి రూ.10లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

### మరో అత్యాచారం కేసులో 20 ఏళ్ల జైలు శిక్ష

ఇదిలా ఉండగా, హరియాణాలోని ఫతేహాబాద్‌లో ఇలాంటి ఘటనే జరిగింది. బాలికపై అత్యాచారం చేసిన ఓ వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది ఫాస్ట్-ట్రాక్ కోర్టు. ఈ మేరకు అదనపు సెషన్స్ జడ్జి సోమవారం తీర్పు వెల్లడించారు. అలాగే ఈ కేసులో నిందితుడికి రూ.1.70 లక్షల జరిమానా కూడా విధించింది.

అసలేం జరిగింది?

ఈ సందర్భంగా విచారణ జరిపిన జడ్జి కేసు వివరాలు వెల్లడించారు. "2024 నవంబర్ 13 నాటిది. 14 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగిందని బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు గత 10 నెలలుగా పాఠశాలకు వెళ్తున్న తన కుమార్తెను ప్రలోభపెట్టాడని, మూడు వారాల క్రితం పొలాల్లోకి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారం చేశాడని బాధితురాలి తండ్రి ఆరోపించారు. అంతేకాదు, బాధితురాలు ప్రతిఘటించినప్పుడు ఆమెను కొట్టాడని ఫిర్యాదులో పేర్కొన్నారు" అని ఫతేహాబాద్ జిల్లా న్యాయవాది దేవేందర్ మిట్టల్ పేర్కొన్నారు. సాక్ష్యాలు, వాంగ్మూలం ఆధారంగా నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష విధించారన్నారు.

# గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

## మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు.

### పాల చుక్క లేకుండా రసాయనాలతో నెయ్యి

సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు. ఈ కేసులో 36 మందిని నిందితులుగా చేర్చారని, ఇది శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రగా సిట్ అభివర్ణించిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో విక్రయించిన 48 కోట్ల లడ్డూలలో సుమారు 20 కోట్ల లడ్డూలు ఈ నకిలీ నెయ్యితోనే తయారయ్యాయని టీటీడీ రికార్డులు చెబుతున్నాయని, తద్వారా 11 కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి పంపిన లక్ష లడ్డూలు కూడా ఈ కల్తీ నెయ్యితో చేసినవేనని ఆయన పేర్కొన్నారు.



### టెండర్ నిబంధనల మార్పుతోనే కుట్ర

గత ప్రభుత్వ హయాంలో తమకు నచ్చిన సంస్థలకు నెయ్యి సరఫరా కాంట్రాక్టులు కట్టబెట్టేందుకే ప్రణాళిక ప్రకారం టెండర్ నిబంధనలను నీరుగార్చారని పవన్ ఆరోపించారు. నెయ్యి సరఫరా చేసే సంస్థకు ఉండాల్సిన కనీస వార్షిక టర్నోవర్‌ను రూ.250 కోట్ల నుంచి రూ.150 కోట్లకు తగ్గించారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు సేకరించాలన్న నిబంధనను తొలగించారని, మూడేళ్ల అనుభవాన్ని ఏడాదికి కుదించారని వివరించారు. ఈ మార్పుల తర్వాత కాంట్రాక్టు దక్కించుకున్న 'బోలే బాబా', 'వైష్ణవి డైరీస్' వంటి సంస్థలకు కనీస అర్హతలు కూడా లేవని సిట్ చార్జిషీట్‌లో పేర్కొన్నట్లు తెలిపారు.

### ఇది హిందూ ధర్మంపై దాడి

ఈ వ్యవహారంపై తాను స్పందించకపోవడం పట్ల పశ్చాత్తాపంతోనే దీక్ష చేశానని పవన్ గుర్తుచేసుకున్నారు. ఇది కేవలం కల్తీ వ్యవహారం కాదని, హిందూ ధర్మంపై జరిగిన దాడిగా ఆయన అభివర్ణించారు. "ఇదే ఘటన ఏ ఇతర మతానికి జరిగినా దేశం, ప్రపంచం గగ్గోలు పెట్టేవి. హిందువులు కులాల పేరుతో విడిపోయి ఉండటం వల్లే మన ధర్మంపై దాడులు జరుగుతున్నప్పుడు తీవ్రత ఉండటం లేదు. ఇతర మతాల వారి ఐక్యతను చూసి మనం నేర్చుకోవాలి," అని అన్నారు. తప్పు చేసిన వారిని వెనకేసుకొస్తున్న వారు తిరుమల వెళ్లి ఆ స్వామి కళ్లలోకి ఎలా చూడగలరని ప్రశ్నించారు. శ్రీకృష్ణదేవరాయులు తన ఆముక్త మాల్యదలో చెప్పిన పద్యాన్ని ఉటంకిస్తూ, దేవుడి సొమ్ముపై ఆశ ఉన్నవారికి ఆలయ అధికారం ఇవ్వరాదని, అలా ఇస్తే రాజ్యమే నాశనమవుతుందని ఆ పద్యం చెబుతోందని, గత ప్రభుత్వంలో సరిగ్గా అదే జరిగిందని పవన్ విమర్శించారు. ఈ పాపానికి పాల్పడిన దోషులు ఎవరైనా వారికి శిక్ష పడాల్సిందేనని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు పార్టీలకు అతీతంగా అందరూ ఏకకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్ ఆర్ ఇ జి ఎస్ నిధులతో బస్టాండ్ ప్రాంగణంలో సిమెంట్ బెడ్

ప్రజా సమస్యలను పరిష్కరించడం సంతోషకరం

ధరూర్ సర్పంచ్ ప్రమీల చిన్నయ్య గౌడ్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో కొన్ని రోజులుగా వర్షపు నీళ్లు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో బస్టాండ్ ప్రాంగణంలో సిమెంట్ బెడ్ నిర్మాణానికి స్థానిక నాయకులు మంగళవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ జిల్లా, ధరూర్ మండల కేంద్రంలో ఉన్న ఈ బస్టాండ్‌లో నీరు నిల్వ ఉండటం వల్ల ప్రయాణికులు, స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను గుర్తించిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద సిమెంట్ బెడ్ వేయించి శాశ్వత పరిష్కారం కల్పించాలని నిర్ణయించారు. భూమి పూజ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ధరూర్ గ్రామ సర్పంచ్ ప్రమీల చిన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్ సింగ్ , ఉప సర్పంచ్ జహంగీర్, యూనుస్, అమర్ పటేల్, మల్లేష్, రాము, కిరణ్, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పరిశుభ్రంగా రెస్ట్ హౌస్

అనునిత్యం ఏదో పని చేసే తత్వం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్న ఆర్ అండ్ బి గ్యాంగ్ మెన్ పిట్ల యాదయ్య



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్ట్ హౌస్ లో ఉద్యోగ పనులు నిర్వహిస్తున్న గ్యాంగ్ మెన్ పిట్ల యాదయ్య పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నాడు. అనునిత్యం ఏదో పని చేసుకుంటూ ఉండే తత్వం ఉన్న వ్యక్తి పిట్ల యాదయ్య. మంగళవారం ఆర్ అండ్ బి గ్యాంగ్ మెన్ పిట్ల యాదయ్య విజేత ప్రతినిధితో మాట్లాడుతూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు రెస్ట్ హౌస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటున్నానని అన్నారు. ఆరు నెలల నుండి వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రెస్ట్ హౌస్ లో విధులు నిర్వహిస్తున్నానని అన్నారు. గతంలో రెస్ట్ హౌస్ పరిసర ప్రాంతం పిచ్చి మొక్కలతో నిండిపోయి ఉండేది. పిట్ల యాదయ్య రెస్ట్ హౌస్ లో విధులు నిర్వహిస్తున్నప్పటినుండి రెస్ట్ హౌస్ పరిశుభ్రతకు మారుపేరుగా మారింది.

# పిఎం శ్రీ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు పంపిణీ

ముఖ్య అతిథిగా ఎస్ ఐ రేఖ అశోక్






**విజేత, గణపురం :** గణపురం మండలం పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో మంగళవారం పదవతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లను మణికంఠ పౌండేషన్ వారు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మాణికంఠ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఛైర్మన్ మాణికంఠ గౌడ్ నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ రజిత ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ రేఖ అశోక్ హాజరై పదవతరగతి విద్యార్థులను ప్రోత్సహిస్తూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా మాణికంఠ గౌడ్ మాట్లాడుతూ పదవతరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో కీలకమైన దశ అని ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, మాణికంఠ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర గోడ పత్రిక ఆవిష్కరణ



**విజేత,న్యాల్ కల్ :** సంగారెడ్డి జిల్లా న్యాల్ కల్ మండలం హోద్నూర్ గ్రామంలోని ఈస్టర్ గుట్ట వద్ద మార్చి 6,7,8 తేదీలలో నిర్వహించనున్న క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర ఆహ్వాన గోడపత్రికను మంగళవారం క్రైస్తవ సంఘ పెద్దలు యువకులు ఆవిష్కరించారు.

**ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ**

ఈ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి రకాల పండ్ల రసాలతో అభిషేకం

రైతు బాంధవుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలిచాడు.

మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి.





**విజేత, ఇబ్రహీంపట్నం :-** కోహెడ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో పండ్ల మార్కెట్ నిర్మాణానికి రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలపడం పట్ల పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కృతజ్ఞతగా వివిధ రకాల పండ్ల రసాలతో మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అభిషేకం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని పాలకవర్గం కలిసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ...కోహెడ ప్రాంతంలో సర్వే నంబర్ 167 లో రాష్ట్ర ప్రభుత్వం 239 ఎకరాలు పండ్ల మార్కెట్ నిర్మాణానికి అధికారికంగా ప్రభుత్వం కేటాయించి ఆమోదం తెలపడం శుభపరిణామం అన్నారు. మరోసారి రైతుల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా రైతులు, వర్తకులు నష్టపోయారని చెప్పారు, రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రైతు బాంధవుడిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని, వీలైనంత త్వరలో శంకుస్థాపన చేపడతామని అన్నారు. ఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకి రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావుకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డికి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి, గౌరవ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి అధికారులకు అందరికీ పాలకవర్గం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సిఎహ్.బాస్కర చారి, పాలకవర్గం సభ్యులు పన్యాల జైపాల్ రెడ్డి, దోమలపల్లి అంజయ్య, లక్ష్మి, బండి మధుసూదన్ రావు, గణేశ్ నాయక్, మచ్చేందర్ రెడ్డి, నర్సింహా, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీంతో పాటు మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, అధికారులు, రైతులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తన్నే కాళ్ళకు సంకెళ్లు చంపిన చేతులకు శిక్ష పడాల్సిందే



**విజేత గజ్వేల్ :** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో కుల వివక్ష చూపుతూ ఆలయానికి వెళ్ళిన రజక బీసీ కుటుంబంపై దాడి చేసి రెండు నెలల చిన్నారిని కాలితో తొక్కి హత్య చేసిన సర్పంచ్, అగ్రనాయకులపై వెంటనే కేసు బుక్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని మార్కుక్ రజక సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా రజక సంఘం సీనియర్ నాయకులు పాపోల్ల రాజు, మాట్లాడుతూ బాధితురాలు చంద్రకళ కుటుంబ సభ్యులు మల్లన దర్శన కోసం వెళ్లగా వారిని ఆలయంలోకి అనుమతించలేదన్నారు. ఎందుకని కారణం అడిగితేదాడికి దిగి దాడి సమయంలో చిన్నారిని కాలితో తన్నడంతో తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయింది అని అన్నారు . ఈ ఘటనలో కుమ్మర గ్రామ పెద్దలు తుకారం రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, సతీష్ రెడ్డి ,కన్నిరెడ్డి, ఉపేందర్ రెడ్డి చిన్నారి మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకుల అనుచరులని శిక్షించాలి అని ఆరోపించారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా తమ ఫిర్యాదును స్వీకరించలేదని ప్రత్యుత్తరంగా బాధితులపైనే కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. ఈ సందర్భంగా మార్కుక్ గ్రామ రజక సంఘం నాయకులు మాట్లాడుతూ ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా దుండగులపై అట్రాసిటీ కేసు ఫైల్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు, కర్రోళ్ల కర్ణాకర్, తులసి కర్ణాకర్, ఎర్రోళ్ల మల్లేశం, పాపోల్ల కొండల్, అశోక్, శేఖర్, బాబు,భాస్కర్ బాలరాజు,గణేష్ సంపత్, చింట్టు,వంశీ, సాయి మహేష్,బిసి సంఘం నాయకులు కైరంకొండా సంతోష్,పుల్ల కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల దురహంకారంతో పసికూన హత్య, మహిళల, దళితుల, బీసీలపై దాడి సిగ్గుచేటు

ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) రాష్ట్ర కార్యదర్శి వై గీత.



**విజేత, చేవెళ్ల :** తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ నాయకుల వల్ల జరిగిన ఈ దారుణ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చాకలి కుటుంబంపై అగ్రకుల దౌర్జన్యం ప్రదర్శించి, తల్లి పొత్తిలో ఉన్న పసికందును కాళ్లతో తన్ని, గొంతు నులిమి చంపడం అమానుషం. క్రూరత్వానికి, కుల దురహంకారానికి నిదర్శనంగా ఉన్న ఈ ఘటనను ప్రగతిశీల మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తోంది. ప్రగతిశీల మహిళా సంఘం ఈ ఘటనను కేవలం ఒక కుటుంబంపై జరిగిన దాడిగా కాకుండా, మహిళల గౌరవంపై, దళిత, బీసీ సమాజంపై, మానవ హక్కులపై జరిగిన దాడిగా చూస్తోంది. ఏమాత్రం జవాబుదారీతనం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనీ, నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తోంది. దైవ దర్శనం కోసం వచ్చిన ఆ కుటుంబం తమ దగ్గర డబ్బులు లేవని, బయట నుంచే దర్శనం చేసుకుంటామని చెప్పినా వినకుండా ఆధిపత్య కుల, వర్గ అహంకారంతో దళిత మహిళను అసభ్య పదజాలంతో దూషించడం, ఆమెను, ఆమె భర్తను గదిలో బంధించి కులం పేరుతో అవమానించడం, దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం. ఒక తల్లి కళ్లముందే పసికందును హత్య చేయడం మానవత్వానికే మచ్చ, అత్యంత క్రూరత్వం. ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా కూడా నిందితులను అరెస్ట్ చేయకపోవడం అత్యంత ఆందోళనకరం. అధికార పార్టీకి చెందిన వ్యక్తులు కావడంతో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో నిందితులు తప్పించుకుంటున్నారనే వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రతిపక్ష నేతలు తమ మౌనంతో ఇటువంటి నేరాల పట్ల, సామాజిక అణచివేత పట్ల ఆమోదాన్ని తెలియజేస్తున్నాయి. మహిళలపై, అణగారిన వర్గాలపై జరుగుతున్న ఇలాంటి దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలు ఇస్తున్నాయని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, కులనిర్మూలనకు పోరాడాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని ప్రగతిశీల మహిళా సంఘం కోరుతోంది.

**డిమాండ్లు:**

1. పసికందు హత్యకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.
2. ఈ ఘటనపై వేగంగా న్యాయ విచారణ జరగడానికి ప్రత్యేక/ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలి.
3. బాధిత కుటుంబానికి సముచిత న్యాయం చేయడంతో పాటు ఆర్థిక సహాయం అందించాలి.
4. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి.
5. కుల వివక్ష, మహిళలపై హింసను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

# ఆగని ఇసుకాసురుల దందా...



**విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్ :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో ఇసుక దోపిడి పతాక స్థాయికి చేరింది. చట్టాలు పర్యావరణ నిబంధనలు తుంగలో తొక్కుతూ కొందరు వ్యక్తులు చేస్తున్న ఈ అక్రమ ఇసుక రవాణా వల్ల అటుప్రకృతికి సంపద, ఇటు ప్రజల జీవనం అతలాకుతలమవుతుంది. ఈ దందాను పత్రికలు మాధ్యమాల్లో సాక్ష్యాలతో సహా బయటపెట్టినప్పటికీ అధికారులు కేసులు పెట్టినప్పటికీ ఏమాత్రం లెక్క చేయకుండా పట్టపగలే ఇసుక దందాని కొనసాగిస్తున్నారు.

**పగలు రాత్రి తేడా లేని దోపిడి ...**

గత కొంతకాలంగా రెబ్బెన మండలంలో యదేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా జిల్లాలు దాటుతుంది. రాత్రి పగలు అని తేడా లేకుండా వారి ఇష్ట రాజ్యాంగ మంచిర్యాల జిల్లాకు తక్కల్లపల్లి రోళ్లపాడు మీదుగా నారాయణపుర్ కొమరవెల్లి మార్గం ద్వారా విచ్చలవిడిగా ఇసుక రవాణా చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఇసుక పాలసీని తీసుకొచ్చినప్పటికీ. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ట్రాక్టర్ల ద్వారా ఎలాంటి భయం లేకుండా యదేచ్ఛగా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. అక్రమ రవణాల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయనికి గండి కొడుతూ ఎలాంటి పత్రాలు లేని ట్రాక్టర్ల ద్వారా ఈ దందా సాగుతుంది. దీనిపై అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ ఏమాత్రం భయం లేకుండా నిరంతర కొనసాగిస్తున్నారని ప్రజలు అంటున్నారు.

**ఓవర్ స్పీడ్...**

ఈ ఇసుక ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్ తో వెళ్లడం వల్ల ప్రజలకు మరియు ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజల ఆరోపిస్తున్నారు. అధికారులు ఇసుక దోపిడి దళారులను పట్టుకుని కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు

**తాసిల్దార్ వివరణ...**

రెబ్బెన తాసిల్దార్ సూర్యప్రకాష్ ను వివరణ కోరగా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ట్రాక్టర్లను సీజ్ చేయవచ్చును కానీ రాత్రి సమయంలో మేము ఏమి చేయలేము అని అన్నారు మా దృష్టికి వచ్చిన ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేస్తూ జరిమానా వేస్తున్నామని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అక్రమ ఇసుక రవాణాను ఆపడానికి ప్రయత్నం చేస్తామని అన్నారు.

# శరవేగంగా ఆలయ నిర్మాణ పనులు...

## వచ్చే వసంతపంచమి నాటికి గోదారమ్మ తీరాన కొలువుదీరనున్న నాగమ్మ...!





**విజేత, మామడ :** పవిత్ర గోదావరి నదీ తీరాన రెండు దశాబ్దాలపుపైగా పూజలందుకొని సదర్మాట్ నిర్మాణం తో ముంపుకు గురయ్యాయి పొన్కల్ నాగదేవత,హనుమాన్ ఆలయాలు.వివరాల్లోకి వెళితే..2002 గోదావరి పుష్కరాల సమయం లో పురాతన శిథిలాల మధ్య వందల ఏళ్ల నాగదేవత విగ్రహం తవ్వకాల్లో బయల్పడింది. భక్తులు,గ్రామస్తులు దాతల సహకారంతో నాగదేవత తో పాటు హనుమాన్ ఆలయాలు నిర్మించి 2003 లో అంగరంగ వైభవంగా ప్రతిష్ఠించారు. గోదావరి తీరాన నాగదేవత భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విలసిల్లి సంతానప్రధాత గా పిలవబడింది. భక్తుల బాధలు పోగొట్టే దక్షిణముఖ హనుమాన్ మందిరం కూడా గ్రామస్థుల నుండి మరియు చుట్టుప్రక్క జిల్లాల నుండి వచ్చే భక్తులనుండి,వందల సంఖ్యలోహనుమాన్ దీక్షదారుల విశేష పూజలందుకొని వైభవాన్ని సంతరించుకున్నాయి.నాగదేవత ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పగంగారెడ్డి విజేత న్యూస్ తో మాట్లాడుతూ... రానున్న వసంతపంచమి నాటికి సదర్మాట్ దిగువభాగాన నిర్మిస్తున్న నూతన నాగదేవత,హనుమాన్ ఆలయాల్లో దేవతామూర్తులను ప్రతిష్ఠించడానికి ఆలయ కమిటీ నిర్మాణ ఏర్పాట్లను రోజూ పరిశీలిస్తుందని,అలాగే 2027 లో గోదావరి పుష్కరాలు జరగనున్నందున గతం లో కంటే అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని దీనికి సంబంధించి అధికారులు ఇదివరకే పుష్కరఘాట్ నిర్మాణ పనులు పరిశీలించారని,ఇక్కడ ఆధ్యాత్మిక శోభతో ఆహ్లాదకర వాతావారం ఉండటం వలన ప్రభుత్వం,అధికారులు చొరవ చూపి ఉద్యానవనం ఏర్పాటు చేస్తే మంచి పర్యాటక ప్రదేశంగా మారుతుందని అన్నారు.కాగా గత నెలలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సదర్మాట్ ప్రారంభించి వేసంగి పంటలకు నీటిని విడుదల చేశారు. ఈ సదర్మాట్ కు నాగదేవత మినీ బ్యారేజ్ గా నామకరణం చేయాలనే డిమాండ్ గ్రామస్థుల నుండి బలంగా ఉంది.

# సేంద్రియ వ్యవసాయం పైన రైతులకు అవగాహన కార్యక్రమం




**విజేత, మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం లోని రైతు వేదికలో రైతులకు ఆత్మ సౌజన్యంతో సహచర అభ్యాసం కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కల్పించనైనది. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడాలని మరియు భూసారం పెంపుగురించి సేంద్రియ ఎరువుల వాడకం ,పచ్చిరొట్ట ఎరువుల లాభాలు గూర్చి శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం తునికి డాక్టర్ ఉదయ్ కుమార్ రైతులకు సూచించారు . మరియు ఉద్యాన శాఖ విస్తరణ అధికారి గోవింద్ ఉద్యాన పంటల గురించి మరియు పనిముట్లు సబ్సిడీ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు మాసాయిపేట ఉప సర్పంచ్ పసుల వెంకటేష్ , మండల వ్యవసాయ అధికారి వేముల కవిత ,ఆత్మ సిబ్బంది (ఏటీఎం) కిరణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు

# కెసిఆర్ సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** బీరప్ప ఉత్సవాలకు కెసిఆర్ సహాయం అందించారు మిమ్మల్ని గుర్తు చేశారు బీరప్ప స్వామి దయతో ఊరంతా ఐక్యత తో ఉండాలి. చింతమడక బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. చింత మడక గ్రామం లో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ. ఉత్సవాల్లో భాగంగా బీరప్ప స్వామిని దర్శించుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కథ లో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మీ అందరిని అడిగనట్లు చెప్పారని, బీరప్ప ఉత్సవాలకు సహాయం కూడ అందించారన్నారు. కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని బీరప్ప స్వామి దయతో మీ అందరి ఆశీస్సులతో కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు. బీరప్ప ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించారని గ్రామం ప్రజలు అందరు ఐక్యత తో ఉండాలని ఆకాంక్షించారు, నా వంతు సహాయం గా కూడా లక్ష రూపాయలు ఇచ్చానన్నారు స్వామి దయతో అన్నింటా శుభం జరగలాన్నారు.

# 108 కలశాలతో కోటి తలంబ్రాల దీక్ష కరపత్రాలవిష్కరన

రాములోరి కల్యాణ తలంబ్రాల్లో పాల్గొనండి

భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**విజేత గజ్వేల్ :** భద్రాచలం సీతారాముల కల్యానికి గోటి తలంబ్రాలు అందించడానికి కొండపాక గ్రామం సిద్ధమైందని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. దీనికి సంబందించిన కరపత్రాలు మంగళవారం నాడు సిద్దిపేట జిల్లా కొండపాక భక్త మార్కండేయ దేవాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 26తేదీ గురువారం నాడు 108 కలశాలతో భద్రాచలం నుండి వస్తున్న గోటి తలంబ్రాలకు స్వాగతం పలికి, భక్తితో ఓలిచి అందజేయనున్నారని ఇట్టి పుణ్య క్రతువులో అందరు పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ దేవాలయం కమిటీ అధ్యక్షులు మంతెన నాగరాజ, ఆనంద్, భరత్, యాదగిరి, రఘు, నవీన్, చంద్రమౌళి, రవీందర్, వెంకటేశం, బాలయ్య, శ్రీహరి, ప్రసాద్, రాకేష్ విజయ్, చరణ్, నాగరాజు, కిషన్ మరియు మార్కండేయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భార్యను గొడ్డలితో నరికి చంపిన భర్త

స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** భార్యను గొడ్డలితో భర్త నరికి చంపిన ఘటన మంచాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం, నోముల గ్రామంలో భార్యని భర్త అతి కిరతకంగా గొడ్డలితొ నరికి హత్య చేసిన ఘటన కలకలం రేపుతుంది. నోముల గ్రామానికి చెందిన మధర్మోని బాబు మంగళవారం మధ్యాహ్నం దాదాపు 2:30 గంటల సమయంలో తన భార్య మధర్మోని అమృతను అతి కిరాతకంగా గొడ్డలితో నరికి చంపాడు. స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతొ వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ... గత శుక్రవారం శివరాత్రి సందర్భంగా గ్రామంలో జాతర ఉండడంతో ఇంటికి బంధువులు వచ్చారు. ఆరోజు బాబు తాగిన మైకంలో భార్యతో గొడవపడ్డాడు అప్పటినుంచి భార్యాభర్తల మధ్య మాటలు లేవు. మధ్యాహ్నం కొడుకులు పనికిపోయిన సమయంలో గొడ్డలితో అతికిరాతకంగా నరికి చంపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

పరీక్షా కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్





**విజేత మెదక్ :** మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. మంగళవారం రామాయంపేట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలోని సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండేలా అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా పరిధిలో మొత్తం 28 ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, పరీక్షల పారదర్శకతను నిర్ధారించామని చెప్పారు. విద్యార్థులకు త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన మెడికల్ కిట్లు వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలను కల్పించామని పేర్కొన్నారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణా కోసం ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకుని, ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీ, కళాశాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాసాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో “ప్రేరణ -- విజయానికి తొలి అడుగు” కార్యక్రమం





**విజేత, మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ మరియు గురువులం గురుకులం ఆధ్వర్యంలో మాసాయిపేట, కొప్పులపల్లి, పోతాన్ పల్లి పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థుల కోసం “ప్రేరణ -- విజయానికి తొలి అడుగు” కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాసాయిపేటలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాసాయిపేట మండల విద్యాధికారి మధుసూదన్ మాట్లాడుతూ విద్య అనేది ఉద్యోగం కోసమే అనేది తప్పు అని, విద్య అనేది జ్ఞాన సముపార్జన కోసమని, ఆదిమ కాలం నుండి ఈ ఆధునిక యుగం వరకు వచ్చిన మార్పులన్నీ విద్య వల్లనే కావున ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని పదవ తరగతి ఫలితాల్లో మంచి మార్కులు సాధించి జిల్లాలోని మాసాయిపేట మండలం కు మంచి పేరు తేవాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాసాయిపేట మండల విద్యాధికారి మధుసూదన్, జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, వక్తలు నవనీత, శివకుమార్, జి.యం.ఆర్ వాలంటరీ పోచాలు, మాసాయిపేట,కోప్పులపల్లి, పోతన్ పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

సొమ్ము దుర్వినియోగం చేయొద్దు

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్





**విజేత, పెద్ద శంకరంపేట్ :** ఉద్యోగుల నెలసరి భాగస్వామ్యంతో నగదు రహిత ఆరోగ్య కార్డులు జారీచేయాలని, రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఒక కోటి 20 లక్షల రూపాయల బీమా అందజేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం అల్లాదుర్గం అతిథి గృహ ఆవరణలో యూనిట్ అధ్యక్షులు ధర్మచందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. సాధారణ మరణానికి 60 ఏళ్ల వయసు వరకు 10 లక్షల రూపాయలు ప్రభుత్వం ఉద్యోగికి అందజేయడం వారి సంక్షేమాన్ని కోరుకుంటుందన్నారు, అదే క్రమంలో ఉద్యోగుల నెలసరి భాగస్వామ్యం తొ పాటు ప్రభుత్వ భాగస్వామ్యం దుర్వినియోగం కాకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉద్యోగుల ఐకాస అధ్యక్షులు చైర్మన్ కన్వీనర్లుగా మిగతా ఐఏఎస్ ఉన్నతాధికారులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ నాయకులు సభ్యులుగా ట్రస్ట్ ఏర్పాటు చేసి పారదర్శకంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల విశ్రాంత ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ లో ఉన్న డిఏలు విడుదల చేసి ఫిట్మెంట్ ప్రకటించాలన్నారు. జిల్లాలోని విద్యార్థుల విద్యాభ్యాసనకు, నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నంలో సఫలీకృతం కొరకు, ఉద్యోగుల ప్రయోజనాలతో పాటు ప్రజల ఆకాంక్షలకనుగుణంగా జిల్లాను రాజన్న జోన్ నుండి చార్మినార్ జోన్ కు మార్చడానికి ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. జోన్ మార్పు కోసం తగిన కార్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. అనంతరం అల్లాదుర్గ్ యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను జిల్లా కార్యదర్శి మీనికి రాజ్ కుమార్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి మరియు వెటర్నరీ ఫోరమ్ అధ్యక్షులు గోపాల్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు కాయితి సంతోష్, కోశాధికారి లింగప్ప, యూనిట్ సహాధ్యక్షులు అంజయ్య, కోశాధికారి వినీత్, ఉపా అధ్యక్షుడు సందీప్, లింగప్పా, చంద్రకాంత్ ,జాయింట్ సెక్రటరీ సోనేశ్వర్ , జనార్ధన్ , పబ్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డి ,మేజర్ చక్రధర్, చంద్రశేఖర్, వినోద్, సిద్ధు, నవీన్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకపోతే అప్పుగా హెల్మెట్

పోలీసుల కొత్త ప్రయోగం



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ద్విచక్రవాహనదారుల ప్రాణాలను రక్షించాలనే లక్ష్యంతో మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ బ్యాంక్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. సోమవారం సంగీత్ చౌరస్తా లో ప్రారంభమైన ఈ కార్యక్రమం మంగళవారం బేగంపేట ప్రాంతంలో అమలులోకి వచ్చింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించని ద్విచక్రవాహనదారులను గుర్తించి వారి వివరాలు నమోదు చేసి, వారికి హెల్మెట్‌ను అప్పుగా ఇస్తామని తెలిపారు. 24 గంటల లోపు కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి, అప్పుగా తీసుకున్న హెల్మెట్‌ను తిరిగి హెల్మెట్ బ్యాంక్‌లో జమ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం ద్విచక్రవాహనదారుల మరణాలు హెల్మెట్ లేకపోవడం వల్లనే జరుగుతున్నాయని తమ అధ్యయనంలో తేలిందన్నారు. తనిఖీల సమయంలో హెల్మెట్ ధరించకపోవడానికి కొందరు హడావిడిలో ఇంట్లో మరిచిపోయామని, జుట్టు రాలిపోతుందనే భయంతో, లేదా తల--మెడ నొప్పుల కారణంగా ధరించడం లేదని వివిధ సాకులు చెబుతున్నారని వెల్లడించారు. అవగాహన కార్యక్రమాలతో పాటు ఇప్పుడు ఈ హెల్మెట్ బ్యాంక్స్ ద్వారా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చలానా విధించడం మాత్రమే కాకుండా, ప్రాణ రక్షణపై అవగాహన పెంచడం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వాహనదారుడిని గుర్తించి వివరాలు నమోదు చేసి హెల్మెట్‌ను అప్పుగా ఇస్తామని, 24 గంటల తరువాత అదే హెల్మెట్‌ను బ్యాంక్‌లో తిరిగి జమ చేయాలని డీసీపీ రాహుల్ రెడ్డి స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో అల్వాల్, తిరుమలగిరి ప్రాంతాల్లో కూడా ఈ హెల్మెట్ బ్యాంక్‌ను విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, బేగంపేట ఆర్ఎస్ఐ అశోక్ రెడ్డి, తిరుమలగిరి సీఐ సర్దార్ నాయక్, అల్వాల్ సిఐ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పసిపాపను చంపిన వ్యక్తిపై మర్డర్ కేసు చేసి కఠినంగా శిక్షించాలి

గణపురం రజక సహకార సంఘం నాయకుల నిరసన ర్యాలీ



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తురాలు గుడిలోకి వచ్చారని చంద్రకళ కుటుంబం పై దాడి చేసి రెండు నెలల పసిపాపను కాలుతో తన్ని పాప చనిపోవడానికి కారణమైన రెడ్డి కులానికి చెందిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేస్తూ చనిపోయిన పాపకు నివాళులర్పిస్తూ, కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన రజక కుల సంఘం నాయకులు.ఇలాంటి దాడులు మరి ఎక్కడ కూడా జరగకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని కుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం రజక సహకార సంఘం నాయకులు వైనాల వెంకటేశ్వర్లు, పసునూటి వెంకన్న, ఎన్నిండ్ల సమ్మయ్య, వైనాల భాస్కర్, పసునూటి రాజు, నేరెళ్ల సారయ్య, సభ్యులు పసునూటి శంకర్, నేరెళ్ల శంకర్, ఎన్నిండ్ల శంకర్, పసునూటి రాజు,ఎన్నిండ్ల శ్రీకాంత్, వైనాల లింగయ్య, పసునూటి మొగిలి, పసునూటి సాయి తేజ, మామిడి అజయ్, కాశీ మల్లు, రాచర్ల శంకర్ పాల్గొన్నారు.

# పసిపాప మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

నిందితులపై హత్య కేసు నమోదు చేయాలి

చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్



**విజేత, చేవెళ్ల :** నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర జాతరలో పసిపాప మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర జాతరలో రజక కుటుంబాలను అడ్డుకోవడంతో పాటు, పసి పాపను కాలుతో తొక్కి చంపడం బాధాకరమన్నారు. రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంతో మల్లన్న దేవుని దర్శనానికి వెళుతుండగా దర్శనం టిక్కెట్ రశీదు ఇవ్వాలని కొంతమంది అగ్రకులానికి చెందిన వారు అడ్డుకొని, రెండు నెలల పసికందు ఉందని కూడా చూడకుండా దాడికి పాల్పడ్డారని, ఈ దాడిలో రెండు నెలల పసి పాప మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. పసిపాపమును కాలుతో తొక్కి చంపిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో వివక్షత చూపించి ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, నిందితులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# కెసిఆర్ సిఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు





**విజేత, సిద్దిపేట ప్రతినిధి :** బీరప్ప ఉత్సవాలకు కెసిఆర్ సహాయం అందించారు మిమ్మల్ని గుర్తు చేశారు బీరప్ప స్వామి దయతో ఊరంతా ఐక్యత తో ఉండాలి. చింతమడక బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు. చింత మడక గ్రామం లో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ. ఉత్సవాల్లో భాగంగా బీరప్ప స్వామిని దర్శించుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన కథ లో పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మీ అందరిని అడిగనట్లు చెప్పారని, బీరప్ప ఉత్సవాలకు సహాయం కూడ అందించారన్నారు. కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని బీరప్ప స్వామి దయతో మీ అందరి ఆశీస్సులతో కెసిఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతాడన్నారు. బీరప్ప ఉత్సవాలు అద్భుతంగా నిర్వహించారని గ్రామం ప్రజలు అందరు ఐక్యత తో ఉండాలని ఆకాంక్షించారు, నా వంతు సహాయం గా కూడా లక్ష రూపాయలు ఇచ్చానన్నారు స్వామి దయతో అన్నింటా శుభం జరగలాన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చీలపల్లి లో 5వ తరగతి విద్యార్థిని విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొనడం జరిగింది. ఈ స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చాలా చక్కగా తమ తమ విధులను నిర్వర్తించారని కొనియాడారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పండరి , డీఈవో గా రాజు ఎం ఈ ఓ గా వెంకటేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సంతోష కుమార్ . శైలజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి క్రీడ మహోత్సవాలను విజయవంతం చేయండి

బీజేవైఎం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్



**విజేత : హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం ప్రధానమంత్రి క్రీడా మహోత్సవ సన్నహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పీఎం క్రీడా మహోత్సవ కోఆర్డినేటర్ దురిశెట్టి సంపత్, మాచర్ల కుమారస్వామి, బొమ్మగాని సతీష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని క్రీడా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో క్రీడా నైపుణ్యం గల క్రీడాకారులు ప్రతి ఒక్కరూ పాల్గొని వారిలో ప్రతిభను మేరుగుపరచుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణ కంటి నరేష్, మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి,మంతుర్తి శ్రీకాంత్,జాలిగాం రమేష్, శ్రీరామోజు శ్రీనివాస్, పోలోజు సంతోష్, దంచనల శ్రీనివాస్, భూక్యా సంపత్,బొల్లి శ్రీనివాస్,సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,రాయికుంట చందు, భూశంకర్,సాయికిరణ్, బొలిశెట్టి సురేష్,ఎర్రవల్లి ప్రశాంత్,మోహన్ నాయక్ బుధర్తి మహేందర్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ టోర్నమెంట్లో భూపాలపల్లి టీం మూడవ స్థానం





**విజేత,గణపురం :** గణపురం మండలం తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీఎం క ప్ రెండో ఎడిషన్ ఎడిషన్2026 సాఫ్ట్ బాల్ టోర్నమెంట్ "రాష్ట్రస్థాయి క్రీడలు మెదక్ జిల్లాలో 19/02/2026 నుండి23/02/2026 వరకు నిర్వహించగా జయశంకర్ భూపాలపల్లి టీం మూడో స్థానంలో నిలిచి బ్రౌన్ మెడల్ సాధించడం జరిగింది. ఈ క్రీడల్లో పాల్గొన్న భూపాలపల్లి టీంలో గణపురం గ్రామానికి చెందిన ఇంజపెల్లి మనోజ్ కుమార్ పాల్గొని బ్రౌన్ మెడల్స్ సాధించడం జరిగింది. భూపాలపల్లి టీం మూడవస్థానంలో నిలిచినందుకు జట్టుకు 50 వేల రూపాయలు బహుమతిగా పొందడం జరిగింది.రాష్ట్ర స్థాయిలో జిల్లా నుంచి గణపురం గ్రామానికి చెందిన క్రీడాకారుడు ఆడినందు కుగాను గ్రామంలోని నాయకులు, ప్రజలు అభినందనలు తెలియజేయడం జరిగింది. తమ కుమారుడు రాష్ట్రస్థాయిలో గెలుపొంది గణపురానికి పేరు తీసుకొచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఇంజపెల్లి రవి కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.

## కులమతాలు లేని సమాజం కోసం పోరాటం చేసిన తొలి మహిళ ఈశ్వరి భాయి





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** ఈశ్వరి భాయి కులమతాలు లేని సమాజ నిర్మాణం కోసం జీవితాంతం పోరాటం చేసిన తొలి మహిళలలో ఒకరని డాక్టర్ గీతా రెడ్డి పేర్కొన్నారు. ఈశ్వరి భాయి 35వ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచిన ఈశ్వరి భాయి అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన ఉక్కు మహిళ అని కొనియాడారు. మహిళల విముక్తి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం జైలుకెళ్లడానికీ వెనుకాడలేదని గుర్తు చేశారు. టీచర్‌గా సేవలందించి రాజకీయాల్లో ఎదిగిన ఈశ్వరి భాయి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, రమాబాయి అంబేద్కర్ వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేశారని తెలిపారు. కుల నిర్మూలన సాధ్యమైనప్పుడే ఆమెకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని స్పష్టం చేశారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల కోసం కూడా ఆమె పోరాటం చేశారని, నేటి తరం మహిళలు ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా రాజకీయాల్లో అడుగుపెట్టిన ఈశ్వరి భాయి, కార్పొరేటర్‌గా ప్రారంభించి ఎమ్మెల్యేగా ఎదిగిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, జేబీ రాజు, ధర్మేంద్ర కుమార్, డాక్టర్ రామచంద్ర రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద భావాజాల వ్యాప్తిపై అవగాహన సమావేశం



**విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో మంచాల రోడ్డు సమీపంలో స్వామి వివేకానంద భావాజాల వ్యాప్తిపై అవగాహన సమావేశం మంగళవారం మధ్యాహ్నం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా వివేకానంద కేంద్ర ప్రతినిధి ప్రవీణ్ జీ హాజరై మాట్లాడుతూ... భారతదేశానికి స్వామి వివేకానంద చేసిన సేవలు, వివేకానందుని జన్మస్థలం, కన్యాకుమారి జ్ఞాన మందిరం గూర్చి క్లుప్తంగా వివరించారు. నేటి యువకులు ఉక్కు కండరాలు కలిగి ఉండాలి అన్నారు అంటే బలమైన మరియు ధృఢమైన శరీరం కలిగి ఉండటం. ఇది శారీరక బలం, ఓర్పు, సహనం యొక్క ప్రతీకం కలిగి ఉండి సమాజసేవలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ భాగ ప్రతినిధులు శ్రీనివాస్, ప్రముఖ వ్యాపారవేత్తలు నరసింహ్మా సాగర్, కసరమోని బిక్షపతి, విద్యావేత్తలు మాదారం రమేష్, పాండురంగారెడ్డి, జర్నలిస్ట్ లు సూరమని సత్యనారాయణ, హనుమంతు సుదర్శన్, న్యాయవాదులు యార శివ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి (ఆంద్ )తెగ గిరిజన బిడ్డకే ఐటీడీఏ చైర్మన్ పదవిదక్కాల

# కాంగ్రెస్ తరపున డిమాండ్ -- జల్కే పాండురంగ్‌కు మద్దతు వెల్లువ



**విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ చైర్మన్ పదవి అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలకమైన ఈ పదవిని ఒక ఆదివాసీ బిడ్డకే కేటాయించాలని డిమాండ్ బలపడుతోంది. ఈ నేపథ్యంలో బజార్ హత్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ జల్కే పాండురంగ్‌కు మద్దతుగా నాయకులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జల్కే పాండురంగ్ ఆదివాసీ కుటుంబానికి చెందినవారని, గిరిజనుల సమస్యలు, వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న కష్టనష్టాలు ఆయనకు దగ్గరగా తెలిసినవని పేర్కొన్నారు. అడవి హక్కులు, భూమి సమస్యలు, ఉపాధి, విద్య, ఆరోగ్య రంగాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు సూచించగల నాయకత్వం ఆయనదేనని అభిప్రాయపడ్డారు. పార్టీ కష్టకాలంలోనూ కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకుని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడు జల్కే పాండురంగ్ అని కొనియాడారు. రాజకీయ లాభనష్టాలు పక్కనపెట్టి గిరిజనుల హక్కుల కోసం పోరాడిన ఆయనకు ఐటీడీఏ చైర్మన్ పదవి ఇస్తే నిజమైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఐటీడీఏ చైర్మన్ పదవి కేవలం రాజకీయ నియామకం కాదని, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి దిశానిర్దేశం చేసే బాధ్యత అని తెలిపారు. ఒక ఆదివాసీ బిడ్డ చేతుల్లో ఈ బాధ్యత ఉంటే ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరుతాయని, గిరిజనుల విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అంతే కాకుండా ఆదివాసీ కుల సంఘాల 9 తెగలకు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నాయకత్వం వహించిన అనుభవం కలదు. ఈ అనుభవం కేవలం పదవులు నిర్వహించడం మాత్రమే కాదు గిరిజనుల హక్కుల సాధన, భూసమస్యల పరిష్కారం, విద్య--ఉపాధి అవకాశాల కోసం పోరాటం, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత కోసం కృషి వంటి అనేక రంగాల్లో చురుకైన పాత్ర పోషించిన అనుభవం. మండల స్థాయిలో ప్రారంభమైన సేవా ప్రయాణం, జిల్లా మరియు రాష్ట్ర స్థాయికి విస్తరించి 9 తెగల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉంది. వినతిపత్రాన్ని స్వీకరించిన ఆడే గజేందర్ విషయాన్ని ఉన్నత నాయకత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గిరిజన హక్కులు, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం నేపథ్యంలో ఈ డిమాండ్‌కు పార్టీ వర్గాల్లో ప్రాధాన్యం పెరుగుతోంది.

# రైతు సంఘాల కు ఎఫ్ పి ఓ ద్వారా రైతులకు ఆదాయం





**విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సౌజన్యంతో రైతులకు రైతు సంఘాలకు ఎఫ్ పి ఓ ఏరువక శాస్త్రవేత్త డిఆర్ నిర్మల మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. రైతులు సంగటితమై ఎఫ్ పి ఓ ఒక విధానపరమైన పంటలు వేసి మరియు క్రాప్ డైవర్సిఫికేషన్, ఐ వెల్ క్రాప్స్ వారే ఉత్పత్తి చేసి వారే మార్కెట్ చేసుకునే సదుపాయం ఉంటుందని దీనికి నాబార్డ్ వంటి సంస్థలు ఆర్థిక పరంగా చేయూత నిస్తాయని వివరించారు అలాగే వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ పంటలలో పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేలలో సేంద్రియ కర్బనం ప్రాముఖ్యత గురించి మరియు దానిని ఎలా పెంచుకోవాలో వివరించడం జరిగింది.రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలు, యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గూర్చి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాధికారి మాట్లాడుతూ సమీకృత వ్యవసాయ విధానం వలన రైతులు సంవత్సర కాలం మొత్తం లాభాలు పొందవచ్చని సబ్సిడీలో వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగం క్రిష్ణ,ఏ ఈ ఓ వినీత్, అఖిల్, సుభాష్, లివపామ్ స్టాఫ్ జ్ అరుణ్, ఉద్యాన విస్తరణ అధికారి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయం--సంక్షేమానికి సమాన ప్రాధాన్యం

### అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివి ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్

### లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు -- రైతులకు సబ్సిడీ పరికరాల పంపిణీ





**విజేత మెదక్ :** రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ తెలిపారు. అభివృద్ధి మరియు సంక్షేమం రెండు కళ్లలాంటివని, ఈ రెండు రంగాల్లో సమన్వయంతోనే తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లడం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ మండలానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. అదే కార్యక్రమంలో రైతులకు యాంత్రికరణ పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను పంపిణీ చేసి, వారి వ్యవసాయ పనులు సులభతరం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.మెదక్ నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ఒకవైపు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేస్తూనే, మరోవైపు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. పేద మరియు మధ్య తరగతి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత పాలనలో అనేక కుటుంబాలు రేషన్ కార్డుల కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ప్రస్తుతం తమ ప్రభుత్వం పారదర్శక విధానంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించే ప్రక్రియను నిరంతరంగా కొనసాగిస్తోందన్నారు. మహిళా సాధికారత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు అందించి వారిని ఆర్థికంగా బలపరిచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా ఊరట కలుగుతోందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మెదక్ నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ. 5 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ పథకాలు పేద కుటుంబాల ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులపై ఉన్న రుణభారాన్ని తగ్గించేందుకు రుణమాఫీ అమలు చేసినట్లు తెలిపారు. వ్యవసాయంలో యాంత్రికరణను ప్రోత్సహించేందుకు సబ్సిడీపై పరికరాలను అందజేస్తూ రైతుల ఆదాయం పెరగడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి మరింత పురోగతి సాధించాలని సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఏడి విజయ నిర్మల, హవేలీ ఘనపూర్ తహసీల్దార్ సింధు రేణుక, మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుగుల గంగాధర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పరుశరామ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అంజనేయులు గౌడ్, శంకర్ గౌడ్, దాయర రవి, హాఫిజ్, నాగిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అన్ని జిల్లాల కలెక్టర్లతో, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నిజామాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా పాలనాధికారి ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీ.ఎస్ రామకృష్ణారావు సూచించారు. ప్రశ్నపత్రాల రవాణా నుండి పరీక్షా కేంద్రాలకు అవి చేరేవరకు కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నీచర్ కొరత లేకుండా, విద్యార్థులకు తగిన కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను సీఎస్ దృష్టికి తెచ్చారు. ఈ నెల (ఫిబ్రవరి) 25 నుండి మార్చి 18వ తేదీ వరకు కొనసాగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు మొత్తం 36,963 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా జిల్లాలో 58 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. మార్చి 14 నుండి ఏప్రిల్ 15వ తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు జిల్లాలో 24,542 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరుకానున్నారని, 144 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తీసుకెళ్లాలని సూచించామని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేస్తూ, తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని, పరీక్షలు జరిగే సమయంలో పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి ఉంచాలని ఆదేశించామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉండేలా, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనెలా చర్యలు తీసుకున్నామని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికి కనీసం ఒక గంట ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని అవగాహన కల్పించామని అన్నారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పరీక్షా కేంద్రాల్లో అనుమతించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్, డీఈఓ అశోక్, డీపీఓ శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, మున్సిపల్ కమిషనర్లు జాదవ్ కృష్ణ, గంగాధర్, ఉమా మహేశ్వర్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



పరీక్షా కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్



**విజేత మెదక్ :** మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. మంగళవారం రామాయంపేట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను జిల్లా కలెక్టర్ సందర్శించి, అక్కడ ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలోని సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండేలా అధికారులకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా పరిధిలో మొత్తం 28 ఇంటర్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, పరీక్షల పారదర్శకతను నిర్ధారించామని చెప్పారు. విద్యార్థులకు త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, అవసరమైన మెడికల్ కిట్లు వంటి అన్ని ప్రాథమిక సౌకర్యాలను కల్పించామని పేర్కొన్నారు. అలాగే ప్రశ్నాపత్రాల రవాణా కోసం ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకుని, ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రజనీ, కళాశాల సిబ్బంది మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సిద్దిపేట పోలీసుల సత్తా






విజేతలను అభినందించిన పోలీస్ కమిషనర్

**విజేత, సిద్ధిపేట ప్రతినిధి :** సిద్దిపేట 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలు మరియు స్పోర్ట్స్ మీట్ 2026లో అద్భుత ప్రతిభ కనబరిచిన సిద్దిపేట జిల్లా పోలీస్ అధికారులను, సిబ్బందిని పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడల్లో సిద్దిపేట పోలీస్ యూనిట్ నుండి మొత్తం 9 మంది పోలీస్ సిబ్బంది వివిధ విభాగాల్లో పోటీపడి, తమ ప్రతిభతో జిల్లాకు కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చారు. మొత్తం 12 పతకాలను సాధించి సిద్దిపేట పోలీస్ శాఖ సత్తాను రాష్ట్ర స్థాయిలో చాటారు.

**పతకాల వివరాలు:**

**బంగారు పతకాలు:** 3

రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ రోహిత్, 2.సబ్ ఇన్స్పెక్టర్ అంజయ్య, 3.కానిస్టేబుల్ డి. రాజు.

**వెండి పతకాలు:** 2,1.డి లక్ష్మణ్, 2. జె. రాజు.

కాంస్య పతకాలు 7

**మొత్తం పతకాలు:** 12

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్ మాట్లాడుతూ. విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఉన్నప్పటికీ, క్రీడల పట్ల మక్కువతో కష్టపడి సాధన చేసి పతకాలు సాధించడం గర్వకారణమని కొనియాడారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి మరియు క్రమశిక్షణకు దోహదపడతాయని పేర్కొన్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు రాబోయే రోజుల్లో పోలీస్ శాఖ పరంగా పూర్తి సహకారం ఉంటుందని, భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎ ఆర్ సుభాష్ చంద్రబోస్ , ఇన్స్పెక్టర్లు కిరణ్ , శ్రీధర్ గౌడ్ పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలు పగడ్బందిగా నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు




**విజేత,సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 నిర్వహణ గురించి చీఫ్ సూపరిడెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.**

జిల్లాలో మార్చి 14 వ తేదీ నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు 82 సెంటర్ లో పదవ తరగతి పరీక్షల నిర్వహిస్తున్నట్లు జిల్లాలో మొత్తం 15358 విద్యార్థులు అందులో బాలురు 7700, బాలికలు 7637, తో పాటు ప్రవేట్ విద్యార్థులు 21 పరీక్ష రాయనున్నారు. నిర్వహణ కోసం చీఫ్ సూపరిడెంట్ 82, డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు 82, కస్టోడియన్స్ ఆఫీసర్ లు 9 నియమించినట్లు తెలిపారు. 82 కేంద్రాల్లో వాష్ రూమ్స్ క్లీనింగ్, డ్రింకింగ్ వాటర్ సౌకర్యం, సెంటర్ లో ఏఎన్ఎం మెడికల్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చీఫ్ సూపరిడెంట్లు మీరు విధులు నిర్వహించే సెంటర్ లో అన్ని వసతులు ఉన్నాయని చెక్ చేసుకోవాలని సీసీ కెమెరాలు తప్పనిసరి, అన్ని గదుల్లో వెలుతురు వచ్చేలా ట్యూబ్ లైట్లు అమర్చుకోవాలని, పర్నిచర్ కొరత లేకుండా చూసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నుండి సెంటర్ వచ్చేందుకు బస్సు సౌకర్యం కల్పించి పరీక్ష సమయానికి గంట ముందే సెంటర్ కి చేర్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఏ సెంటర్ లో సైతం మాల్ ప్రాక్టీస్ జరగకుండా పగడ్బందిగా ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. సెంటర్ పరీక్ష నిర్వహించే పూర్తి బాధ్యత చీఫ్ సూపరిడెంట్ మాత్రమే అని పరీక్ష నిర్వహించే ఇన్విజిలేటర్ కు శిక్షణ అందించాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష పత్రాలను స్ట్రాంగ్ రూమ్ నుండి సెంటర్ లకు, పరీక్ష పూర్తయ్యాక పేపర్ లను పోలీస్ అధికారుల సమక్షం లో ఎస్కార్ట్ సహాయంతో తీసుకెళ్లాలని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు - 2026 బోర్డ్ ప్రతి రూమ్ లో పరీక్ష రాసే విద్యార్థులు కు సమయం తెలపాలని సెంటర్ కి పరీక్ష సమయానికి కంటే 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు మినహాయింపు కల్పించినట్లు తెలిపారు. అందరూ అధికారులు సమన్వయంతో పనిచేసి విధులు ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే ప్రతి పరీక్ష కి నిర్వహణ 3, 4 రోజుల గ్యాప్ ఉన్నందున చదువుకోడానికి స్కూల్ కి వచ్చే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ ప్రక్రియ సైతం వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. పిఎం- శ్రీ లో ఎంపిక చేసిన పాఠశాలలో మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, సెక్టోరల్ అధికారి రామస్వామి తదితరులు ఉన్నారు.

# మా గ్రామాన్ని ప్రగతి పథంలో నడవడానికి సహకరించాలని కలెక్టర్ ను కోరిన సర్పంచ్!!





**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద గొట్టిముక్ల గ్రామ సర్పంచ్ నవీన్ మరియు పాలకవర్గం సభ్యులు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిశారు. అనంతరం గ్రామ సర్పంచ్ నవీన్ జిల్లా కలెక్టర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో చేపట్టబోయే అభివృద్ధి పనులను కలెక్టర్ కు వినతి పత్రంలో అందజేశారు. వీలు చూసుకుని మా గ్రామానికి ఒకసారి సందర్శించండి అని కలెక్టర్ ను కోరారు. తప్పకుండా మీ గ్రామానికి వస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొట్టిముక్ల గ్రామఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు సభ్యులు భేరి సాయికుమార్, కళ్ళ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలి

### చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి కవిత దేవి



**విజేత,చొప్పదండి :** విద్యార్థులు మంచి లక్షణాలు అలవర్చు కొని, ఎలాంటి చెడు వ్యాసనాలకు బానిస కాకుండా తమను తము కాపాడుకుంటూ విద్య లో ముందజలో ఉండాలని జిల్లా చైల్డ్ ప్రొటాక్షన్ యూనిట్ అధికారిని కవిత దేవి అన్నారు. మండల పరిధిలోని వెదురుగట్ట గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థిని, విద్యార్థులకు తమ భద్రత పై అవగాహన కల్పించాలనే లక్ష్యం తో సన్నిహిత అనే కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా హాజరైన డీసీపీయు అధికారిని కవిత దేవి విద్యార్థులను ఉద్ద?శించి మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యాసనాలకు అలవాటు కాకుండా విద్య పైన దృష్టి ని కేంద్రికరించి చదువుకోని రానున్న రోజుల్లో ఉన్నత విద్యలు మరెన్నో చదువు కోవాలని అన్నారు. సమాజం లో విద్యార్థుల పై జరుగుతున్న అరాచకాలను వివరించారు. విద్యార్థులు ఈ వయస్సులో తమ భద్రత ను గుర్తు చేశారు. ఏవైనా అలాంటి సంఘటన ఎదురైతే పాఠశాల ఉపాధ్యాయులకు, మీ తల్లితండ్రులకు చెప్పాలన్నారు. విద్యర్థి దశనే జీవితం లో ముఖ్యమని ఇప్పటి నుండే ఉన్నత చదువుకు దిశ నిర్దేశం ఏర్పడుతుందని అన్నారు. తినేజీ పిల్లలపై పడే ప్రభావలను గుర్తు చేశారు.విద్యార్థి దశలో విద్యార్థులు ఎలా ఉండాలో వివరించారు.విద్యార్థులు క్రమశిక్షణ తో ఉండలని అన్నారు. బాల్యవివాహలకు దూరంగా ఉండలని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఐసిడిస్ సూపర్ వైజర్ నాశ్రత్, గ్రామ సర్పంచ్ పెంచాల శ్రీనివాస్,గ్రామ ఉపసర్పంచ్ సమత, వైద్యులు సురేందర్, సిహెచ్ఓ వెంకటస్వామి,గ్రామ ఎన్ మ్ లక్ష్మి, ఐకేపి సిఎలు కార్తీక,లావణ్య, అంగన్వాడీ టీచర్స్ రమ, లక్ష్మి నర్సమ్మ, జమున, కమల తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయండి

### చొప్పదండి ఎమ్మెల్యే మేడివల్లి సత్యం



**విజేత,చొప్పదండి :** చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని ఇంటర్మీడియట్ విద్యార్థు లు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరుకుంటున్నట్లు డాక్టర్ మేడిపల్లి సత్యం విజేత పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసి చూపించే సమయం ఇదే అని మీ మీ జ్ఞానాన్ని మీ మీద మీకున్న నమ్మకాన్ని పరీక్షించుకొనే సమయం రానే వచ్చిందని పరీక్షలను రాయడానికి మనోధైర్యంతో ముందడుగు వేయాలని అన్నారు అలాగే ఇన్ని రోజుల కష్టానికి తగిన ఫలితం దక్కబోతుందని మీప్రిపరేషన్ మీద ఎటువంటి అధైర్యానికి లోను కాకుండా ఈ పరీక్షల్లో సాధించబోయే గెలుపు మీరు భవిష్యత్తులో సాధించబోయే ఎన్నో విజయాలకు మొదటి మెట్టు అని ఇంటర్మీడియట్ తరగతి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు

# మూడు రోజులు మిషన్ భగీరథ వాటర్ సప్లై లో అంతరాయం



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో మూడు రోజుల పాటు అంతరాయం ఏర్పడనుంది. ఇచ్చోడ మండలంలోని ప్రధాన పంప్ హౌస్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతినడంతో ఫిబ్రవరి 24 నుంచి 26 వరకు నీటి సరఫరా నిలిచిపోతుందని అధికారులు తెలిపారు. దీని ప్రభావం బజార్ హత్నూర్, గుడిహత్నూర్, ఇచ్చోడ, సిరికొండ (బి) మండలాల పలు గ్రామాలపై పడనుంది. సంబంధిత సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని అధికారులు కోరారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు వేగంగా కొనసాగుతున్నాయని, పనులు పూర్తయ్యగానే సరఫరాను పునరుద్ధరిస్తామని ఆదిలాబాద్ గ్రిడ్ విభాగం కార్యనిర్వాహక అభియంత కార్యాలయం వెల్లడించింది.

# నూతన కౌన్సిలర్లను ఘనంగా సన్మానించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర





**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసి గెలుపొందిన కౌన్సిలర్‌లను సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఈ కార్యక్రమంలో సండ్ర మాట్లాడుతూ అధికార పార్టీ ఎన్నో అడ్డంకులు సృష్టించినా ధైర్యంగా పోరాడి విజయం సాధించిన ఆరుగురు కౌన్సిలర్‌లను ఆయన శాలువాలు కప్పి అభినందించారు. గెలుపు అంచుల వరకు చేరుకుని స్వల్ప తేడాతో ఓడిన అభ్యర్థులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఓటమికి నిరాశ జూచెందకుండా మరింత కష్టపడి పనిచేయాలని, రాబోయే రోజుల్లో మనమే అధికారంలోకి వస్తామని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ రోడ్డు పనులు పూర్తి చేయండి "సారూ"...

### బిచ్కుందలో దుమ్ము, ధూళితో అనారోగ్య బారిన పడుతున్న ప్రజలు

### నత్త నడకన సాగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులు.. రెండు ఏళ్లయిన పూర్తికాని వైనం..



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద పట్టణంలోని సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తికాకుండా మధ్యలోనే అర్ధరాంతంగా ఆగిపోయింది. దీంతో ప్రజలు దుమ్ము, ధూళితో అనారోగ్య బారిన పడుతున్నారు. నియోజకవర్గంలోని బిచ్కుంద, పిట్లం, మద్నూర్ మండల కేంద్రాలకు సెంట్రల్ లైటింగ్ పనులు చేయడానికి నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు ఒక్కటి కూడా నిర్మించలేదు. కేవలం బిచ్కుందలో మాత్రమే పనులు ప్రారంభమై రెండేళ్లు అవుతున్న నత్త నడకన కొనసాగుతున్నాయి. ఈ రహదారిపై ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో రోడ్డుపై దుమ్ము, ధూళి ఎక్కువై వ్యాపారవేత్తలు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు, ప్రయాణికులు అనారోగ్య బారిన పడుతున్నారు. ఈ రహదారిపై ప్రయాణించాలంటే సాహసం చేయాల్సిందే. ఎవరు అనారోగ్యం బారిన పడక ముందే సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మి కాంతారావు స్పందించి వెంటనే సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తలెవ్వరు భయపడాల్సిన అవసరం లేదు మీ వెంట నేనున్నా: మాజీ ఎమ్మెల్యే షిండే

### పిట్లంలో బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

### తన స్పీచ్ తో కార్యకర్తలలో నూతన జోష్ నింపిన మాజీ ఎమ్మెల్యే షిండే



**విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సిటీ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ జుక్కల్ నియోజకవర్గ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండేను పాల్గొన్నారు. అనంతరం ఆయన స్పీచ్ తో కార్యకర్తలలో నూతన ఉత్సవాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా కార్యకర్తల జోలికి వచ్చిన, మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. తమ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. నాగమడుగు ఎత్తిపోతల పథకం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు అర్ధాంతరంగా మధ్యలో పనులు ఆగిపోయాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఒక్క మండలంలో కూడా సెంట్రల్ లైటింగ్ పనులు ఇప్పటివరకు పూర్తి చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రజలను మభ్యపెడుతూ, భయాందోళనలకు గురి చేస్తూ ఎన్నికల్లో విజయం సాధిస్తున్నారే తప్ప, నిజాయితీగా గెలవడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఆయనను జుక్కల్ నుండి తరిమి కొడతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఘనవిజయం సాధిస్తుందని, కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని మీ వెంట నేను ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో బాలిక మృతి



**విజేత, చేవెళ్ల :** అడవి పందుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు వేసిన విద్యుత్ కంచె తగిలి తమ్ముడి కూతురు మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మిర్జాగూడ గ్రామానికి చెందిన ఇబ్రహీంపల్లి యాదయ్య - అనిత దంపతులకు కుమార్తె వర్షిణి (07), కుమారుడు రుత్విక్ (05) ఇరువురు సంతానం. పెద్దమ్మ మౌనికతో కలిసి పొలం వద్దకు వెళ్లారు. కాగా ఇద్దరు పిల్లలు ముందుగా పరుగెత్తారు. అడవి పందుల నుంచి మొక్కజొన్న పంటను కాపాడుకునేందుకు పెదనాన్న మల్లేష్ వేసిన విద్యుత్ కంచె వీరికి తగిలింది. విద్యుత్ షాక్ గురైన ఇద్దరు పిల్లలకు విద్యుత్ షాక్ తగిలింది. ఇది గమనించిన పెద్దమ్మ మౌనిక పరిసర ప్రాంత రైతుల సహాయంతో చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఐతే అప్పటికే వర్షిణి (07) మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. గాయాలైన రుత్విక్ ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ నగరంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతి చెందిన బాలిక వర్షిణి చేవెళ్ల పట్టణ కేంద్రంలోని నవచైతన్య ప్రైవేట్ స్కూల్లో యూకేజీ చదువుతుంది.

# 12వ వార్డులో సానిటైజేషన్ పనుల పూర్తి



**విజేత/పరకాల :** పరకాల పట్టణంలో నీ 12వ వార్డు ఆకుల వాడ లో కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ దగ్గరుండి కాలనీలో సాని టైజేషన్ పనులను పూర్తి చేపించి వార్డులో ఇంకేమైనా సమస్యలు ఉన్నాయ అని వార్డు ప్రజలను అడిగి తెలుసుకొని సమస్య పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకల పవన్ ,రహీం పాషా, జూపాక టోనీ పాల్గొన్నారు

# తమకు పట్టాపాస్ పుస్తకాలు జారీ చేయాలని బాధితుల వేడుకోలు





**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జమాల్ పూర్ గ్రామ శివారులోని 39 వ సర్వే నెంబర్ లో గత 30 సంవత్సరాల క్రితం పంపాడ్ గ్రామానికి చెందిన తుకమ్మ 3.5 ఎకరాలు,మణెమ్మ 1 ఎకరం కొనుగోలు చేసి సాగుచేసుకుంటున్న భూమికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జారీచేసిన పట్టా పాస్ బుక్ లు తప్ప తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ప్రవేశపెట్టిన అనంతరం ఇప్పటివరకు నూతన పట్టా పాస్ బుక్ లు జారీ చేయలేదని అందుకు గల కారణాలను తెలుసుకోగా గతంలో ఉన్న విఆర్వో లు,రెవెన్యూ అధికారుల తప్పిదం,కాసులకు కక్కుర్తి పడడం వల్ల 39 వ సర్వే నెంబర్ లో భూములను అసలు కంటే 113 ఎకరాలు ఎక్కువ ఉన్నట్లు చూపించి సబ్ రిజిస్టర్ లు రెండు మూడు సార్లు రిజిస్ట్రేషన్ చేయడం అప్పటి తహశీల్దార్ ప్రొసీడింగ్ జారి చేశారని తెలిసి పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నప్పటికి తమకు న్యాయం జరగలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు నూతన పట్టా పాస్ బుక్ లు జారీ చేయాలని వేడుకుంటు మంగళవారం తహశీల్దార్,నాయబ్ తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు వినతిపత్రాన్ని అందించారు.

# పసిపాపను చంపిన వ్యక్తిపై మర్డర్ కేసు చేసి కఠినంగా శిక్షించాలి

### గణపురం రజక సహకార సంఘం నాయకుల నిరసన ర్యాలీ



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులస్తురాలు గుడిలోకి వచ్చారని చంద్రకళ కుటుంబం పై దాడి చేసి రెండు నెలల పసిపాపను కాలుతో తన్ని పాప చనిపోవడానికి కారణమైన రెడ్డి కులానికి చెందిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేస్తూ చనిపోయిన పాపకు నివాళులర్పిస్తూ, కొవ్వొత్తులతో ర్యాలీని నిర్వహించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన రజక కుల సంఘం నాయకులు.ఇలాంటి దాడులు మరి ఎక్కడ కూడా జరగకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని కుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణపురం రజక సహకార సంఘం నాయకులు వైనాల వెంకటేశ్వర్లు, పసునూటి వెంకన్న, ఎన్నిండ్ల సమ్మయ్య, వైనాల భాస్కర్, పసునూటి రాజు, నేరెళ్ల సారయ్య, సభ్యులు పసునూటి శంకర్, నేరెళ్ల శంకర్, ఎన్నిండ్ల శంకర్, పసునూటి రాజు,ఎన్నిండ్ల శ్రీకాంత్, వైనాల లింగయ్య, పసునూటి మొగిలి, పసునూటి సాయి తేజ, మామిడి అజయ్, కాశీ మల్లు, రాచర్ల శంకర్ పాల్గొన్నారు.

# రజకులపై దాడి చేస్తే ఊరుకోం

### రజక సంఘం మండల అధ్యక్షుడు పాండ్యాల రాజు



**విజేత,తరిగొప్పుల :** రజక కులస్తులపై దాడులు పెరిగిపో తున్నామని తరిగొప్పుల మండల రజక సం ఘం అధ్యక్షుడు పాండ్యాల రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాజాగా నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మెర మల్లికార్జున స్వామి బ్రహో త్సవాల సందర్భంగా రజక కులస్తులను కిం చపరచడమే కాకుండా, రెండు నెలల పసికం దును బలి తీసుకున్నారని వాపోయారు. ఈ ఘటనలో నిందితులను తక్షణమే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. పెద్ద కుల మనే అహంకారంతో విర్రవీగిపోయి రెండు నెలల చిన్నారిని తన్నడం దారుణమన్నారు. పోలీసులు త్వరగా నిందితులను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రజకులమంతా ఏకమై ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు.

# ఇసుక మరియు మట్టి ని అపండి



**విజేత కృష్ణ :** కృష్ణ మండలంలోని ముడుమాల్ గ్రామం లో అక్రమంగా ఇసుక మరియు ఎర్ర మట్టి ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టరాజ్యం గా విచ్చలవిడిగా పగలు రాత్రి తేడా లేకుండా కొడుతున్నారు అని అ గ్రామ రైతులు తెలిపారు అధికారులు చూసి కూడా చూడకుండా ఉన్నారు అని అందుకే జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశామని వారు తెలిపారు

# పెన్షనర్ల బకాయిలకై 20 వేల కోట్లు కేటాయించాలి

### వయో వృద్ధులైన పెన్షనర్ల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యతే

### ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి మేరిఏసుపాదం





**విజేత ఖమ్మం :-** 2024మార్చి నుండి ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిల చెల్లింపులకై రానున్న బడ్జెట్ లో ఇరవై వేల కోట్లు కేటాయించాలని ఎస్జిపిఏటి రాష్ట్ర కార్యదర్శి విమేరిఏసుపాదం డిమాండ్ చేసారు. పెన్షనర్ల బకాయిలు, పెన్షనర్లకు నగదురహిత వైద్యసేవలు, పెండింగ్ డిఆర్ మంజూరు, వెల్ నెస్ సెంటర్లలో మెరుగైన వైద్యసేవలు తదితర డిమాండ్స్ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) పిలుపు మేరకు మంగళవారం నాడు రెండోరోజు దీక్షలను మేరిఏసుపాదం ప్రారంభించి మాట్లాడారు. ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్ల రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పెన్షనర్ల వరుస మరణాలకు ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయం అన్నారు. రెండోరోజు మహిళా పెన్షనర్లు నిరాహార దీక్షలో కూర్చొనగా పెద్దసంఖ్యలో పెన్షనర్లు హాజరయ్యారు. పెన్షనర్ల న్యాయమైన సమస్యలు సత్వరం పరిష్కరించాలని, పెన్షనర్ల బకాయిల చెల్లింపునకై బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, ఉద్యోగ విరమణ బకాయిలు అందక పదుల సంఖ్యలో పెన్షనర్లు మరణించారని, ప్రభుత్వం తక్షణం స్పందించాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు రంజాన్, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు పి. నాగిరెడ్డి,జిటిఏ నాయకులు నాగయ్య, టాప్రా నాయకులు రవికుమార్ తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ముందుగా ఈమధ్య కాలంలో పెన్షన్ బకాయిలు రాక మరణించిన పెన్షనర్ల చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. వయోవృద్ధులైన సీనియర్ పెన్షనర్లు కూతురు కృష్ణమూర్తి (80),కల్వకుంట్ల హనమంతరావు(75),పసుమర్తి రామచంద్రరావు (76) పెన్షనర్ల రిలేనిరాహార దీక్షలకు సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో రాయలరవికుమార్, విద్యాసాగర్,, కృష్ణకుమారి,పెదమళ్ళసత్యనారాయణ,రామకోటేశ్వరరావు, రాధాకృష్ణ మూర్తి, ప్రసాదరావు, సుధాకర్, లక్ష్మసుజాత, అంజలి, అన్నమ్మ, ఉషారాణి, ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# చండి గ్రామంలో ఘనంగా మల్లన్న స్వామి జాతర ఉత్సవాలు.!

### యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చండి గ్రామంలో ఆదివారం నుండి అంగరంగ వైభవంగా మల్లన్న జాతర ఉత్సవాలను ప్రతి ఏటా మాదిరిగా నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమముల వివరాలు ఆదివారం రోజున గంగకు పోవుట, సోమవారం మల్లన్న కళ్యాణం, మంగళవారం నాగవెల్లి, బుధవారం ఎల్లమ్మ బోనాలు, ఒగ్గు కథలు ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు ఎంచర్ల మల్లేష్ యాదవ్, ఎంచర్ల ఆంజనేయులు యాదవ్, ఎంచెర్ల రాజశేఖర్ యాదవ్, అల్లం రమేష్ యాదవ్, రాజ్యం ఆంజనేయులు యాదవ్, చిందిగారి మల్లేష్ యాదవ్, అల్లం రమేష్ యాదవ్, ఎంచెర్ల రాములు, రాజ్యం నర్సింలు, రాజ్యం ఆంజనేయులు, రాజ్యం హనుమంతు యాదవ్,గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించాలి

### సబ్జెక్ట్ నిపుణులతో రికార్డుల పరిశీలన

### టేక్మాల్ ఎంఈఓ సుజాత





**విజేత, పాపన్నపేట :** విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు సాధించే దిశగా టీచర్లు కృషి చేయాలని టేక్మాల్ మండల ఎంఈఓ పి సుజాత పిలుపునిచ్చారు. మంగళవారం పాపన్నపేట, టేక్మాల్ కేజీబీవీ పాఠశాలల్లో ఆమె సబ్జెక్ట్ నిపుణులతో కలసి రికార్డులు వరిశీలించారు.ఈ సంధర్భంగా మాట్లాడుతు వార్షిక ప్రణాళికను అమలు పరిచే దిశలో, తరగతి వారిగా, కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించాలని అన్నారు. వదో తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలని కోరారు.ముఖ్యంగా కేజీబీవిలలో డ్రాపౌట్స్,నిరుపేద బాలికలు చదువుతున్నందున, వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు.

**విద్యార్థినులకు రుచికరమైన ఆహరం ఇవ్వాలని కోరారు.**

విద్యార్థుల ఆరోగ్యంపై తగిన శ్రద్ధ వహించాలని చెప్పారు. సీఆర్టీల లెస్సన్ ప్లాన్లు,పాఠ్యాంశ బోధన తీరును పరిశీలించారు.ఆమె వెంట పాఠ్యాంశ నిపుణులు మంగ నర్సింలు, జ్యోతి, సిద్దిరాములు, శ్రీకాంత్, సత్యనారాయణ,ఎస్ఓలు బాల లక్ష్మి, బాలమణి తదితరులు ఉన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన బూడిద రాంరెడ్డి



**విజేత, ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఈదమ్మ ఆలయ నిర్మాణానికి రాయపోల్ గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం సహకారంతో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు 50వేల రూపాయలను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం, బిఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు, పోచారం వార్డు సభ్యులు గొరిగే రమేష్, ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీపతి, పల్లపు శ్రీనివాస్, రవి, రాజు, జగన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బావిలో దూకి యువకుడు ఆత్మహత్య



**విజేత : చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని కొండాపూర్ గ్రామం లో విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే పోలీసులు తెలిపిన కథనం మేరకు 23 తేదీ సోమవారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో ఇంటి నుండి వెళ్లిపోయిన కొండాపూర్ గ్రామానికి చెందిన దురిశెట్టి రమేష్, 24 సంవత్సరాల యువకుడు తిరిగి ఇంటికి రాలేదు.24వ తేదీ మంగళవారం ఉదయం దాదాపు 9:30 గంటల ప్రాంతంలో కొండాపూర్ నుండి నవాబ్ పేట వెళ్లేదారిలో ఒక బావి వద్ద ఆ వ్యక్తి యొక్క బండి కనిపించగా బావిలో వెళ్లి చూడగా కనిపించకుండా పోయిన వ్యక్తి యొక్క చెప్పులు బావిలో తేలుతూ కనిపించాయి.అందులో వెతికి చూడగా కనబడకుండా పోయిన రమేష్ శవం దొరికింది.గత 15 రోజులుగా రమేష్ తీవ్ర మనస్తాపం చెంది జీవితంపై విరక్తితో బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా మృతుని సోదరుడు దురిశెట్టి మహేష్ వచ్చిన దరఖాస్తు పై రమేష్ శవం పై శివ పంచనామా చేసి పోస్టుమార్టం కొరకు కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్.ఐ. పృథ్వీధర్ గౌడ్ తెలిపారు .

# జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ ఆధ్వర్యంలో నెన్నెలలో 'ఆత్మ' డివిజన్ స్థాయి సమావేశం



**విజేత బెల్లంపల్లి :**నెన్నెల మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ 'ఆత్మ' ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డివిజన్ పరిధిలో చేపట్టబోయే శిక్షణ కార్యక్రమాలు, బడ్జెట్ కేటాయింపులు అభివృద్ధి కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించడం, పంటల దిగుబడి పెంపు, సాంకేతిక పరిజ్ఞానం విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సలహా సంఘం సభ్యులకు 'ఆత్మ' పథకం అమలు విధానాన్ని వివరించారు. ఈ సమావేశంలో భీమిని డివిజనల్ సహాయ వ్యవసాయ సంచాలకులు సురేఖ, డివిజన్ వ్యవసాయ అధికారులు సృజన, ప్రశాంత్, వీరన్న, యమున దుర్గ, ఉద్యానవన అధికారి అరుణ్, పశుసంవర్ధక శాఖ అధికారి శ్వేతా, మత్స్య శాఖ అధికారి భవ్య శ్రీ బిఎఫ్ఎసి కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సభ్యులు పలు సూచనలు అందజేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే రైతులకు పథకాల పూర్తి ప్రయోజనం అందుతుందని జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ పేర్కొన్నారు. రైతు కేంద్రంగా అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**విజేత,, పినపాక :** సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేద కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసా అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం పేదలకు విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ శిరీష, సెక్రటరీ చంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు ...



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** జిల్లాలొ ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామ 11వ వార్డు సభ్యులు బరిగెల స్వామి తండ్రిగారైన కొమ్మాలు మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆర్థిక సాయం అందించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం పున్నెలు నుంచి పంథిని రైతుల కోసం రోడ్డు పనులు జరుగుతుండగా స్థానిక నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే నాగరాజు ఎమ్మెల్యే వెంట స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట్ట మహేష్ గౌడ్, జేబీఎం జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాయపురం సాంబయ్య, బండి మహేందర్, మండల యూత్ అధ్యక్షుడు కత్తి సుధీర్ గౌడ్, యాకర సాంబయ్య, సమ్మెట రాజు, చిర్ర శ్రీనివాస్, మేకల సుధాకర్, బరిగెల ప్రసాద్, మేకల ప్రశాంత్, గద్దెల సుధాకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు...

# రూ. 547 కోట్ల సైబర్ క్రైమ్ కేసులో పురోగతి సాధించిన సత్తుపల్లి పోలీసులు

### కీలక ప్రధాన నిందితుడు అరెస్ట్.



**విజేత, సత్తుపల్లి :** రూ.547 కోట్ల విలువైన భారీ సైబర్ క్రైమ్ మోసం కేసులో కీలక పురోగతి నమోదైంది. ఈ కేసులో ప్రధాన నిందితులలో ఒకరైన ఉడతనేని వికాస్ చౌదరిని సత్తుపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ వెల్లడించారు. అలాగే ఈ కేసుతో సంబంధం ఉన్న మరో 13 మందిని న్యాయస్థానం రిమాండ్‌కు పంపినట్లు ఆమె తెలిపారు. ఈ భారీ ఆర్థిక మోసానికి సంబంధించి దర్యాప్తు క్షేత్ర స్థాయిలో కొనసాగుతోందని, ఇప్పటివరకు సేకరించిన ఆధారాల ఆధారంగా నిందితుల పాత్రపై లోతైన విచారణ చేపడుతున్నామని ఏసీపీ వసుంధర యాదవ్ పేర్కొన్నారు. ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశముందని, అవసరమైతే మరిన్ని అరెస్టులు కూడా జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు. రూ.547 కోట్ల విలువైన భారీ సైబర్ క్రైమ్ మోసం కేసులో కీలక పురోగతి నమోదైంది. ఈ కేసులో ప్రధాన నిందితులలో ఒకరైన ఉదతనేని వికాస్ చౌదరిని సత్తుపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ వెల్లడించారు. అలాగే ఈ కేసుతో సంబంధం ఉన్న మరో 13 మందిని న్యాయస్థానం రిమాండ్‌కు పంపినట్లు ఆమె తెలిపారు.

# గ్రామీణ పేదల సంఘం (ఓ పి డి ఆర్ )తెలంగాణ శాఖ మీడియా సమావేశం

డి. విజయేశీదర్ రావు,

జనరల్ సెక్రటరీ తెలంగాణ ఓపిడిఆర్.

**విజేత ఖమ్మం :-** ఓపిడిఆర్, గ్రామీణ పేదల సంఘం తెలంగాణ శాఖలు నిర్వహించిన పత్రిక సమావేశానికి హాజరైన మీడియా మిత్రులకు కృతజ్ఞతలు ఖమ్మంజిల్లా వెలుగుమట్ల గ్రామంలో గత 12 సంవత్సరాలుగా భూదానభూమిలో భూదానబోర్డువారు ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆధారంగాను, హైకోర్టు ఆ భూమిలో పేదలు ఇళ్లు కట్టుకోవచ్చని ఇచ్చిన ఆర్డర్లు ఆధారంగాను నివాసాలు ఏర్పరచుకుని సుమారు వేయిమంది అక్కడ నివసిస్తున్నారు. అయినా వారికి కనీస నీటివసతి, కరెంటు వంటి సౌకర్యాలు లేవు. ఈ మేరకు సౌకర్యాలు కల్పించవలసిందిగా కోర్టులు తీర్పులు ఇచ్చినప్పటికీ రెవిన్యూ అధికారులు పోలీసులు ఈ ప్రజలను ఆక్రమణదారులుగా చిత్రిస్తూ వారి ఇండ్లను కూల్చివేయటానికి అనేకమార్లు దాడులు చేశారు. ఖాళీ చేసి వెళ్ళమని బెదిరించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పోలీసులు, ప్రభుత్వ అధికారులు కలిసి ఈవిధమైన దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓపిడిఆర్ జస్టిస్ చంద్రకుమార్ నేతృత్వంలో 10 మంది ప్రజాసంఘాల నాయకులతో ఒక నిజ నిర్ధారణ కమిటీని ఏర్పరచింది. వారు 17-2-2026న వెలుగుమట్ల- వినోబా నవోదయ కాలనీ ప్రజలను కలిసి ఒక నివేదికను తయారు చేసారు. ఆ నివేదికను వివరించాటానికి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయటం జరిగింది. అయితే ఈరోజు రోజు ఉదయం నుండి ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, వెయ్యి మందికి పైగా పోలీసులు కాలనీపై దండెత్తి కాలనీలోని ఇళ్లను కూల్చివేస్తున్నారు. 12 సంవత్సరాలుగా నివాసముంటున్న ప్రజలు గోడున విలపిస్తూ ప్రతిఘటిస్తున్నప్పటికి పాశవికమైన పశుబలంతో ప్రభుత్వం కాలనీని తుడిచివేసే ప్రయత్నం చేస్తున్నది.

**ఈ దారుణాన్ని వెంటనే ఆపవలసిందిగా అటు న్యాయస్థానాన్ని, ఇటు రెవిన్యూ మినిస్టరు ని కలవటం జరిగింది.**

మంత్రి తనకు ఈ విషయమేమీ తెలియదని తప్పుకో జూస్తున్నారు. కనీసం ఇప్పుడైనా ఈరోజు కూల్చివేతలను నిలిపి వెంటనే ఇళ్లు కోల్పోయిన వారికి వసతి కల్పించి అక్కడే వారికి తిరిగి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని, తగిన నష్టపరిహారం చెల్లించాలని ఒపీడీర్ డిమాండ్ చేస్తున్నది. నిజానిర్ధారణ కమిటీ నిర్ధారణలను మీముందు ప్రవేశపెడుతూ, ప్రజల సమస్యలకు ఆందోళనలకు మీడియా సహకారాన్ని అభ్యర్థిస్తూ ప్రజాతంత్రవాదులందరూ న్యాయమైన ప్రజాఉద్యమానికి మద్దతు తెలియ జేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాము. నిజ నిర్ధారణ కమిటీ.

# తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగు మట్ల భూములు స్వాధీనం

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఆక్రమణదారుల సామాగ్రి అంబేద్కర్ భవనంలో భద్రపర్చాం.

వెలుగుమట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై మీడియా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్.




**విజేత ఖమ్మం :** తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెలుగు మట్ల భూదాన్ భూములలో అక్రమ కట్టడాల తొలగింపుపై లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావుతో కలిసి మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ**

1953 లో కలవల రాజా రామారావు సర్వే నెంబర్ 147, 148,149 లో 31 ఎకరాల 7 గుంటల భూమి భూదాన్ ఉద్యమంలో దానం చేశారని తెలిపారు. భూ దాన్ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని గమనించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ 2019 లో ఆక్రమణలు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం అర్బన్ తహసిల్దార్ జారీ చేసిన నోటీసులను హైకోర్టులో చాలెంజ్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారని, హైకోర్టు తహసిల్దార్ కు భూదాన్ భూముల అంశంలో జ్యూరిస్డిక్షన్ సరిపోదని తెలుపుతూ తహసిల్దార్ ఆర్డర్ పై స్టే ఇస్తూ పిటిషన్ దారులు ఎట్టి పరిస్థితుల్లో కూడా భూదాన్ భూమి స్వభావాన్ని మార్చడానికి వీలులేదని తెలుపుతూ తీర్పు ఇచ్చిందని తెలిపారు. కొర్లపాటి పరమేశ్వరి మరో 9 మంది పిటిషన్ దారులు కలిసి 2023 లో భూదాన్ భూములలో నిర్మించిన నిర్మాణాలను తొలగించకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్ దాఖలు చేశారని, దీనిపై హైకోర్టు స్పందిస్తూ కోర్టుకు సమర్పించిన పట్టా వివరాలు సరిగ్గా లేవని, భూదాన్ భూములలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నట్లు దరఖాస్తు సమర్పించారని, పిటిషన్ దారులకు సంబంధించిన నిర్మాణాలను తొలగించవద్దని, నిర్మాణాలు లేకుండా మిగిలి ఉన్న భూమిలో ఎటువంటి కొత్త నిర్మాణాలు చేపట్టవద్దని స్టేటస్ కో జారీ చేసిందని అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞా బోర్డు నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టిందని, జనవరి 17, 2026 నాడు సంబంధిత పిటిషన్ దారులకు ఎటువంటి కేటాయింపులు చేయలేదని, 5 ఎకరాలు కేజీబీవీ పాఠశాలకు, 5 ఎకరాలు మోడల్ స్కూల్ కోసం మాత్రమే కేటాయింపులు చేసినట్లు తేల్చిందని అన్నారు. భూదాన్ భూములలో నివసిస్తున్న 308 ఆక్రమణదారులకు వెంటనే ఖాళీ చేయాలని జనవరి 17, 2026 న తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు నోటీసులు జారీ చేసిందని అన్నారు. వెలుగుమట్లలో కొంతమంది ఆక్రమణదారులు 2014 లో తమకు అలాట్మెంట్ వచ్చినట్లు కాగితాలు చూపిస్తున్నారని, రికార్డుల పరిశీలనలో ఎటువంటి అలాట్మెంట్ చేయలేదని తేలిందని తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు సర్వే నెంబర్ 147, 148, 149 లో 2023లో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల మేరకు రిట్ పిటిషనర్ ఆవుల శిరీష సంబంధించిన నిర్మాణాలు మినహాయించి మిగిలిన భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పోలీస్ అధికారుల సహాయంతో వెలుగుమట్ల భూదాన్ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం, హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసిన వారి నిర్మాణాలు మినహాయించి మిగిలిన అక్రమ నిర్మాణాలను తొలగింపు చేశామని అన్నారు. వెలుగు మట్ల భూదాన్ భూములలో ఎవరికి ఎటువంటి అలాట్మెంట్ ప్రభుత్వం చేయలేదని , ప్రభుత్వం ఏకపక్షంగా పేదల ఇండ్ల నిర్మాణాలు కూల్చి వేస్తున్నారని సామాజిక మాధ్యమాలలో వస్తున్న వార్తలలో వాస్తవం లేదని, పలు మార్లు రికార్డులు పరిశీలించి విచారణ చేసిన తర్వాత తెలంగాణ భూదాన్ బోర్డు ఆదేశాల మేరకు నేడు ఆక్రమణల తొలగింపు చేపట్టామని అన్నారు. జనవరి 17, 2026 నాడు తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆక్రమణదారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోమని తెలిపినందున, తెలంగాణ భూదాన్ యజ్ఞ బోర్డు ఆదేశాల మేరకు వెలుగుమట్ల భూ దాన్ భూములు ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడానికి నేడు చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. అట్టి భూములలో కేజీబీవీ, ఆదర్శ పాఠశాల నిర్మాణానికి సంబంధించి కేటాయించిన 10 ఎకరాలు కాకుండా ఎటువంటి కేటాయింపులు చేయలేదని, ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనం మాత్రమే చేసుకుందని, ఈ భూమి భవిష్యత్తులో ప్రజా ఉపయోగకరమైన కార్యక్రమాలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం నిరాశ్రయులైన వారికి కమ్మవారి సంఘంలో తాత్కాలిక వసతి ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ అన్నారు. భూదాన్ భూముల ఆక్రమణదారుల సామాగ్రి భద్రంగా అంబేద్కర్ భవనంలో స్టోర్ చేశామని, సంబంధిత ప్రజలు ఎక్కడికి ఆ సామాగ్రి తరలించాలంటే అక్కడికి తరలించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు.

**లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిసిపి ప్రసాద రావు మాట్లాడుతూ**

భూ దాన్ భూముల కేటాయింపు సంబంధించి ప్రజల నుంచి కొంతమంది అక్రమంగా డబ్బులు వసూలు చేసిన వారిపై కేసులు కూడా నమోదు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పాత్రికేయులకు ఉన్న పలు సందేహాలకు సమాధానాలు తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లలో చేసిందేమీ లేదు..!



అభివృద్ధి పనుల్లో శూన్యం..

ఎమ్మెల్యే నాయిని

**విజేత హన్మకొండ బ్యూరో ఛీఫ్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డబ్బు కోసం చేసే రాజకీయాలకే బీఆర్ఎస్ పరిమితమైందని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధిని కుంటుపడేసి, ఇప్పుడు విమర్శలనే ఆయుధంగా చేసుకుని జిల్లాల్లో జెమిని సర్కస్ మాదిరిగా పర్యటనలు చేస్తున్నారు" అని ఆయన అన్నారు. చేసిన పనులు లేకపోవడంతో రోజువారీ ఆరోపణలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. మూడు రోజులుగా మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తోంది. పదేళ్లలో చేయలేని వారు ఇప్పుడు పరిశీలన పేరుతో మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. దాదాపు పూర్తికావొచ్చిన దవాఖానను బయట నుంచే చూసి విమర్శలు చేయడం తగదని పేర్కొన్నారు. సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు విదేశాల నుంచి రానున్నందున కొంత జాప్యం సహజమని వివరించారు. వరంగల్ మాజీ నేతలకు ఎమ్మెల్యే సూటి ప్రశ్నలు సంధించారు ఉమ్మడి వరంగల్ జిల్లాను విభజించినప్పుడు కానీ, నిధుల కేటాయింపుల విషయంలో కానీ మీ నాయకులను ఎప్పుడైనా ప్రశ్నించారా? మీ కాలంలో జరిగిన అభివృద్ధి ఎంత, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఎంత అనే అంశంపై చర్చకు సిద్ధమా..?" అని సవాల్ విసిరారు. బినామీ పేర్లతో కోట్ల రూపాయలు కూడబెట్టిన నేతలు ఇప్పుడు పారదర్శకతపై మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. టెక్స్టైల్ పేరుతో అట్టహాసంగా ప్రకటించిన ప్రాజెక్టులు భూమి దశ దాటలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతోందని, రెండున్నరేళ్లలో తీసుకొచ్చిన పనులు ఎటువంటి అవకతవకలు లేకుండా సాగుతున్నాయని తెలిపారు. కాంట్రాక్టర్లపై కమిషన్ల ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. "సలహాలు ఉంటే ఇవ్వండి. ఎన్నికల వరకు రాజకీయాలు చేద్దాం. కానీ దాడుల రాజకీయాలను నేను ఎప్పుడూ ప్రోత్సహించలేదు" అని అన్నారు. పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను ఎన్నికల సమయంలో తప్పకుండా వచ్చి ఓటు హక్కును వినియోగించుకోండి. మీ ఓటు హక్కు వినియోగించుకోలేని పక్షంలో గూండాలు రౌడీలు రాజ్యమేలుతారని. చదువుకున్న విజ్ఞవంతులుగా మీరు సరైన సమయంలో రానున్న ఎన్నికల్లో నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు. ప్రజల తీర్పే తుది తీర్పు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు ,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,జిల్లా, మెంబర్ పల్లకొండ సతీష్,ఆలయ కమిటీ డైరెక్టర్ సతీష్,బ్లాక్ అధ్యక్షులు బంక సంపత్,లక్ష్మారెడ్డి,నాయకులు నలుబోల సతీష్,సుగుణాకర్ రెడ్డి,తడుక సుమన్, పున్నం, నాగరాజు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర శివారులో భారీ ఆపరేషన్










**విజేత ఖమ్మం :** వెలుగుమట్ల వినోబా నగర్ భూదాన్ భూముల్లో పేదల ఇండ్ల కూల్చివేతలు. నాలుగు జిల్లాల నుండి వేల మంది పోలీసుల మోహరింపు. రేవంతన్న, సీనన్న అని ఓటు వేసినందుకు తగిన శాస్తి అయిందంటూ కన్నీళ్లు పెట్టుకుంటున్న బాధితులు కవరేజ్ కోసం వెళ్తున్న మీడియా ప్రతినిధులను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్న పోలీసులు మీడియాకు అనుమతి లేదని పైనుంచి ఆదేశాలు ఉన్నాయంటున్న పోలీస్ అధికారులు. అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్నామని అర్ధంతరంగా వెళ్లిపోమ్మంటే తమ బ్రతుకు ఏంటని బాధితుల ఆవేదన పోలీసులను ప్రతిఘటించేందుకు కర్రలతో సిద్ధమైన నిర్వాసిత కాలనీ యువకులు.

# బౌరంపేట్ లో రెండు నెలల శిశువు అనుమానాస్పద మృతి







**అక్షర విజేత, దుండిగల్ :-** దుండిగల్ పరిధిలో బౌరంపేట్ లో హృదయ విదారక ఘటన వెలుగులోకి వచ్చింది. రెండు నెలల పసిబాలుడు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలోని స్పీడ్ సానరెల్లి ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న భవనంలో ప్రాథమిక సమాచారానుసారం, బాలుడి తల్లి శిశువు ఏడవకుండా ఉండేందుకు నోటిలో గుడ్డలు పెట్టి, కళ్లకు కట్టు కట్టి, అనంతరం కట్టెల పొయ్యిలో వేసి చంపిన తల్లి. సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాలుడి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటన చోటుచేసుకున్న భవన నిర్మాణ సంస్థ యాజమాన్యం విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నించిందనే ఆరోపణలు స్థానికుల నుంచి వస్తున్నాయి. అపార్ట్మెంట్ల విక్రయాలపై ప్రభావం పడుతుందనే ఆందోళనతో మీడియాను అనుమతించలేదని సమాచారం. దీనిపై యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది. ఇది కుటుంబ సమస్యల నేపథ్యంలో జరిగిందా? లేదా మానసిక ఆందోళన కారణమా? అనే కోణాల్లో పోలీసులు విచారణ చేపట్టారు. శిశువు మృతిపై పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం నిజానిజాలు వెలుగులోకి రానున్నాయి.

# మురికి కాల్వలో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాలి



**విజేత, గణపురం :** గణపురం మండలం అప్పయపల్లి గ్రామం గ్రామపంచాయతీ పరిధిలోని మురికి కాలువలు నిండి దుర్వాసనతో దోమలు అధికంగా చేరి ప్రజలకు రోగాలను కలగజేస్తున్నాయని ఉద్దేశంతో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎ ల్కపల్లి రమేష్ మురికి కాలువలలో నీరు నిల్వ ఉండకుండా గ్రామపంచాయతీ సిబ్బందితో కాలువలను శుభ్రం చేయిస్తూ దోమల నివారణకు దుర్వాసన రాకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మురికి నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.

# హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ!

విద్యుత్ శాఖ డి ఈ రాజనర్సు!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని చిన్నగొట్టిముక్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యుత్ శాఖ డి ఈ రాజ నర్స్ సహకారంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుమారుగా 40 మందికి పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ట్రస్ట్ వారు విద్యాసామాగ్రి అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చా నాయక్, ఉపాధ్యాయులు ఇందుమతి, జి.వి సుబ్బారెడ్డి, రాజేందర్ రెడ్డి, నారాయణ గౌడ్, సత్యనారాయణ, సంధ్యారాణి, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయ నిర్మాణానికి స్థలం సేకరణకు వినతి



**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ కాపువాడలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ స్థానికులు మంగళవారం తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు. 6వ వార్డ్ కౌన్సిలర్ ఎమ్మాజీ శారదా సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వినతిలో, ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణకు పూర్తి సహకారం అందిస్తామని, త్వరలోనే అనుకూల స్థలాన్ని గుర్తించి చూపిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం





**విజేత, పినపాక :** పినపాక మండలం ఏడూ ళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మౌరిటేక్ హైదరాబాద్ సంస్థ సహకారంతో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో బయ్యారం కాంప్లెక్స్ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దంత పరీక్షలు మరియు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రతి విద్యార్థిని పరిశీలించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ వాగబోయిన చంద్రావు, ఉప సర్పంచ్ గంగిరెడ్డి సందీప్ రెడ్డి, మౌరిటేక్ ప్రతినిధులు ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సింధు, డాక్టర్ శిరీష, ఈవెంట్ మేనేజర్ వాసు బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమరం నాగయ్య, ఇంచార్జ్ హెచ్ఎం తిరుపతి రెడ్డి, పిడి వీరన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం: ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**విజేత,, పినపాక :** సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేద కుటుంబాలకు నిజమైన ఆర్థిక భరోసా అని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో ఆరుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం పేదలకు విద్య, వైద్య రంగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు, స్థానిక సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ శిరీష, సెక్రటరీ చంద్రకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముల్కనూర్‌లో ఉచిత వైద్య శిబిరం



**విజేత :చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిహెచ్ఎంవో రాజగోపాల్ రావు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిచారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీచుపల్లి సర్పంచ్ పిచు సత్యనారాయణ రెడ్డి,ముల్కనూర్ ఉపసర్పంచ్ పైడిపల్లి వెంకటేష్ గౌడ్ ల్యాబ్ టెక్నీషియన్ మంజుల, ఎం.ఎల్.హెచ్.పి మమత, ఏఎన్ఎం సిబ్బంది,ఆశా వర్కర్లు పద్మ, నిర్మల, షాహిదా,అంజలి,శ్యామల,వార్డు సభ్యులు గట్టు రేణుక, వంగల రాము,పిట్టల తిరుపతి,పందిపెల్లి కీర్తన, అబ్దుల్ రజాక్,మర్రి విజయలక్ష్మి,జెట్టి లత, ఇరుకుల్లా సుప్రీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ యూత్ కాంగ్రెస్ నిరసన లో పాల్గొన్న జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి



**విజేత ఖమ్మం :** నేషనల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్ ని ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో జరిగిన షర్ట్‌లెస్ ప్రొటెస్ట్ గురించి ఢిల్లీ పోలీసులు అరెస్ట్ చేశారు దీనికి వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివచరణ్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయి కుమార్ ఢిల్లీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆఫీస్ వద్ద "రిలీజ్ ఉదయ్ భాను" నినాదాలతో భారీ నిరసన లో పాల్గొనడం జరిగింది.

# ఎస్పీఎం ఆధ్వర్యంలో 90 పాఠశాల బ్యాగుల పంపిణీ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా సిర్పూర్ పేపర్ మిల్స్ ఆధ్వర్యంలో మంగళవారం కాగజ్ నగర్ మండలం రెగులగూడ- ఊట్పల్లి గిరిజన మండల పరిషత్ పాఠశాలలు మరియు ఎంపీపీఎస్ డాడానగర్ విద్యార్థులకు మొత్తం 90 పాఠశాల బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం-హెచ్ఐర్ ఽ ఐఆర్ ఎం. ఎస్. గిరి, సిఎస్ఆర్ బృందం, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని వారు పేర్కొన్నారు.

# అభ్యాసన ఫలితాలే ధ్యేయంగా బోధన సాగాలి





**విజేత, ఆర్మూర్ :** అభ్యాసన ఫలితాలే ధ్యేయంగా బోధన సాగాలని అకడమిక్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, తెలుగు రిసోర్స్ పర్సన్ ఘనపురం దేవేందర్ అన్నారు. మంగళవారం నాడు ఆలూరు మండలం గుత్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి నెల తెలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో అభ్యాసన ఫలితాలను సాధించడమే లక్ష్యంగా బోధన సాగినప్పుడే ఇటువంటి సమావేశాలకు అర్థం ఉంటుందని,తెలుగు భాషా బోధన పిల్లల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసేలా ఉండాలని కోరారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ద్రూపద్ కుమార్ మాట్లాడుతూ,తెలుగు భాషలోని అన్ని ప్రక్రియల్లో విద్యార్థులతో విరివిగా అభ్యాసాలు చేయించాలని, ఈ విషయంలో కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులంతా పోటీపడి ఫలితాలు సాధించాలని ఉత్సాహపరిచారు. ఈ సమావేశంలో బాద్గుణ ఉపాధ్యాయుడు గంగాధర్ ప్రదర్శించిన 'పల్లెటూరి పిల్లగాడ' మోడల్ పాఠ్య బోధన ఆదర్శనీయంగా సాగగా, పదవ తరగతి కార్యాచరణ ప్రణాళికపై రిసోర్స్ పర్సన్లు టీ.సాయిలు,బి. సురేందర్ నిర్వాహకులుగా వ్యవహరించి ప్రత్యేక చర్చలు జరిపారు. త్వరలో కాంప్లెక్స్ ఉపాధ్యాయుల,విద్యార్థుల రచనలతో పుస్తకం తీసుకువస్తామని రిసోర్స్ పర్సన్ టేకురాల సాయిలు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, డాక్టర్ గంధం విజయలక్ష్మి, కె.వి. రమణాచారి,గంగాధర్, చంద్ర సుధీర్,సాయిలు, సురేందర్,రాజేశ్వర్,సుధాకర్, వాణి,ప్రమోద్ కాంప్లెక్స్ పరిధిలోని తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను జైళ్లల్లో పెడుతారా..?

బాల్క సుమన్, బీఆర్ఎస్ పార్టీ 4వ డివిజన్ కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ను కుట్రతోనే అరెస్ట్ చేశారు. .!

జైళ్ళల్లో బంధించారు

బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

మాజీ మంత్రి హరీష్ రావు



**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** అధికార పక్షంలో ఉన్న మాట విని బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారాని మాజీ మంత్రి మండిపడ్డారు బొంగు అశోక్ యాదవ్ కుటుంబానికి అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు అదేవిదంగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్ట్ అయిన కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్ భార్య అనిత, కుమారుడు అఖిల్ హరీష్ రావు గారితో తమ గోడు వెలిబుచ్చారు,రఘు, లక్ష్మణ్ లు ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తే ప్రశ్నించారని కక్ష పెట్టుకొని కావాలనే మా నాన్నను టార్గెట్ చేశారు అని తెలిపారు మా నాన్నపై దాడి చేసి కనీసం మేము పెట్టిన పిటిషన్ తీసుకోలేదని,కుట్ర పన్ని మా నాన్నను జైలు కు పంపరాని దయచేసి మమ్మల్ని కాపాడండి అని వారి ఆవేదనను హరీష్ రావు గారికి విన్నవించుకున్నారు



# కొత్త కౌన్సిలర్లను సన్మానించిన వాకర్స్ అసోసియేషన్



**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఇటీవల ఎన్నికైన నలుగురు కౌన్సిల్ సభ్యులను అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా, అసోసియేషన్ సభ్యుల నుండి ఒకేసారి నలుగురు కౌన్సిలర్లుగా ఎన్నికవడం అపూర్వమని, ఇది ఎంతో సంతోషకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సి ఎం సార్...మీ దర్శనం నోచుకోని ఎంజిఎం దవాఖానా..!



నాడు బిఆర్ఎస్ అయంలో గుండె ఆపరేషన్లకు అడ్డా ఎంజిఎం..!

నేడు కాగ్రెస్ అయంలో ఎలుకలకు, పందికొక్కులకు అడ్డా....!ఎంజిఎం దవాఖాన..!

ఉత్తర తెలంగాణకు సంజివని వరంగల్ ఎంజిఎం ఆసుపత్రి

రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ పై ఉన్న ధ్యాస.. పేదలకు ప్రాణం పోసే హెల్త్ సిటీ పై లేదు..

మాజీ మంత్రి హరీష్ రావు

**విజేత హన్మకొండ జిల్లా బ్యూరో ఛీఫ్ :** దేవాదుల పనులు చేయడం చేతగాక మంత్రులకో డెడ్ లైన్, ముఖ్యమంత్రికో డెడ్ లైన్ పెడుతూ దేవాదుల ప్రాజెక్టును కాంగ్రెస్ సర్కార్ ఆగమాగం చేస్తోందాని కేసీఆర్ కు మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే.. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను కావాలనే నత్తనడకన సాగిస్తున్నారు. రేవంత్ రెడ్డికి కమీషన్లు తెచ్చే రియల్ ఎస్టేట్ ఫ్యూచర్ సిటీ మీద ఉన్న ధ్యాస.. పేదలకు ప్రాణం పోసే వరంగల్ 'హెల్త్ సిటీ' మీద లేదని,వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రారంభించకపోతే.. బీఆర్ఎస్ పక్షాన వరంగల్ గడ్డపైనే నిరాహారదీక్షకు దిగుతాంమన్నారు, దమ్మంటే అసెంబ్లీలో మైకులు కట్ చేయకుండా, కెమెరాలు తిప్పకుండా సాగునీటి ప్రాజెక్టులపై చర్చకు రావాలని నాడు కేసీఆర్ హయాంలో ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసిన ఎంజీఎం ఆసుపత్రి.. నేడు కాంగ్రెస్ పాలనలో ఎలుకలు, పందికొక్కులకు అడ్డాగా మారిందన్నారు ,బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులు, అక్రమ అరెస్టులు మానుకొని ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడం మీద ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలన్నారు,వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు, ఇతర బీఆర్ఎస్ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో హరీష్ రావు వెంట మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి, అరూరి రమేష్, నన్నపునేని నరేందర్, శంకర్ నాయక్, సీనియర్ నాయకులు నాగుర్ల వెంకన్న, మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్ సహా పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆసుపత్రి పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై



తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

**మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...**

మా దెబ్బకే సీఎంకు సోయి వచ్చింది మొన్న మేము దేవాదుల ప్రాజెక్టును సందర్శించినప్పుడు, సమ్మక్క బ్యారేజీలోని 10 మోటార్లలో కేవలం 6 మాత్రమే నడుస్తున్నాయని, రోజుకు 2700 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట 1700 క్యూసెక్కులు కూడా ఎత్తడం లేదని ఎత్తిచూపాం. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఏ విధంగా దెబ్బతింటుందో ప్రజల ముందు ఉంచాం. ఆ దెబ్బకు తెల్లారి ముఖ్యమంత్రి హడావిడిగా రివ్యూ చేసి అన్ని మోటార్లు నడపాలని ఆదేశించారు. ఇది బీఆర్ఎస్ విజయమే కాదు, రైతుల విజయం.డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప.. పనులు కావడం లేదు. మంత్రులు దేవాదుల ప్రాజెక్టు తమ ప్రాధాన్యత అని పదేపదే చెప్తున్నారు, కానీ చేతల్లో మాత్రం అది వారికి చివరి ప్రాధాన్యతగా మారింది. కేసీఆర్ ప్రభుత్వంలో 7300 కోట్లు ఖర్చు పెట్టి 3 లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు అందించాం. కానీ ఇప్పుడు కాంగ్రెస్ మంత్రులు డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మార్చి 2026 నాటికి పూర్తి చేస్తామంటే, ఉత్తమ్ కుమార్ రెడ్డి 2027 మార్చి డెడ్ లైన్ పెట్టారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఏమో 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని మరో కొత్త డెడ్ లైన్ పెట్టారు. రోజుకో డేట్ మారుతోందే తప్ప ప్రాజెక్టులో అంగుళం పని కూడా ముందుకు సాగడం లేదు. భూసేకరణకు నిధులు విడుదల చేయడం చేతకాని రేవంత్ రెడ్డి, ఉన్న మోటార్లను నడపలేక రైతుల పంటలు ఎండిపోయేలా చేస్తున్నాడు. రెండున్నరేళ్లలో ముఖ్యమంత్రి గోదావరి మీద ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరిపై అనేక బ్యారేజీలు నిర్మించి, 312 కిలోమీటర్ల మేర గోదావరిని నిండుకుండలా సజీవంగా ఉంచింది.9 ఏళ్లలో మేం 48 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తే, మీ రెండున్నరేళ్లలో కనీసం లక్ష ఎకరాలకైనా నీళ్లిచ్చారా..?ఇరిగేషన్ మీద అసెంబ్లీలో మాట్లాడతామని ముఖ్యమంత్రి అంటున్నారు. మేము మీ సవాల్‌ను స్వీకరిస్తున్నాం. మైక్ కట్ చేయకుండా, కెమెరా తిప్పకుండా చర్చకు పెట్టు.. ఎన్ని రోజులైనా, ఏ ప్రాజెక్టు మీదైనా చర్చించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ప్రజలే న్యాయ నిర్ణేతలు. ఎవరు ఏం చేశారో అసెంబ్లీ వేదికగా తేల్చుకుందాంమన్నారు మొన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూలో మాట్లాడుతుంటే, ఆయనను ఆపి కడియం శ్రీహరికి దేవాదులపై మంచి నాలెడ్జ్ ఉంది, నెక్స్ట్ రివ్యూలో ఆయన్ను పిలవండి అని సీఎం అనడం ఇరిగేషన్ మంత్రిని అవమానించడమే. నీ సొంత క్యాబినెట్ మంత్రికే ఏమీ తెలియదని నువ్వే చెప్తుంటే, ఇక నువ్వు వేరే వాళ్లతో ఎలా పనులు చేయిస్తావు రేవంత్ రెడ్డి? దేవాదులను పక్కనపెట్టి ఆంధ్రాకు నీళ్లు ఎలా వదులుతున్నావో, నల్లమల సాగర్ కు ఎలా సహకరిస్తున్నావో తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ముందు ఆ 10 శాతం పనులు పూర్తి చేసి రైతుల పొలాలకు నీళ్లివ్వు.బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోంది. 2024 దసరాకే ఇది ప్రారంభం కావాల్సింది. కేసీఆర్ ఉండి ఉంటే ఈపాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేది అన్నారు,కానీ కాంగ్రెస్ వచ్చాక పనులు అటకెక్కి, రెండు దసరాలు పోయి మూడో దసరా వస్తున్నా కదలడం లేదు. రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ.. కేసీఆర్ కట్టిన ఈ హెల్త్ సిటీ మీద లేదు. ఫ్యూచర్ సిటీకి పెట్టిన శ్రద్ధలో 10 శాతం పెట్టినా ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవి.రోగుల బంధువుల కోసం కేసీఆర్ ధర్మశాల నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సగానికి సగం తగ్గించింది.రోడ్ నెట్వర్క్, ఎలివేషన్ వర్క్స్ అన్నీ తగ్గించేశారు.కేసీఆర్ మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ నిర్లక్ష్యం. ఈ హెల్త్ సిటీకి ఎన్ని నిధులు కావాలో బీఆర్ఎస్ ప్రభుత్వమే సమకూర్చి పెట్టింది. కానీ



మీరు డిజైన్ల మార్పు పేరుతో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోవడం లేదు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారు. 2000 పడకల ఈ ఆసుపత్రికి 2000 మంది నర్సులు, 1500 మంది డాక్టర్లు, 1000 మంది పారామెడికల్ సిబ్బంది కావాలి. ఇంతవరకు రిక్రూట్మెంట్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా? నోటిఫికేషన్ ఇచ్చారా? కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారు..? పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా? లేక బస్తీ దవాఖానానా? ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు? బీఆర్ఎస్ హయాంలో వరంగల్ గల్లీగల్లీలో బస్తీ దవాఖానాలు పెట్టాం. దీన్ని కూడా మరో బస్తీ దవాఖానా చేయకండి అని, వెంటనే ఎక్విప్మెంట్, సిబ్బంది నియామకం పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలి. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఇక్కడే నిరాహారదీక్షకు దిగుతాం. ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్ లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా మారింది. వరంగల్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు అసలు సోయి ఉందా? ఎంజీఎం పరిస్థితి చూస్తే వార్తలు రాసి రాసి పత్రికా విలేకరులే విసిగిపోయారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు వరంగల్ వచ్చినా ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా? రెండున్నరేళ్లలో ఆరోగ్య మంత్రి అటువైపు వెళ్లారా? ఎంజీఎం ఇప్పుడు ఎలుకలు, పందికొక్కులకు నివాసంగా మారింది. వీల్ చైర్లు, స్ట్రెచర్లు, మంచాలు లేవు. టెస్టులకు మెటీరియల్ లేదు. బీఆర్ఎస్ హయాంలో ఎంజీఎంలో 250 గుండె ఆపరేషన్లు ఉచితంగా చేశాం. కానీ ఇప్పుడు ఆపరేషన్ థియేటర్లలో ఏసీలో నీళ్లు కారుతున్నాయని థియేటర్లనే మూసేశారు అని అన్నారు రోగులను హైదరాబాద్ కు పంపిస్తున్నారు. మేము కేథలాబ్ లు, మూడు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మీ చేతిలో పెడితే, వాటిని నడిపించే సత్తా కూడా మీకు లేదు. ఎక్స్‌రే మిషన్లు పనిచేయవు. ఆయుష్ ఆసుపత్రిలో మందులు లేవు. ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి. పాత కబుర్లనే తీపి కబుర్లుగా సీఎం చెప్తున్నారు. ఖమ్మం జిల్లాలో మైసయ్య అనే రిటైర్డ్ ఎస్సై వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే పీఆర్సీ అమలు చేసి, బకాయిలు చెల్లించండి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఫ్రీ హెల్త్ స్కీమ్ తెచ్చింది. ఉద్యోగులకు 1% కంట్రిబ్యూషన్ తో, జర్నలిస్టులకు పూర్తిగా ఉచితంగా సేవలు అందించాలని నిర్ణయించాం. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం జర్నలిస్టులను చూస్తేనే విసుక్కుంటోంది. కేసీఆర్ 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు బడ్జెట్లలో జర్నలిస్టుల కోసం ఒక్క రూపాయి అయినా కేటాయించిందా...? అని ప్రశ్నించారు రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడేషన్ కార్డ్ ఇచ్చారా? జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాలి. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలి. లేదంటే ప్రమాదవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయి. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. నిన్న వరంగల్‌లో కార్పొరేటర్లను, మొన్న బాల్క సుమన్‌ను, ఆమన్‌గల్లులో బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారు. కక్షలు కట్టడం కాదు, ముందు ఆసుపత్రి కట్టు రేవంత్ రెడ్డి. ఆసుపత్రి పూర్తయితే కొన్ని వేల మంది పేదలకు వైద్యం దొరుకుతుంది. కేసీఆర్ మీద పడి ఏడ్వడం మానేసి, 20 లక్షల స్క్వేర్ ఫీట్స్ తో కడుతున్న ఈ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు

# ఉపవాసాల లక్ష్యం దైవభీతి





**విజేత ఖమ్మం :** ఉపవాసాల లక్ష్యం దైవభీతి , తద్వారా మానవులలో నైతిక విలువల ప్రవర్తన తీర్చిదిద్దడం అని జమా ఆతే ఇస్లామీ హింద్ జిల్లా మహిళా పబ్లిక్ రిలేషన్ కన్వీనర్ హాజీరా సదప్ అన్నారు. జమాతే ఇస్లామి హింద్ సెంట్రల్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం లో రాపర్తి నగర్ లో ఉన్న తెలంగాణ మైనారిటీ ఖమ్మం గర్ల్స్ కాలేజీ లో విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ దైవభీతి జనింప చేసి నైతిక ప్రవర్తన తీసుకు రావడమే ఉపవాసం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆన్నారు. ఉపవాసం అనేది అన్ని మతాలవారు ఆచరిస్తారని అన్నారు. ఉపవాసం పాటించినప్పుడే మనిషిలో దైవభీతి నిగ్రహ శక్తి , సహనం పెరగడం తో పాటు మనిషికి అకలి భాధ తెలుస్తుందని అన్నారు ఇతరుల ఆకలి బాదను అర్థం చేసికోగల్గుతాడన్నారు. ఉపవాసం మనిషిని సంస్కరిస్తుందని , సంస్కారమైన వ్యక్తుల ద్వారానే సత్సమాజం ఏర్పడుతుందన్నారు, కాబట్టి ప్రతి ఉపవాసి మనోవాంచలకు దూరంగా వుడడంతో పాటు సమాజంలో మంచిని పెంచి , చె డు ను పారద్రోలే ప్రయత్నం చేయాలన్నారు. అంతిమ దైవ గ్రంధమైన ఖుర్అన్ అవతరించడం వల్లనే ఈ రంజాన్ నెలకు ఇంతటి ప్రాధన్యత చేకూరిందని , ఇది సమస్త మానవాళికి మార్గదర్శకమన్నారు. ఉపవాసం వల్ల శాస్త్రీయంగా లాభాలను గురించి వివరించారు అనంతరం కో కన్వీనర్ జహీరా ఫాతియా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు.కొత్త విషయాలు కంటే చదివిన వాటిని పదేపదే రివిజన్ చేయటం వల్ల గుర్తుండటం సులభతరం అవుతుందని అన్నారు ఆత్మవిశ్వాసంతో పరీక్షకు సిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించి మైనార్టీ గురుకుల కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , సభ్యులు నస్రీన్, సుమయ్య తరున్నం , కళాశాల ప్రిన్సిపాల్ అఖిల , ఉపాధ్యాయులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పేదల గుడిసెల కూల్చివేత అమానుషం- మాజీ ఎంపీ నామ

ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా కూల్చివేతలు ప్రజాస్వామ్యానికి విరుద్ధం.

పేదల వేదనకు ప్రభుత్వం బాధ్యత వహించాలి - మాజీ ఎంపీ నామ.



**విజేత ఖమ్మం :** ఖమ్మం నగర కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూములల్లో నివసిస్తున్న వందలాది పేదల గుడిసెలను కూల్చివేయడం అత్యంత దురదృష్టకరమని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఆక్షేపించారు. ఏళ్ల తరబడి అక్కడ నివసిస్తూ జీవనోపాధి సాగిస్తున్న పేద కుటుంబాలకు ముందస్తు గా ప్రత్యామ్నాయ నివాసం కల్పించకుండా గుడిసెలను కూల్చివేసి వారిని రోడ్డున పడవేయడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని నామ ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు చేసి, చెమటోడ్చి కట్టుకున్న పేదల ఇళ్లను క్షణాల్లో నేలమట్టం చేయడం పేదల గుండెలను పగలగొట్టే చర్య అని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ కూల్చివేత సమయంలో మీడియాను కూడా రానివ్వకుండా అడ్డుకోవడం, పారదర్శకత లేకుండా చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. పేదలపై ఇలాంటి కఠిన చర్యలు తీసుకోవడం సరైంది కాదని, ప్రభుత్వానికి బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. భూదాన్ భూములల్లో నివసిస్తున్న వారి వివరాలు సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు లేదా స్థలం కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ నిలబడతుందని, వారి హక్కుల కోసం పోరాడతామని నామ స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో అభివృద్ధి అవసరం ఉన్నప్పటికీ, అది పేదల జీవితాలను ఛిన్నాభిన్నం చేసేలా ఉండకూడదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉపవాసాల లక్ష్యం దైవభీతి





**విజేత ఖమ్మం :** ఉపవాసాల లక్ష్యం దైవభీతి , తద్వారా మానవులలో నైతిక విలువల ప్రవర్తన తీర్చిదిద్దడం అని జమా ఆతే ఇస్లామీ హింద్ జిల్లా మహిళా పబ్లిక్ రిలేషన్ కన్వీనర్ హాజీరా సదప్ అన్నారు. జమాతే ఇస్లామి హింద్ సెంట్రల్ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం లో రాపర్తి నగర్ లో ఉన్న తెలంగాణ మైనారిటీ ఖమ్మం గర్ల్స్ కాలేజీ లో విద్యార్థులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ దైవభీతి జనింప చేసి నైతిక ప్రవర్తన తీసుకు రావడమే ఉపవాసం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆన్నారు. ఉపవాసం అనేది అన్ని మతాలవారు ఆచరిస్తారని అన్నారు. ఉపవాసం పాటించినప్పుడే మనిషిలో దైవభీతి నిగ్రహ శక్తి , సహనం పెరగడం తో పాటు మనిషికి అకలి భాధ తెలుస్తుందని అన్నారు ఇతరుల ఆకలి బాదను అర్థం చేసికోగల్గుతాడన్నారు. ఉపవాసం మనిషిని సంస్కరిస్తుందని , సంస్కారమైన వ్యక్తుల ద్వారానే సత్సమాజం ఏర్పడుతుందన్నారు, కాబట్టి ప్రతి ఉపవాసి మనోవాంచలకు దూరంగా వుడడంతో పాటు సమాజంలో మంచిని పెంచి , చె డు ను పారద్రోలే ప్రయత్నం చేయాలన్నారు. అంతిమ దైవ గ్రంధమైన ఖుర్అన్ అవతరించడం వల్లనే ఈ రంజాన్ నెలకు ఇంతటి ప్రాధన్యత చేకూరిందని , ఇది సమస్త మానవాళికి మార్గదర్శకమన్నారు. ఉపవాసం వల్ల శాస్త్రీయంగా లాభాలను గురించి వివరించారు అనంతరం కో కన్వీనర్ జహీరా ఫాతియా మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఒత్తిడికి లోను కాకుండా ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలన్నారు.కొత్త విషయాలు కంటే చదివిన వాటిని పదేపదే రివిజన్ చేయటం వల్ల గుర్తుండటం సులభతరం అవుతుందని అన్నారు ఆత్మవిశ్వాసంతో పరీక్షకు సిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించి మైనార్టీ గురుకుల కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమములో సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , సభ్యులు నస్రీన్, సుమయ్య తరున్నం , కళాశాల ప్రిన్సిపాల్ అఖిల , ఉపాధ్యాయులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కలెక్టర్, సీ.పీలతో భేటీ అయిన రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీ మంగళవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయిచైతన్యలతో భేటీ అయ్యారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ఉద్దేశించిన కార్యక్రమాలు పకడ్బందీగా అమలయ్యేలా చొరవ చూపాలని, మైనార్టీల భద్రతకు, బాధితులకు న్యాయం కల్పించేందుకు కృషి చేయాలని చైర్మన్ ఈ సందర్భంగా సూచించారు. మైనార్టీ విద్యాలయాలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చూడాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. చైర్మన్ వెంట జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి ఉన్నారు.

## గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వచ్చే ఏడాది 2027 జూలై 23 నుండి ఆగస్టు 3 వరకు జరుగనున్న గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పుష్కరాల కోసం చేపట్టాల్సిన పనులు, సదుపాయాలను గుర్తిస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మంగళవారం పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన కందకుర్తి, తాడ్ బిలోలి, కోస్లీ, తుంగిని, బినోల, ఉమ్మెడ, పోచంపాడ్, సావెల్, తడ్పాకల్, దోంచంద, గుమ్మిర్యాల్ వద్ద 15 పుష్కర ఘాట్లు ఉంటాయని, వీటితో పాటు అనువైన ప్రాంతాలలో మరిన్ని ఘాట్లను గుర్తించవచ్చని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గోదావరి నది తీరంలో సౌకర్యాల కల్పన దిశగా పుష్కర ఘాట్ల వద్ద వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. స్టాళ్లు, తాగునీరు, తాత్కాలిక గదులు, వాహనాల పార్కింగ్, భద్రత, రూట్ మ్యాప్ ఇతర ఏర్పాట్ల వివరాలను పరిశీలించి, ఆయా శాఖల వారీగా సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉన్నందున అన్ని అంశాలను నిశితంగా పరిశీలన జరపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, అదనపు డీసీపీ బస్వారెడ్డి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఆర్టీసీ ఆర్.ఎం జ్యోత్స్న, నిజామాబాద్ ఏసీపీ ప్రకాష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేటలో ఘనంగా ఇఫ్తార్ విందు



**విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెద్ద శంకరంపేటలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట ప్రాంత నాయకులు పాల్గొని ముస్లిం సోదరులతో ఐక్యతా సందేశం పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్, కాంగ్రెస్ నాయకులు అసురి మురళి పంతులు, దానం పల్లి నారా గౌడ్ తదితరులు హాజరై మైనార్టీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపవాస దీక్ష ముగిసిన అనంతరం ప్రార్థనలు నిర్వహించి, ఇఫ్తార్ విందు చేశారు. సామరస్యానికి ప్రతీకగా నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమం హిందూ--ముస్లిం ఐక్యతను ప్రతిబింబించిందని నాయకులు పేర్కొన్నారు. మత సామరస్యాన్ని కాపాడుతూ సమాజ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు దేవాలయంలో కొలువుదీరనున్న దేవతామూర్తులు

### ఖమ్మం కోదాడ వెంకటగిరి ఎక్స్. రోడ్డు నుండి 1 కిలోమీటర్ దూరంలో నిర్మితమైన దేవాలయం

### ముదిగొండ వెళ్ళు రహదారి





**విజేత ఖమ్మం :-** గత మూడు రోజులుగా నిర్వహించబడుతున్న కార్యక్రమాలు. ఖమ్మం. ఎదులాపురం. నూతన. మున్సిపాలిటీ వెంకటగిరి ప్రాంతం 13.వ వార్డు నందు నూతన కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు. వార్డు పరిధిలో దేవాలయం నిర్మించ్చి న కమిటీ వారు దేవాలయాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రమించి నాలుగు సంవత్సరాల కాలంలో. నిర్మాణం పూర్తి చేసికొంత భక్తులందించిన సాయ సహకారాలతో సుమారుగా 2. కోట్ల రూపాయల వ్యయంతో దేవాలయం నిర్మాణం పూర్తి చేసి భక్తులకు. చూడ ముచ్చటగా అహల్లాదకరంగా అంగరంగ వైభవంగా దేవాలయ నిర్మాణం పూర్తిచేసుకునినేడు. దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టకు. శుభ ముహూర్తం సమయం నిర్ణయించి వేద పండితుల మంత్రోత్సవాలతో మేళ్ల తాళ్లలతో భక్తుల నడుమ అంగరంగ వైభవంగా దేవతామూర్తులను ఆలయంలో ప్రతిష్ఠించనున్నారుసమయం. 25.2.2026. ఉదయం 10 గంటల 11 నిమిషాలకు వేలాదిమంది. భక్త మహాసేయుల నడుమ వైభవంగా భక్తిశ్రద్ధలతో కన్నులపండుగా దేవాలయంలో. కొలువుదీరనున్న. దేవతామూర్తులు. శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట. శ్రీ గణపతి. శ్రీ. శిరిడి సాయి బాబా. శ్రీ శివలింగ. నందీశ్వరుల. దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట. ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమాన్ని వీక్షించి తీర్థప్రసాదాలు. స్వీకరించి దేవతామూర్తుల అనుగ్రహం పొందాలని. దేవాలయ కమిటీ వారుకోరుతున్నారు..వేలాదిగా భక్తులు తరలివచ్చి అన్న ప్రసాదాలు స్వీకరించాలని కమిటీ వారి ఆహ్వానం.

## చట్టపరమైన చర్యలకు మాకేం సంబంధం

### మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే వత్తాసు పలకాలా?

### తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లుతారా..?

### బాధిత ఉద్యోగిని ఫిర్యాదు చేస్తే కాంగ్రెస్ పై నిందలా..?

### ప్రత్యక్ష వీడియోలు ఉన్నా సీపీఐ నేతలకు కనిపించట్లేదా?

### చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ కే చెల్లింది.

### మీడియా సమావేశంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు



**విజేత ఏదులాపురం :-** అవుట్ సోర్సింగ్ హౌసింగ్ ఉద్యోగినిపైఅమర్యాదగా, అనుచితంగా వ్యవహరిస్తూ. దుర్భాషలాడిన ఏదులాపురం మాజీ సర్పంచ్, సీపీఐ ఖమ్మం రూరల్ మండల నాయకులు చెరుకుపల్లి భాస్కర్ పై చట్టపరమైన చర్యలకు మాకు ఎలాంటి సంబంధం లేదని ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. తప్పుడు పనులు చేస్తూ అధికార పార్టీపై బురదజల్లటం ఆ పార్టీ నాయకులకే చెల్లిందన్నారు. వరంగల్ క్రాస్ రోడ్డులోని 29వ వార్డులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. గృహ నిర్మాణ శాఖ ఉద్యోగ విధుల్లో భాగంగా సిబ్బందితోపాటు కలిసి వచ్చిన మహిళా ఉద్యోగినిని. వందలాదిమంది చూస్తుండగా చెరుకుపల్లి భాస్కర్ దుర్భాషలాడారని, ఇదే విషయమై ఆమె ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలతో సహా సోషల్ మీడియాలో తిరుగుతున్నా... స్థానిక సీపీఐ నాయకులు 'మసిపూసి మారేడు కాయ చేయాలని' చూస్తుండటాన్ని తప్పుబట్టారు. జరిగిన ఘటనకు చింతించకుండా అధికార పార్టీ స్థానిక నాయకులపై అవాకులు చెవాకులు పేలుతుండటాన్ని ఖండించారు. మహిళా ఉద్యోగినిని దుర్భాషలాడితే... వత్తాసు పలకాలనే రీతిలో సీపీఐ నాయకులు మాట్లాడుతుండటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. చేసేవి చేస్తూ స్థానిక కాంగ్రెస్ నాయకులపై విషం చిమ్మడం సీపీఐ ఏదులాపురం నాయకుల కే చెల్లిందన్నారు. సీపీఐపై రాజకీయ కక్షలు పెట్టుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు. జరిగిన ఘటనను వక్రీకరించే రీతిలో ఆ పార్టీ నాయకుల వ్యవహార శైలి ఉంది తప్ప. సోషల్ మీడియాలో వచ్చిన ఆ ఘటన వీడియోలు జనం చూశారు. దానిని సరిదిద్దు కోవాలనే ఇంగితం లేకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఏదులాపురం సీపీఐ నాయకులు గుడ్డ కాల్చి మీదేసే ధోరణి మానుకొని. వాస్తవాలను గ్రహించి కాంగ్రెస్ మీద ఆరోపణలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, 29వ వార్డ్ కౌన్సెలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, భూక్యా సురేష్ నాయక్, వెంపటి రవి, వెంపటి



సురేష్, ప్రధ్యుమ్న చారి, నూకల రామ్మోహన్ రెడ్డి, కె. శిరిషా రంజిత్ రెడ్డి, కళ్ళెం శేషిరెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి, రామిశెట్టి రమేష్, అశోక్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, సురేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వం యొక్క ముఖం యజ్ఞం

### ఆచార్య శ్రీధరానంద భారతి స్వామి ఉద్బోధ

**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ వైదిక ధ్యానయోగ ఆశ్రమంలో ఫిబ్రవరి 12 గురువారం నుండి బహుముఖ ప్రజ్ఞాశాలి, ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీధరానంద భారతి స్వామి, ధర్మ ప్రబోధకులు, ఆధ్యాత్మిక వక్త , వేద పునితానంద భారతి స్వామి ఆధ్వర్యంలో అధర్వవేద పారాయణ మహా యజ్ఞాన్ని 13వ రోజు మంగళవారం యధావిధిగా నిర్వహించి కార్యక్రమానికి హాజరైన భక్తులకు యజ్ఞ దంపతులకు ధార్మిక ప్రసంగం చేస్తూ యజ్ఞాలు చేసేవారు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటారు. కానీ యజ్ఞానికి అంకితమైన భక్తుడు మోక్షాన్ని పొందుతాడు. మానవాళి సంక్షేమం మరియు జీవిత వలలలో చిక్కుకోకుండా యజ్ఞం చేసేవారు ఆయన కృపను ఆకర్షిస్తారు. భక్తితో, నిజమైన మనస్సాక్షితో యజ్ఞం చేసే వారికి దేవుడు భౌతిక మరియు ఆధ్యాత్మిక ఆనందాలు ఇస్తాడు. వారి త్యాగం కూడా గుర్తించబడుతుంది. యజ్ఞము మనిషి యొక్క విధి. ఒక విధంగా యజ్ఞం విశ్వానికి ఆహార వనరు కూడా యజ్ఞం మొత్తం విశ్వాన్ని పోషిస్తుంది. విశ్వం యొక్క ముఖం యజ్ఞం. నిస్వార్థ పద్ధతిలో, శాస్త్ర పద్ధతిలో నిర్వహించబడే యజ్ఞం సాత్విక యాగం. ప్రకృతిలోని అసమతుల్యత వల్లే నిరాశ, నిరాశ నిస్పృహలు వ్యాపించాయి. నేడు నీరు కలుషితమైంది. భూమి, వాతావరణం చెడిపోయింది. పర్వతాల పచ్చదనం నాశనమవుతోంది. హిమాలయాలు కరిగిపోతున్నాయి. వేడి పెరుగుతోంది. గాలి కలుషితమవుతోంది. నీరు, గాలి, భూమి, అగ్ని, ఆకాశం అన్నీ విశ్వంలోని అంశాలు. నేడు ప్రతి ఒక్కరూ తమ నిజ స్వరూపాన్ని కోల్పోతున్నారు. కాలుష్యం ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తుంది. కాబట్టి యజ్ఞం చేయడం చాలా ముఖ్యం. పవిత్రమైన మంత్రాలు జపిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో గురువు యొక్క దైవిక మార్గదర్శకత్వంలో యజ్ఞం యొక్క పవిత్ర అగ్నిలో నైవేద్యాలు సమర్పించడం వల్ల కొన్ని ఉత్తమ ఫలితాలు లభిస్తాయి. ఆయుర్వేద ఋషి ఆచార్య చరకుడు చాలాకాలం క్రితం విశ్వంలోని మూలకాలను పోషించకపోతే రాబోయే యుగం "వ్యాధుల యుగం" అవుతుందని చెప్పాడని సవివరించారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన టిఆర్ఎస్ నాయకులు

### ఆర్మూర్ వద్ద మాజీ మంత్రి కేటీఆర్ కు శాలువ పూలమాలతో ఘనంగా సన్మానంలి

### ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షుడు పూజా నరేందర్





**విజేత, ఆర్మూర్ :** ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి బైపాస్ వద్ద హైదరాబాద్ నుండి ఆదిలాబాద్ వెళ్తున్న బిఆర్ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ కు ఆర్మూర్ లో ఘనస్వాగతం పలికిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పట్టణ శాఖ అధ్యక్షుడు పూజా నరేందర్ కేటీఆర్ కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మాని ఇటీవల జరిగినటువంటి గొడవల్లో బాల్క సుమన్ అరెస్టుపై టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు భారత రాజ్యాంగం వారి సొంత పార్టీలకు వాడుకుంటున్నారని కేటీఆర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో టిఆర్ఎస్ అధికారులకు రాగానే కాంగ్రెస్ అరాచకాలను బయటపెడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చక మహిళలకు తులం బంగారం, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగం, ఇల్లు లేని పేదలకు ఇల్లు అని ఎజెండాలో రాసి గెలక ముందు ఒక మాట గెలిచిన తర్వాత ఇంకొక మాట మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సవాలు విసిరిన కేటీఆర్ తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి ఎక్కిన రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు తక్షణమే క్షమాపణ చెప్పాలి వారికి వెంటనే పెంచిన పెన్షన్ విడుదల చేయాలని అదే విధంగా కొత్త పెన్షన్లను మంజూరు చేయాలని రైతులకు రుణమాఫీని అందజేయాలని ఇవి అడుగుతే బిఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేయడం సిగ్గుచేటని వెల్లడి ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకొని ఘన స్వాగతం పలికారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు గుంజులు పృథ్వి నదీమ్ అజీమ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోలా సుధాకర్ డాన్ మహేష్టిఆర్ఎస్ పార్టీ వాడు ఇన్చార్జిలు ఎం జె రాము జనపల్లి రంజిత్ రోహిత్ ప్రవీణ్ గౌడ్, షరీఫ్ సత్తార్ సెంట్ పాల్ బబ్లు మట్టెల ప్రవీణ్ ఎస్ టి మోహన్ జి జి రామ్ జెడ్పిటిసి మెట్టు సంతోష్ సుఖీ సుధాకర్ ఎస్ ఎల్ వి వేణు కళ్యాణ్ ఇంతియాజ్ మైనార్టీ నాయకులు మరియు సభ్యులు పాల్గొన్నారు.

## బాలల సంరక్షణ కమిటీ గ్రామపంచాయతీలో ఏర్పాటు



**విజేత, బాల్కొండ :** చిట్టాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ యొక్క విధులు బాధ్యతలు తెలుపుతూ సున్నా నుంచి 18 సంవత్సరాలలో పిల్లలందరికీ ఎటువంటి హింస గురికాకుండా శారీరక మానసిక శారీరకంగా ఎటువంటి హింసకు గురికాకుండా భావి భారత పౌరులుగా ఎదగడానికి వారి హక్కులకి భంగం వాటిల్లకుండా ఈ కమిటీ సపోర్ట్ చేయాలని గ్రామంలో పిల్లల పట్ల నిరంతరం పర్యవేక్షణ ఉండాలని పిల్లలకు కావలసిన సపోర్ట్ అందించాలని కోరడం జరిగిందితదనంతరం సామూహిక సీమంతాలు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి 1000 డేస్ గోల్డెన్ డేస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది ప్రతి పిల్లలు పుట్టబోయే ప్రతి పిల్లలు పుట్టిన ప్రతి పిల్లను కూడా శారీరక మానసిక నైతికంగా మేధోపరంగా భాషాపరంగా సాంస్కృతికపరంగా సృజనాత్మక పరంగా సంపూర్ణ వికాసం కలిగిన బిడ్డలుగా తయారవ్వాలని పౌరులుగా తయారుచేసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని దీనికోసం నిరంతరం కమిటీలు పర్యవేక్షించాలని అంగన్వాడి టీచర్లు తల్లులు సపోర్టు ఇవ్వాలని కోరడం జరిగింది. సర్పంచ్ సాట్ల గంగప్రవీన్, ఉప సర్పంచ్ టీ ఉదయ్ కుమార్, అంగన్వాడీ సూపడెంట్ రమాదేవి, వీడీసీ చైర్మన్ రాజబాబు, గంగామల్లు, ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ సెక్రెటరీ, హైస్కూల్ హెడ్ మాస్టర్, ప్రైమరి స్కూల్ హెడ్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

## పాకిస్తాన్‌కు అంతర్జాతీయ రుణ సంస్థల నుంచి భారీగా అప్పు 100 కోట్ల డాలర్ల విడుదలకు






గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది. ఐఎంఎఫ్ నుంచి నిధులు వస్తూ ఉంటే.. పాక్ వాటిని సైన్యానికి, ప్రభుత్వ ప్రాయోజిత సీమాంతర ఉగ్రవాదుల కోసం వినియోగిస్తుందని భారత్ ధ్వజమెత్తింది. ఆ నిధులను పాక్ సక్రమంగా వినియోగించి ఉంటే ఆ దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండేదని చెప్పుకొచ్చింది భారత్. అంతర్జాతీయ ద్రవ్య నిధి ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ చివరకు పాకిస్తాన్‌కు రుణం ఇచ్చేందుక అంగీకరించింది. 1 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో దాదాపు రూ.8540 కోట్లు.)అదే పాకిస్థాన్ కరెన్సీలో దాదాపు రూ.28 వేల కోట్ల రుణం అందించడానికి అంగీకరించింది. ఐఎంఎఫ్ పాకిస్తాన్‌కు రుణాలు అందించటంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణ ప్రతిపాదనను ఓటింగ్‌కు ఉంచినప్పుడు భారతదేశం మాత్రమే ఆ ఓటింగ్‌కు దూరంగా ఉంది. ఐఎంఎఫ్ నిర్ణయాన్ని వ్యతిరేకించడానికే భారతదేశం ఈ నిర్ణయం తీసుకుందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ కింద ఇవ్వదలచిన 700 కోట్ల డాలర్లలో 100 కోట్ల డాలర్ల విడుదల, కొత్త అప్పు కింద మరో 130 కోట్ల డాలర్లు.. మొత్తం కలిపి 230 కోట్ల డాలర్ల రుణం ఇచ్చే ప్రతిపాదనలను పరిశీలించేందుకు ఐఎంఎఫ్ శుక్రవారం బోర్డు మీటింగ్ నిర్వహించింది. కానీ, పాక్ అప్పు ఇచ్చే విషయంలో ఓటింగ్‌కు దూరంగా ఉండటం ద్వారా భారతదేశం తీవ్ర అసమ్మతిని వ్యక్తం చేసింది. అధికారికంగా తీవ్ర అభ్యంతరాలను వ్యక్తం చేసింది. గత35 ఏళ్లలో 28 సార్లు పాక్ అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి రుణాలు తీసుకుందని, గడిచిన ఐదేళ్లలో నాలుగు ఐఎంఎఫ్ ప్రోగ్రామ్‌లు పాక్‌లో అమలయ్యాయని గుర్తుచేసింది. కానీ, ఆ రుణాలు ఇచ్చే సమయంలో ఐఎంఎఫ్ పెట్టే షరతులకు కట్టుబడి ఉండడంలో, వాటిని అమలు చేయడంలో మాత్రం పాక్‌కు ఎప్పుడు కట్టుబడి లేదని, ఈ విషయాల్లో పాక్‌కు ఎక్కడా మంచి రికార్డు లేదని భారత్ ధ్వజమెత్తింది. గతంలో తీసుకున్న అప్పులను పాక్ సక్రమంగా వినియోగించులేదని ఆరోపించింది.

## కేవలం 26 నిమిషాల్లోనే ఛార్జింగ్.. 468 రేంజ్.. టాటా నుంచి కొత్త ఈవీ!




కొత్త టాటా పంచ్ EV ఇప్పుడు పెద్ద బ్యాటరీని కలిగి ఉంది. గతంలో ఇది 25 నెౌష్ట్ర, 35 నెౌష్ట్ర బ్యాటరీలను అందించింది. కానీ ఇప్పుడు ఇది 30 ఔష్ట్ర, 40 kWh బ్యాటరీలను అందిస్తుంది. ఇది కారు.. భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. టాటా మోటార్స్ దాని ప్రసిద్ధ పంచ్ కొత్త ఫేస్‌లిఫ్ట్‌ను ప్రారంభించింది. ఈ కొత్త మోడల్‌లో కొన్ని ముఖ్యమైన మార్పులు ఉన్నాయి. అయితే అనేక లక్షణాలు మారలేదు. ముఖ్యంగా కంపెనీ పెద్ద బ్యాటరీ, మెరుగైన శ్రేణిని కూడా జోడించింది. దీని వలన కారు మునుపటి కంటే ఎక్కువ దూరం ప్రయాణించడానికి వీలు కల్పిస్తుంది.ఛార్జింగ్ వేగం కూడా పెరిగింది. ఇది వినియోగదారులకు ఎక్కువ సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా BaaS మోడల్ కారణంగా ధరలలో కూడా గణనీయమైన మార్పు వచ్చింది. పాత పంచ్ , కొత్త ఫేస్‌లిఫ్ట్ మధ్య తేడాలను తెలుసుకుందాం..

**బ్యాటరీ, పరిధిలో ప్రధాన మెరుగుదలలు:**

కొత్త టాటా పంచ్ జుఎ ఇప్పుడు పెద్ద బ్యాటరీని కలిగి ఉంది. గతంలో ఇది 25 నెౌష్ట్ర, 35 నెౌష్ట్ర బ్యాటరీలను అందించింది. కానీ ఇప్పుడు ఇది 30 నెౌష్ట్ర, 40 నెౌష్ట్ర బ్యాటరీలను అందిస్తుంది. ఇది కారు పరిధిని కూడా పెంచింది. గతంలో ఇది 265 నుండి 365 కిలోమీటర్ల పరిధిని అందించింది. కానీ ఇప్పుడు ఇది 375 నుండి 468 కిలోమీటర్ల పరిధిని అందించగలదు. అంటే ఇది దాదాపు 100 కిలోమీటర్ల ఎక్కువ పరిధిని అందిస్తుంది.

**ఛార్జింగ్ మునుపటి కంటే వేగంగా..**

కొత్త పంచ్ EV లో ఛార్జింగ్ వేగం కూడా పెంచింది. గతంలో 50 kW ఉన్న ఙజ ఫాస్ట్ ఛార్జింగ్ ఇప్పుడు 65 kW కి పెంచింది కంపెనీ. గతంలో 40 నుండి 56 నిమిషాల వరకు ఛార్జ్ చేయడానికి ఇప్పుడు 20 నుండి 80 శాతానికి కేవలం 26 నిమిషాలు పడుతుంది. అయితే, AC ఛార్జింగ్ మారలేదు.

టాటా పంచ్ జుఎ కి మూడు ఛార్జింగ్ ఆప్షన్లు:

DC ఫాస్ట్ ఛార్జర్- CCS2

వాల్ బాక్స్ ఛార్జర్ -- 7.2 kW

హోమ్ ఛార్జర్ -- 3.3 kW

ధరలో పెద్ద మార్పు

కొత్త పంచ్ జుఎ ధర రూ.9.69 లక్షల నుండి రూ.12.59 లక్షల వరకు ఉంది. అయితే BaaS (బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్) మోడల్ కింద దీనిని కేవలం రూ.6.49 లక్షలకు కొనుగోలు చేయవచ్చు. కిలోమీటరుకు బ్యాటరీ ఛార్జ్ వేరుగా ఉంటుంది. ఇది ప్రారంభ ధరను తగ్గిస్తుంది.

**లక్షణాలు, భద్రతలో కొత్తవి ఏమిటి**

కొత్త పంచ్ జుఎ ఆరు ఎయిర్‌బ్యాగులు, 360-డిగ్రీల కెమెరా, జుణా మరియు ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్‌తో సహా దాని యొక్క చాలా లక్షణాలను నిలుపుకుంది. కొత్త మోడల్‌లో హై బీమ్ అసిస్ట్ వంటి కొన్ని చిన్న నవీకరణలు ఉన్నాయి. ఇతర లక్షణాలు మారవు.

**అతిపెద్ద మార్పు ఏమిటి**

బ్యాటరీ, పరిధిలో అతిపెద్ద మార్పు జరిగింది. ఛార్జింగ్ వేగం కూడా మునుపటి కంటే వేగంగా మారింది. అలాగే లక్షణాలలో పెద్దగా మార్పులు ఏమి లేవు.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు బిగ్ అలర్ట్.. ఈ రాత్రికే ఆ డెడ్ లైన్.. మిస్ అయితే నష్టమే..




బిఎస్ఎన్ఎల్ యూజర్లకు అలర్ట్.. మీరు ఏడాది పొడవునా అపరిమిత డేటా, కాలింగ్ కోసం చూస్తున్నారా అయితే ప్రభుత్వ రంగ టెలికాం దిగ్గజం దీూచీూ ప్రవేశపెట్టిన అత్యంత ప్రజాదరణ పొందిన భారత్ కనెక్ట్ 26 ఆఫర్ గడువు నేటితో ముగుస్తోంది. రూ. 2626 లకే ఏడాది అంతా నిరంతర సేవలు అందించే ఈ ప్లాన్ విశేషాలేంటి అనేది ఇప్పుడ తెలుసుకుందాం..ప్రభుత్వ రంగ టెలికాం దిగ్గజం భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన యూజర్లకు బిగ్ షాక్ ఇచ్చింది. గత నెలలో అత్యంత ప్రజాదరణ పొందిన భారత్ కనెక్ట్ 26 ప్రత్యేక వార్షిక ప్లాన్ గడువు నేటితో ముగుస్తుందని ప్రకటించింది. నెట్‌వర్క్ అప్‌గ్రేడ్, 5+ సేవల దిశగా వేగంగా అడుగులు వేస్తున్న తరుణంలో ఈ వార్షిక ప్లాన్ వినియోగదారులను ఎంతగానో ఆకర్షించింది. రూ. 2,626 భారత్ కనెక్ట్ 26 ప్లాన్ విశేషాలుఈ ప్రత్యేక ఆఫర్ కింద రీఛార్జ్ చేసుకునే వారికి మంచి ప్రయోజనాలు లభిస్తాయి.వ్యాలిడిటీ:పూర్తి 365 రోజుల చెల్లుబాటు.దేశవ్యాప్తంగా ఏ నెట్‌వర్క్‌కైనా అపరిమిత ఉచిత కాల్స్.డేటా: ప్రతిరోజూ 2.6+దీ హై-స్పీడ్ డేటా. రోజుకు 100 ఉచిత సందేశాలు. అదనంగా ఉచిత జాతీయ రోమింగ్‌తో పాటు దీఙుఎ యాక్సెస్. దీని ద్వారా లైవ్ టీవీ ఛానెల్‌లు, ఞు కంటెంట్‌ను ఫ్రీగా వీక్షించవచ్చు.

**రూ. 2,799 ప్లాన్: ఎక్కువ డేటా కోరుకునే వారి కోసం..**

రూ. 2,626 ప్లాన్‌తో పాటు, బీఎస్ఎన్ఎల్ మరో శక్తివంతమైన వార్షిక ప్లాన్‌ను కూడా అందుబాటులో ఉంచింది. ధర: రూ. 2799 ప్లాన్‌లో రోజుకు 3+దీ డేటా వస్తుంది. వార్షిక రీఛార్జ్ కోరుకునే వారికి అధిక ఇంటర్నెట్ అవసరం ఉన్నవారికి ఇది సరైన ఎంపిక.

**క్రికెట్ ప్రియుల కోసం కొత్త క్రికెట్ ఞు యాడ్ ఆన్**

ఐపీఎల్ 2026, టీ20 వరల్డ్ కప్ సందడి మొదలవుతున్న వేళ, బిఎస్ఎన్ఎల్ తన కస్టమర్ల కోసం ప్రత్యేక యాడ్ ఆన్ ప్యాక్ ప్రకటించింది. జీఱశీూశీర్ఖుతీ, ూశీఅఙూ×ఎ, జుజు5 సబ్‌స్క్రిప్షన్ల యాక్సెస్ లభిస్తుంది. ఇందులఓ భాగంగా 90 రోజుల పాటు లైవ్ క్రికెట్ మ్యాచ్‌లతో పాటు లేటెస్ట్ వెబ్ సిరీస్‌లు, సినిమాలను చూడొచ్చు. దీనిని ఇప్పటికే ఉన్న ఏదైనా యాక్టివ్ ప్లాన్‌తో కలిపి వాడుకోవచ్చు. రూ.2626 ప్లాన్ పొందాలనుకునే వారు ఈ రోజు అర్ధరాత్రిలోపు రీఛార్జ్ చేసుకోవాల్సి ఉంటుంది. రేపటి నుండి ఈ ఆఫర్ అందుబాటులో ఉండదు.

## వెండి ధర మళ్లీ రూ.4 లక్షలు దాటుతుందా.. షాకింగ్ నివేదికలు




రానున్న రోజులలో వెండి ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం వెండి ధర భారీగా దిగి వచ్చినప్పటికీ మరింతగా పెరిగే అవకాశాలు లేకపోలేదని నిపుణులు నివేదికలు చెబుతున్నాయి. వెండి ప్రస్తుతం స్థిరత్వాన్ని చూపుతోంది. కానీ.. భారతదేశంలో బంగారం, వెండి కేవలం లోహాలు మాత్రమే కాదు, బలమైన పెట్టుబడి పునాదిగా కూడా పరిగణిస్తారు. వివాహాలు లేదా పండుగలు అయినా, అవి ఇప్పుడు పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించాయి. ఫిబ్రవరి 22, 2026న వెండి ధరలు ప్రపంచ సంకేతాలు, డాలర్ కదలికలు, దేశీయ డిమాండ్ ద్వారా ప్రభావితమయ్యాయి. గత రెండు నెలల్లో వెండి గణనీయమైన హెచ్చుతగ్గులను చూసింది. ఫిబ్రవరిలో పెద్ద తగ్గుదలకు ముందు ఒక దశలో కిలోకు రూ.4 లక్షలకు పైగా చేరుకుంది. అప్పటికి ఇప్పటికి పోల్చుకుంటే వెండి ధర భారీగా తగ్గుముఖం పట్టింది. 4 లక్షలు ఉన్న వెండి ధర ఇప్పుడు రూ.2.75,000 వద్ద కదలాడుతోం పరిగణించబడుతున్నప్పటికీ, పెట్టుబడి,కీ ఒడికి డిమాండ్ ఉంది. భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వెండి ఆభరణాలు ముఖ్యంగా

# ఈపీఎఫ్‌వో రూల్స్‌లో భారీ మార్పులు.. ఇక నుంచి సింగిల్ పూల్ పథకం.. ఏడాదికి ఒక్కసారి మాత్రమే..




ఈపీఎఫ్‌వో తన పెట్టుబడి విధానంలో మార్పులు చేస్తోంది. ఇప్పటివరకు అమల్లో ఉన్న ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టే విధానంలో మార్పులకు శ్రీకారం చుట్టింది. మార్చి 2వ తేదీన జరిగే ట్రస్టీల సమావేశంలో దీనిని ఆమోదించనున్నారు. ఈపీఎఫ్‌వో వార్షిక వడ్డీ రేటును నిర్ణయించే ప్రక్రియను ఏజెండాలో చేర్చలేదు.ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (EPFO) మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల ఈపీఎఫ్ సొమ్మును వేర్వేరు చోట్ల పెట్టుబడి పెట్టి ఆదాయం పొందుతూ ఉంటుంది కేంద్ర ప్రభుత్వం. అయితే ఇక నుంచి తన పెట్టుబడి విధానాన్ని మార్చుకోవాలని ఈపీఎఫ్‌వో నిర్ణయించింది. తన ఆదాయంలో మిగిలిన మొత్తాన్ని ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెడుతూ ఉంటుంది. ప్రతీ నెలా ఇలా పెట్టుబడి పెడుతుండగా.. ఇక నుంచి ఏడాదికి ఒకేసారి ఇన్వెస్ట్ చేయనుంది. ప్రస్తుతం ఐదు పథకాల ద్వారా ప్రత్యేక అకౌంట్ల నుంచి ఈపీఎఫ్‌వో పెట్టుబడులు పెడుతుండగా.. ఇక నుంచి సింగిల్ పూల్ పథకాన్ని అనుసరించనుంది. అంటే ఐదు పథకాల నుంచి సొమ్మును ఒకే అకౌంట్‌లోకి పూల్ చేసి సంవత్సరానికి ఒకసారి పెట్టుబడి పెట్టనుంది.

**ఈపీఎఫ్ ప్లాన్ ఇదే..**

ఈపీఎఫ్ ద్వారా ఈటీఎఫ్‌లో పెట్టుబడులు పెట్టే విధానాన్ని నియంత్రించేందుకు, సులభతరంగా మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా ఒకే అకౌంట్ నుంచి ఏడాదికి ఒకసారి ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఇన్వెస్ట్‌మెంట్ కమిటీ ఈ ప్రతిపాదనలను ఇప్పటికే ఆమోదించింది. మార్చి 2న జరిగే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీల సమావేశంలో ఈ ప్రతిపాదనపై చర్చించనున్నారు. ట్రస్టీ సభ్యులు పరిశీలించి ఆమోదం తెలపనున్నారు. ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెట్టేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించనున్నారు. దీనిని సమావేశం ఏజెండాలో చేర్చారు. 2015 నుంచి మిగిలిన ఆదాయాన్ని ఈటీఎఫ్‌లలో పెట్టుబడి పెడుతున్నారు. దాదాపు 5 నుంచి 15 శాతం సొమ్మును అందులో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈటీఎఫ్ పెట్టుబడుల కోసం ఏకీకృత వ్యవస్థను ప్రవేశపెట్టేందుకు ఇప్పుడు సిద్ధమవుతోంది. రూ.25 కోట్లకు పైగా ప్రొవైడర్లతో మాత్రమే లావాదేవీలను డైరెక్ట్ చేయాలనే స్టాక్ మార్కెట్ రెగ్యులేటర్ ఆదేశాన్ని జుూఖీూ ??పాటించడంలో ఇది సహాయపడనుంది.

**ఇక నుంచి ఏడాదికి ఒకసారి..**

2016 నుంచి అమల్లో ఉన్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం పథకం వారీగా పెట్టుబడి విధానాన్ని అమలు చేస్తున్నారు. అయితే ఇప్పటి నుంచి వార్షిక పెట్టుబడులకు మారాలని ఈపీఎఫ్‌వో యోచిస్తోంది. ఇక ఈటీఎఫ్ పెట్టుబడుల కోసం సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ లెక్కింపులు 20 నుండి 19వ తేదీ వరకు ప్రస్తుత నెలవారీ సైకిల్‌ను అనవసరంగా మారుస్తాయి. డీల్ స్లిప్‌లు, జుఖీ రిడెంప్షన్‌లను సకాలంలో జారీ చేయడంతో పాటు అన్ని సమయాల్లో మార్కెట్ భాగస్వామ్యాన్ని నిర్ధారించడానికి స్పష్టంగా నిర్వచించబడిన సమయపాలనలను అమలు చేయడానికి కొత్త నిర్ణయాలు ఉపయోగపడతాయని జుూఖీూ ??స్పష్టం చేసింది. కాగా మార్చి 2న జరిగే సమావేశంలో ఈపీఎఫ్‌వో వార్షిక వడ్డీ రేటును నిర్ణయించే ప్రతిపాదన లేదు.

# రోజుకు రూ.50 పెట్టుబడితో రూ.17 కోట్లు మీ సొంతం.. ఇది మాములు స్కీమ్ కాదు.. జాక్ పాట్ కొట్టినట్లే




కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రజల కోసం అనేక పొదుపు పథకాలను ప్రవేశపెడుతోంది. వీటిల్లో కోట్లాది మంది పెట్టుబడి పెడుతూ తమ డబ్బులను పొదుపు చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీమ్ కావడంతో సొమ్ముకు సెక్యూరిటీ ఉండటంతో పాటు ఆర్థిక భద్రత కూడా ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం అనేక పొదుపు పథకాలను అందుబాటులో తీసుకొచ్చింది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే వీటిల్లో వడ్డీ రేట్లు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. వర్గాల వారీగా కేంద్రం పొదుపు పథకాలను అమలు చేస్తోంది. ఉద్యోగుల కోసం ప్రత్యేక సేవింగ్స్ స్కీమ్స్ ఉండగా.. ఇక సీనియర్ సిటిజన్లు, మహిళల కోసం ప్రత్యేక సేవింగ్ స్కీమ్స్ అందుబాటులో ఉన్నాయి. ఇక చిన్నారుల కోసం డబ్బులు పొదుపు చేయాలనుకునే తల్లిదండ్రుల కోసం అనేక పథకాలను కేంద్రం ప్రవేశపెట్టింది. అందులో సుకన్య సమృద్ధి యోజన గురించి అందరికీ తెలిసే ఉంటుంది. ఇదే కాక ఎన్‌పీఎస్ వాత్సల్య అనే పథకాన్ని కూడా కేంద్రం అమలు చేస్తోంది.నేషనల్ పెన్షన్ స్కీమ్(ఞూ) పథకం పొడిగింపులో భాగంగా ఎన్‌పీఎస్ వాత్సల్య స్కీమ్‌ను కేంద్రం కొనసాగిస్తోంది. కొన్ని వారాలు లేదా నెలలు వయస్సు ఉన్న చిన్నారుల కోసం తల్లిదండ్రులు ఈ అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. మైనర్ పిల్లలకు అకౌంట్‌ను తెరవడానికి ఇది అనుమతిస్తుంది. చిన్నప్పటి నుంచి పిల్లల కోసం సేవింగ్స్ చేస్తే పెద్దయ్యాక వారి ఉన్నత చదువుల కోసం ఇవి ఉపయోగడతాయి. పిల్లల కోసం డబ్బులు పొదుపు చేయాలనుకునే తల్లిదండ్రులకు ఇది మంచి ఆప్షన్‌గా చెప్పవచ్చు.

**రోజుకు రూ.50 పెట్టుబడితో..**

ఉదాహరణకు పిల్లల వయస్సు ఏడాది ఉన్నప్పటి నుంచి రోజుకు రూ.50 చొప్పున తల్లిదండ్రులు పెట్టుబడి పెట్టరనుకుందాం. అంటే నెలకు రూ.1500 అవుతాయి. అదే వారికి 18 ఏళ్లు నిండాక, లేక కొంచెం పెద్దయ్యాక అవి రూ.10 లక్షలకు చేరుకుంటాయి. అదే 60 ఏళ్లు వచ్చేంతవరకు పెట్టుబడి కొనసాగిస్తే కార్పస్ రూ.17.369 కోట్లకు చేరుకుంటుంది. పిల్లలు పెరుగుతున్న కొద్ది పెట్టుబడి పెట్టే నగదును కూడా పెంచడం వల్ల అధిక ఆదాయం లభిస్తుంది.

**అర్హతలు ఇవే**

-సెప్టెంబర్ 14,2024లో ఈ పథకాన్ని కేంద్రం ప్రారంభించింది -18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మైనర్ల కోసం ఈ అకౌంట్ ఓపెన్ చేయొచ్చు -తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షులు ఈ అకౌంట్‌ను నిర్వహించాల్సి ఉంటుంది -కనీస పెట్టుబడి రూ.వెయ్యితో అకౌంట్ ఓపెన్ చేయాల్సి ఉంటుంది -వార్షిక పెట్టుబడి రూ.వెయ్యి నుంచి స్టార్ట్ చేయవచ్చు -గరిష్టంగా ఎంతైనా పెట్టుబడి పెట్టవచ్చు -ఇన్‌కమ్ ట్యాక్స్ సెక్షన్ 80సీ ప్రకారం గరిష్టంగా రూ.1.5 లక్షలు పన్ను మినహాయింపు పొందవచ్చు -పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ స్కీమ్ అమలు చూసుకుంటుంది

# రైలులో ఇలాంటి వస్తువులు తీసుకెళ్తే జైలు పాలే.. 9 మంది అరెస్ట్




ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వేలు పేర్కొన్నాయి. రైలులో లేదా స్టేషన్‌లో ఏదైనా అనుమానాస్పద వ్యక్తి, బ్యాగ్ లేదా వస్తువు కనిపిస్తే వెంటనే రైల్వే రవాణా కమిషనర్ (TTE) లేదా ప్రయాణికుల భద్రతను నిర్ధారించడానికి వాయువ్య రైల్వే నాలుగు రోజుల ఇంటెన్సివ్ చెకింగ్ క్యాంపెయిన్ నిర్వహించింది. ఈ క్యాంపెయిన్ ఫిబ్రవరి 19 నుండి ఫిబ్రవరి 22, 2026 వరకు కొనసాగింది. రైళ్లలో చట్టవిరుద్ధమైన, ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్తున్న వారిని పట్టుకోవడం దీని లక్ష్యం. రైల్వేలు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తాయి. అందుకే స్టేషన్లు, రైళ్లలో ఇటువంటి తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తారు. రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ అమిత్ సుదర్శన్ మాట్లాడుతూ, వాణిజ్య విభాగం, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సహకారంతో ఈ ఆపరేషన్ నిర్వహించాయని అన్నారు. వారు వివిధ స్టేషన్లలో మొత్తం 481 రైళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తనిఖీల సమయంలో ప్రయాణికులు, రైల్వే ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులను కూడా తనిఖీ చేశారు. ఈ నాలుగు రోజుల ఆపరేషన్‌లో నిషేధిత వస్తువులతో మొత్తం తొమ్మిది మంది పట్టుబడ్డారు. వీటిలో పటాకులు, పెట్రోలియం ఉత్పత్తులు, గ్యాస్ సిలిండర్లు, కిరోసిన్, మాదకద్రవ్యాలు ఉన్నాయి. పట్టుబడిన వారిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించాయి. రైల్వే నిబంధనల ప్రకారం, రైళ్లలో ఇటువంటి ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్లడం నేరం.రైల్వే చట్టం ప్రకారం, నేరస్థుడికి 1,000 రూపాయల వరకు జరిమానా, మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా రెండూ విధించనున్నారు. ఈ పదార్థాలు అగ్ని, పేలుడు లేదా ఇతర ప్రమాదాలకు కారణమవుతాయి. ప్రయాణికులందరి ప్రాణాలకు ముప్పు కలిగిస్తాయి. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాల గురించి సమాచారం అందితే కఠిన చర్యలు తీసుకుంటామని రైల్వేలు పేర్కొన్నాయి. రైలులో లేదా స్టేషన్‌లో ఏదైనా అనుమానాస్పద వ్యక్తి, బ్యాగ్ లేదా వస్తువు కనిపిస్తే వెంటనే రైల్వే రవాణా కమిషనర్ (ఙజు) లేదా ౖాఖీ సిబ్బందికి తెలియజేయాలని ప్రయాణికులను కోరారు. మీరు ఞఱశ్రీూఅవ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా లేదా 139కి కాల్ చేయడం ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చు. సురక్షితమైన రైలు ప్రయాణాన్ని నిర్ధారించడంలో ప్రయాణికుల సహకారం చాలా కీలకం. ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ప్రయాణించగలిగేలా రైల్వేలు నిరంతరం ప్రయాణికులకు అవగాహన కల్పిస్తాయి. నేరస్థులను పర్యవేక్షిస్తాయి.

## శుభవార్త అంటే ఇది.. కేవలం ఏడాదికి రూ.20 ప్రీమియంతో రూ. 2 లక్షల ఇన్సూరెన్స్




శుభవార్త అంటే ఇది.. కేవలం ఏడాదికి రూ.20 ప్రీమియంతో రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఉండటం చాలా ముఖ్యమన్న విషయం అందరికి తెలిసిందే. అయితే ఏడాదికి కేవలం 20 రూపాయలతోనే 2 లక్షల ఇన్సూరెన్స్ సదుపాయాన్ని అందిస్తోంది కేంద్రం. ఏడాదికోసారి మీ బ్యాంకు అకౌంట్ నుంచి 20 రూపాయలు డెబిట్ అవుతుంది. దీని పూర్తి.. కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూర్చే అనేక ప్రజా పథకాలను నిర్వహిస్తోంది. ఈ పథకాలు క్లిష్ట సమయాల్లో ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. అటువంటి ముఖ్యమైన ప్రభుత్వ పథకం చాలా తక్కువ ప్రీమియంతో గణనీయమైన ప్రమాద బీమా కవరేజీని అందిస్తుంది. అందుకే ఏ ప్రభుత్వ పథకం అత్యంత ప్రయోజనకరమైన ప్రయోజనాలను అందిస్తుందో తెలుసుకుందాం. సంవత్సరానికి కేవలం 20 రూపాయలతోనే 2 లక్షల రూపాయల విలువైన బీమాను అందిస్తుంది.

**ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన:**

ఈ బీమా పేరు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన (ృవీఃదీ) సాధారణ ప్రజలకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. తక్కువ ఆదాయం ఉన్నప్పటికీ వారి కుటుంబాలను రక్షించుకోవాలనుకునే వారి కోసం ఈ పథకం ప్రత్యేకంగా రూపొందించింది. పేద, మధ్యతరగతి కుటుంబాలలో సంపాదకుడికి ప్రమాదం జరిగితే, మొత్తం కుటుంబం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం కింద కేవలం 20 రూపాయల వార్షిక ప్రీమియంతో 2 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా కవరేజ్ అందుబాటులో ఉంది.

# ‘బాఫ్టా’ వేడుకలో సందడి చేసిన అలియా..





బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్ (బాఫ్టా) అవార్డుల వేడుకలో బాలీవుడ్ నటి అలియా సందడి చేశారు. ఫిబ్రవరి22న జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవంలో ఆమె ప్రెజెంటర్‌గా వ్యవహరించారు. తొలిసారి ఈ అంతర్జాతీయ వేడుకకు హాజరైన ఆమె రెడ్‌కార్పెట్‌పై హొయలొలికించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన నటన, కుమార్తె రాహా గురించి పలు విషయాలను పంచుకున్నారు.

“ఇండస్ట్రీకి రావాలన్నది చిన్ననాటి కల. సినిమాల్లో నటించడం కోసమే పుట్టానేమో అనిపిస్తుంది. కెమెరా ముందు నిల్చునప్పుడు తెలియని ఉత్సాహం వస్తుంది. ఈ పరిశ్రమకు రావడం నిజంగా ఒక వరం. నటన నా బాధ్యత. దాని పట్ల నేను ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటాను. సినిమాను ఎంజాయ్ చేయడానికి భాషతో సంబంధం లేదు. ఎందుకంటే సినిమాను నడిపించేది భాష కాదు భావోద్వేగం” అని అలియా చెప్పారు. తన కుమార్తె రాహా తనలో ఎంతో స్ఫూర్తి నింపుతోందని అన్నారు. తన పాటలకు రాహా డ్యాన్స్ చేస్తున్నప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుందని చెప్పారు. ఈ అవార్డుల వేడుకలో బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ విభాగంలో మణిపురి చిత్రం ‘బూంగ్’ అవార్డును సొంతం చేసుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్ర దర్శకురాలు లక్ష్మీ ప్రియదేవి ‘బాఫ్టా’కు హాజరయ్యారు. తల్లిని బహుమతితో ఆశ్చర్యపరచాలని ప్రయత్నించే ‘బూంగ్’ అనే బాలుడి కథాంశంతో ఈ సినిమా రూపొందిన విషయం తెలిసిందే.

# పవన్ కళ్యాణ్ ఇంటికి అల్లు అరవింద్ ఫ్యామిలీ.. శిరీష్ పెళ్లికి ఆహ్వానం!



అల్లువారి ఇంట పెళ్లి సందడి మొదలైంది. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ త్వరలో ఒక ఇంటివాడు కాబోతున్నారు. తన ప్రేయసి నయానికా రెడ్డితో ఏడడుగులు వేయబోతున్నారు. వీరి వివాహం 2026, మార్చి 6న ఘనంగా జరగనుంది. అదే రోజు శిరీష్ అన్నయ్య, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్-స్నేహారెడ్డిల వివాహ వార్షికోత్సవం కూడా కావడంతో అల్లు కుటుంబంలో ఆ రోజు రెట్టింపు ఉత్సాహం నెలకొననుంది.

పెళ్లి పనులు మొదలైనప్పటి నుండి అల్లు కుటుంబం అత్యంత సంప్రదాయబద్ధంగా వ్యవహరిస్తోంది. అల్లు అరవింద్ దంపతులు, శిరీష్‌తో కలిసి తొలుత మెగాస్టార్ చిరంజీవి, సురేఖ దంపతులను కలిసి పెళ్లి పత్రికను అందజేశారు. అనంతరం, నటుడు నాగబాబు దంపతులతో పాటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆయన భార్య అన్నా లెజినోవాను కలిసి వివాహానికి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ తో దిగిన ఫోటోలను శిరీష్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. “నాన్న, అమ్మ, నేను కలిసి పవన్ కళ్యాణ్, అన్నా లెజినోవానిగారిని వివాహానికి ఆహ్వానించాము. అలాగే నాగబాబు గారు, పద్మజ గారిని కూడా కలిసి ఆహ్వానం పలికాము. వారందరూ నా పెళ్లి విషయంలో ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు” అని రాసుకొచ్చారు. ఈ భేటీలో కుంకుమ భరిణెలు మార్చుకుంటూ వారు తీసుకున్న ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

**- బన్నీ హోస్ట్ చేసిన ‘మ్యాడ్ పార్టీ’**

ఇటీవలే అల్లు శిరీష్ .. ప్రీ వెడ్డింగ్ షూట్ తో పాటు దుబాయ్ లో ఫ్రెండ్స్ కు బ్యాచిలర్ పార్టీ ఇచ్చారు. అటు అల్లు శిరీష్ కోసం అన్నయ్య అల్లు అర్జున్ తన ఫామ్‌హౌస్‌లో గ్రాండ్ ప్రీ-వెడ్డింగ్ బాష్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన కొణిదెలతో పాటు టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ పార్టీలో అందరూ కలిసి దిగిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. దీనిని శిరీష్ ‘మ్యాడ్ పార్టీ’గా అభివర్ణించారు. మార్చి 6న జరగనున్న అల్లు శిరీష్ , నయానికాల వివాహ వేడుకకు సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీకి చెందిన స్టార్లందరూ హాజరుకానున్నారు. మరికొద్ది రోజుల్లోనే సంగీత్, మెహందీ వంటి ఇతర వేడుకల సందడి కూడా మొదలుకానుంది. నయానికా రెడ్డి వ్యాపార రంగంలో తనదైన గుర్తింపు తెచ్చుకోగా, ఇప్పుడు అల్లు వారి కోడలిగా అడుగుపెడుతుండటంతో అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఈ జంటకు శు భాకాంక్షలు తెలుపుతున్నారు.

# విరోష్ వివాహం

ప్రముఖ తారలు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తొలిసారి తమ వివాహం గురించి స్పందించారు. విరోష్ అంటూ తమ వివాహానికి ఎంతో ప్రేమతో అభిమానులు పేరు పెట్టారని, ఆ నిర్ణయాన్ని గౌరవిస్తూ అదే పేరుని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. విజయ్, రష్మిక కలిసి ఆదివారం రాత్రి ఇన్‌స్టాలో ఓ పోస్ట్‌ని పంచుకున్నారు. “మేం మాకోసం ఏదైనా ఎంచుకోవాలనుకునేలోపే అభిమానులు స్పందించి ఆ పనిని పూర్తి చేసి పెడుతున్నారు. పెళ్లి విషయంలోనూ ఎంతో ప్రేమతో విరోష్ అని పేరు పెట్టి పిలుచుకుంటున్నారు. ఆ మేరకే మా పెళ్లి వేడుకకి వెడ్డింగ్ ఆఫ్ విరోష్ అని పేరు పెట్టాలని నిర్ణయించాం. మమ్మల్ని ఇంత ప్రేమాభిమానులతో ఆదరిస్తున్నందుకు ధన్యవాదాలు. అభిమానులు మాలో ఒక భాగం” అంటూ ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు విజయ్, రష్మిక. ఈ ఇద్దరి పేర్లని కలిపే విరోష్ అని నామకరణం చేశారు అభిమానులు. ‘గీత గోవిందం’, ‘డియర్ కామ్రేడ్’ సినిమాల్లో నటించి ప్రేక్షకుల్ని అలరించిన ఈ జంట ఈ నెల 26న కలిసి ఏడడుగులు వేయనుంది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వివాహానికి వేదిక కానుంది. హైదరాబాద్‌లో మార్చి 4న వివాహ విందు వేడుకని నిర్వహించనున్నారు.



# ఆ స్పెషల్ డేకు.. ‘జననాయగన్’ రిలీజ్!



విజయ్ నటించిన ‘జననాయగన్’ విడుదల మరింత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సినిమా రివ్యూ కమిటీ వద్ద ఉంది. దీంతో ఈ సినిమా విడుదల ఎప్పుడుంటుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. తాజాగా దీని రిలీజ్‌కు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

మొదట ఈ చిత్రాన్ని జనవరిలో భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ భావించారు. అయితే సెన్సార్ సర్టిఫికెట్ లభించని కారణంగా ఇది చివరి నిమిషంలో వాయిదా పడింది. అన్ని సమస్యలు పరిష్కారమైతే ఫిబ్రవరిలో రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. ఇంకా రివ్యూ కమిటీ దీనిపై రిపోర్ట్ ఇవ్వకపోవడంతో ఈ నెలలో కూడా విడుదల సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో విజయ్ పుట్టినరోజుకు రిలీజ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. జూన్ 22న ఈ హీరో పుట్టినరోజు కావడంతో జూన్ 18న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

హెచ్. వినోద్ దర్శకత్వం వహించిన ఈ సినిమా వివాదం సుప్రీంకోర్టుకు చేరిన సంగతి తెలిసిందే. దీని విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. కోర్టులో పలు వాదనల అనంతరం.. సెన్సార్ బోర్డుకు వ్యతిరేకంగా దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను నిర్మాతలు కొన్ని రోజుల క్రితం ఉపసంహరించుకున్నారు.



# పాత్రలతో ప్రయోగాలు చేయడమే ఇష్టం!

ఈ ఏడాది ప్రారంభంలోనే అగ్రహీరో ప్రభాస్‌తో కలిసి ‘రాజాసాబ్’ చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది కథానాయిక మాళవిక మోహనన్. వైవిధ్యమైన కథలతో దక్షిణాదిలో మంచి క్రేజ్ సంపాదించుకుంటోన్న ఈ భామ ఖాతాలో ‘సర్దార్ 2’ చిత్రం ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక.. ఇందులో నటించడం గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది. “సర్దార్ 2’ విడుదల కోసం అందరిలానే నేనూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. ఈ సినిమాలో భాగం కావడం సంతోషంగా ఉంది. ఇందులో నేను కొన్ని కూల్, ఛాలెంజింగ్ సన్నివేశాలను చిత్రీకరించాను. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్ అయితే నరాలు కదిలించేవిగా ఉన్నాయి. నేను ఎంతో కష్టపడి చేసిన సన్నివేశాలన్నీ తెరపై చూడటానికి ఉత్సాహంగా వేచి చూస్తున్నా. ఈ సినిమాలో నా పాత్ర.. మునుపటి చిత్రాలకు చాలా భిన్నంగా ఉంటుంది. నాకు పాత్రలతో ప్రయోగాలు చేయడమంటేనే ఎక్కువ ఇష్టం” అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మాళవిక.. విజయ్ సేతుపతితో కలిసి ‘పాకెట్ నావెల్’ చిత్రీకరణలో బిజీగా ఉంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com